ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 315, పేజీలు : 10+4 వెల : 6.50


చైనా ఆర్మీని తరిమికొట్టిన భారత్ 5లో

వయోవృద్ధుల రాయితీ పునరుద్ధరణ లేదు: రైల్వే



ఫారెస్ట్ ఆఫీసర్ హత్య కేసు:

## రాష్ట్ర ప్రభుత్వానికి 'సుప్రీం' నోటీసులు

నివేదిక ఇవ్వాలని సిఎస్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్14:** ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చల్లమల్ల శ్రీనివాసరావు హత్య కేసులో తెలంగాణప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్య కేసులో తీసుకున్న చర్యలపై నివేదిక అందజేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ గవాయ్, జస్టిస్ విక్రమనాథ్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ముందు బుధవారం వాదనలు జరిగాయి. ఈ ఘటనను సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చిన ≫2

# ఢిల్లీలో ఎగిరిన గులాబీ జెండా



బుధవారం ఢిల్లీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న సిఎం కెసిఆర్

### బిఆర్ఎస్ జాతీయ కార్యాలయం ప్రారంభం
### పార్టీ అధినేతగా కెసిఆర్ బాధ్యతల స్వీకరణ
### పతాకావిష్కరణకు హాజరైన కుమారస్వామి, అఖిలేష్ యాదవ్, తిరుమావళవన్ తదితరులు
### గుర్నామ్, కొహార్‌లతో బిఆర్ఎస్ కిసాన్‌సెల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్14:** భారత దేశ రాజకీయ యవనికపై సరికొత్త అధ్యాయానికి తొలి అడుగు పడింది. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా ఢిల్లీ నడిబొడ్డున బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ఆవిర్భవించింది. దేశ రాజధానికి చేరిన తెలంగాణ అస్తిత్వ రాజకీయం నుంచి భవిష్యత్తు జాతీయ పాలనకు ముందడుగు పడింది. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) జాతీయ కార్యాలయం ప్రారంభమైంది. సర్దార్ పటేల్ మార్గ్‌లోని రోడ్డు నెంబర్ 5లో బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని ఆ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. తొలుత అక్కడ రాజశ్యామల, నవ చండీ యాగాలు నిర్వహించారు. ఈ యాగాల్లో కెసిఆర్,ఆయన సతీమణి శోభరాణి,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నా 12 గంటలకు అక్కడికి చేరుకున్న సిఎం కెసిఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ≫2



## తలసరి ఆదాయంలో రంగారెడ్డి టాప్

5వ స్థానంలో హైదరాబాద్

జాబితాలో చోటు దక్కని ఎపి

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తలసరి ఆదాయం విషయంలో తెలంగాణ సత్తా చాటింది. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల తలసరి ఆదాయాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం చాలా మెరుగ్గా ఉంది. దేశ తలసరి ఆదాయం సగటు కన్నా ఎక్కువగా ఉంది. తలసరి ఆదాయంలో దక్షిణ భారతదేశంలో టాప్ 10 జాబితాలో తెలంగాణ నుండి రెండు జిల్లాలు నిలువగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏ ఒక్క జిల్లాకు కూడా చోటు దక్క లేదు. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం దక్షిణ భారతదేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాగా రంగారెడ్డి నిలిచింది. ఏకంగా కర్నాటకలోని బెంగుళూరు అర్బన్ జిల్లాను వెనక్కి నెట్టిన రంగారెడ్డి జిల్లా తొలి స్థానం సాధించింది. దక్షిణ భారతదేశంలో తెలుగు రాష్ట్రాల నుండి కేవలం ఒక్క రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలే టాప్ 10 జాబితాలో ఉన్నాయి. ఈ టాప్ 10 జాబితాలో రంగారెడ్డి (తెలంగాణ), బెంగుళూరు అర్బన్ (కర్నాటక), తిరువళ్లూర్ (తమిళనాడు), దక్షిణ కన్నడ (కర్నాటక), హైదరాబాద్ (తెలంగాణ), కోయంబత్తూర్ ≫2

## బాష్ స్మార్ట్ క్యాంపస్ ప్రారంభం

ఆటోమేటివ్ రంగంలో రాటుదేలుతున్న బాష్: మంత్రి కెటిఆర్



హైదరాబాద్‌లో బాష్ స్మార్ట్ క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్14:** బాష్ కంపెనీ స్మార్ట్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో బుధవారంనాడు పరిశ్రమలు,ఐటీ మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. మౌళిక సదుపాయాల కల్పనలో హైదరాబాద్ నగరం వెనక్కి తగ్గేది లేదని కెటిఆర్ అన్నారు. నగర అభివృద్ధికి సిఎం కెసిఆర్ కట్టుబడి ఉన్నారని, దానికి తగిన వేగంతోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. హైదరాబాద్ నగరంలో గత ఏడాదిన్నరలో లక్షన్నర ఉద్యోగాలు సృష్టించినట్లు మంత్రి తెలిపారు. హయ్యెస్ట్ గ్రోత్ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించినట్లు మంత్రి తెలిపారు. ఐటీ ఎగుమతులు రాష్ట్రం నుంచి భారీగా పెరిగినట్లు మంత్రి చెప్పారు. ఇండియాలో మూడవ వంతు ఉద్యోగాలు హైదరాబాద్‌లో క్రియేట్ అయినట్లు తెలిపారు. బాష్ అతి పెద్ద కంపెనీ అని,న్యూ ఏజ్ మొబైల్స్,కార్లలోనూ సాఫ్ట్‌వేర్ పెరుగుతోందన్నారు. ఆటోమోటీవ్ రంగంలో బాష్ మరింత రాటుదేలుతుందని ఆశిస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. మొబిలిటీ వ్యాలీని సృష్టించేందుకు తెలంగాణ సర్కార్ కృషి చేస్తుందన్నారు. క్వాల్‌కామ్ లాంటి సెమీ కండెక్టర్ కంపెనీలు హైదరాబాద్‌లో దూసుకువెళ్తున్నాయన్నారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈను ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇండియాలో ఈ ఈవెంట్‌ను తొలి నగరం హైదరాబాద్‌అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఈవీవీ సమ్మిట్‌ను నిర్వహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణకు చెందిన కళ్యాణి రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్(కేఆర్ఏఎస్) సంస్థ, భారతీయ రక్షణ దళాలకు మిస్సైళ్లను అందజేస్తున్నది. సుమారు వంద మిస్సైల్ కిట్స్‌ను ఇండియన్ ఆర్మీకి కళ్యాని సంస్థ ఇస్తున్నది. ఇండియాలో తొలిసారి క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నారు. ఇది కూడా హైదరాబాద్ ≫2

## రూ.1.43 లక్షల కోట్ల ఆస్తులపై కాలయాపన

తెలంగాణ సర్కార్‌పై సుప్రీంకోర్టులో ఎపి పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** పునర్విభజన చట్టం 2014 ప్రకారం ఉమ్మడి ఆస్తులను విభజించడంలో తెలంగాణ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఉమ్మడిగా ఉన్న 1,42,601 కోట్ల రూపాయల విలువైన ఆస్తున్న విభజించకుండా తెలంగణ సర్కార్ కాలయాపన చేస్తోందని పిటీషన్ దాఖలు చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న ఉమ్మడి అంశాలకు సంబంధించి జరగాల్సిన ఆస్తుల్లో 91 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నాయని పిటీషన్ పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భంగం కలిగించిందని ఆరోపించింది. ఉమ్మడి ఆస్తుల విభజనకు తాము ఎంత ప్రయత్నించినా తెలంగాణ మొండి వైఖరి అవలంబిస్తోందని పిటీషన్‌లో వెల్లడించింది. రాష్ట్ర విభజన జరిగి ≫2








బుధవారం రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో జరిగిన జోడో యాత్రలో రాహుల్‌తో కలిసి నడుస్తున్న ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

## మాతా శిశు సంరక్షణలో తెలంగాణ భేష్

రాష్ట్రానికి మరో రెండు జాతీయ అవార్డులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్14:** మాతా శిశు సంరక్షణలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. గర్భిణుల సంరక్షణకు తెలంగాణ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు ఉత్తమమైనవని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. కేంద్ర ఆరోగ్య శాఖ ఢిల్లీలో నిర్వహిస్తున్న నేషనల్ మెటర్నల్ హెల్త్ వర్క్‌షాప్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు రెండు అవార్డులను ప్రకటించింది. మాతృ మరణాలను పూర్తిగా నివారించాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటున్న చర్యలను కేంద్రం అభినందించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా రాష్ట్రం ప్రభుత్వం తరఫున జాయింట్ డైరెక్టర్(మెటర్నల్ హెల్త్) డాక్టర్ ఎస్.పద్మజ అందుకున్నారు. దేశంలోన మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిడ్‌వైఫరీ కేర్ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. ఈ విధానంతో నాణ్యమైన ప్రసవ సేవలు గర్భిణులకు మరింతగా చేరువైనట్లు పేర్కొంది. తెలంగాణలో ప్రసవ సేవలను మరింత మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారి మిడ్ వైఫరీ ≫2

## పేదల రాజ్యం తెస్తాం



బుధవారం గంగాధర మండలంలో జరిగిన పాదయాత్రలో బండి సంజయ్

బూటకపు వాగ్దనాలతో మభ్య పెడుతున్న కెసిఆర్: బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల రాజ్యాన్ని బొంద పెట్టి,రామరాజ్యాన్ని స్థాపిస్తామని రాష్ట్ర బిజెపి చీఫ్,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.17వ రోజు కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం నుంచి కొత్తపెల్లి వరకు కొనసాగిన ప్రజా సంగ్రామ యాత్రలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన వాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు.బిఆర్ఎస్ అనేది వైరస్ అయితే బిజెపి అనేది వ్యాక్సిన్ అని తెలిపారు.దేశ ప్రజలు వ్యాక్సిన్ కావాలో,వైరస్ కావాలో వారే నిర్ణయించుకోవాలని అన్నారు. తెలంగాణ సంపదను దోచుకున్న కేసిఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని,బూటకపు వాగ్దనాలతో ప్రజలను కేసిఆర్ మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదోళ్ల రాజ్యం తీసుకురావడానికే రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్నానని,రామారాజ్య స్థాపనే తన అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు.2018 ఎన్నికలప్పుడు కేసిఆర్ ఇచ్చిన హామీలను, ≫2

## రాహుల్ జోడో యాత్రలో రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నేతలు, శ్రేణులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులూ పాల్గొంటున్నారు. తాజాగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కూడా జోడో యాత్రలో పాల్గొని రాహుల్‌తో కలిసి నడిచారు. బుధవారం ఉదయం రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ నుంచి రాహుల్ జోడో యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రలో పాల్గొన్న రాజన్ నడుస్తూనే రాహుల్‌తో పలు అంశాలను చర్చించారు. గతంలో నోట్ల రద్దును వ్యతిరేకించడంలో కాంగ్రెస్‌కు రఘురామ్ రాజన్ మద్దతిచ్చిన విషయం విదితమే. రాజన్ కూడా పలుమార్లు ఈ నోట్ల రద్దుపై బహిరంగంగానే విమర్శలు చేశారు. ఇలాంటి నిర్ణయాల వల్ల దీర్ఘకాల ప్రయోజనాలకు ఆటంకం కలుగుతుందని తాను రాసిన ఓ పుస్తకంలో పేర్కొన్నారు. ఇక భారత ఆర్థిక వృద్ధి, ద్రవ్యలోటుపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యేడాది కాంగ్రెస్‌కు చెందిన ఓ సదస్సులోనూ పాల్గొన్న ఆయన, రాజకీయ నాయకులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటే శ్రీలంక తరహా పరిస్థితులు తలెత్తుతాయని వ్యాఖ్యనించారు.

ఇక సెప్టెంబరు 7న కన్యాకుమారిలో మొదలైన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం రాజస్థాన్‌లో కొనసాగుతోంది. వచ్చే యేడాది జనవరి చివరి నాటికి కశ్మీర్ చేసుకోనుంది. పలు రాష్ట్రాలను దాటుకుంటూ కొనసాగుతోన్న ఈ యాత్రలో పలువురు సినిమా సెలబ్రిటీలు, ప్రభుత్వ మాజీ అధికారులు, సామాజిక, హక్కుల కార్యకర్తలు పాల్గొంటున్నారు.



బుధవారం ఢిల్లీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన హోమం దృశ్యం



బిఆర్ఎస్ కిసాన్‌సెల్ అధ్యక్షునిగా నియామక పత్రాన్ని గుర్నామ్ సింఘ్‌కి అందజేస్తున్న సిఎం కెసిఆర్

# ఢిల్లీలో ఎగిరిన గులాబీ జెండా

≫ యాగంలో కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి, యుపీ మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, తమిళనాడు వీసికె పార్టీ అధ్యక్షుడు, ఎంపీ తిరుమావళవన్, జాతీయ కిసాన్ నేత గుర్నామ్ సింగ్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. యాగ పూర్ణాహుతి అనంతరం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల 37 నిమిషాలకు పార్టీ గులాబీ జెండాను అధినేత కెసిఆర్ ఆవిష్కరించారు. ఆ తర్వాత అతిథులు, పార్టీ ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ జాతీయ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయం మొదటి అంతస్తులో తనకు కేటాయించిన ఛాంబర్‌లో సిఎం కెసిఆర్ జాతీయ అధ్యక్షుని హోదాలో కుర్చీలో ఆసీనులయ్యారు.

బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా భారత్ రాష్ట్ర కిసాన్ సమితి(బిఆర్ఎస్ కిసాన్ సెల్) ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా, హర్యానా కురుక్షేత్రకు చెందిన జాతీయ రైతు సంఘం నేత, గుర్నామ్ సింఘ్ చడూని నియామకం చేశారు. కార్యాలయ కార్యదర్శిగా రవి కొహార్ నియామకం చేశారు. జాతీయ అధ్యక్షుని హోదాలో తొలి నియామక పత్రాలను సిఎం కెసిఆర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్‌కు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**భావోద్వేగాలతో దద్దరల్లిన ఢిల్లీ కార్యాయం**

అనంతరం ఎంపీ నామా నాగేశ్వరరావు తన నివాసంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనానికి సిఎం కెసిఆర్‌తో పాటు ముఖ్య అతిథులు. ఇతర ప్రముఖులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులంతా హాజరయ్యారు. ఆహ్వానితులు పార్టీ నేతలు శ్రేణుల భావోద్వేగాలతో ఢిల్లీ పార్టీ కార్యాలయ పరిసరాలు నిండిపోయింది. సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు వెల్లువ కొనసాగింది. జై భారత్, జై బిఆర్ఎస్ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం హోరెత్తింది. బిఆర్ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ రాజకీయ చరిత్రలో మహోజ్వల ఘట్టంగా నిలిచింది. బిఆర్ఎస్ పార్టీ నూతన జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలోని సర్దార్‌పటేల్ రోడ్డు జై కెసిఆర్, జై భారత్, జై బిఆర్ఎస్ నినాదాలతో హోరెత్తింది. బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు, కటౌట్లతో గులాబి మయమైంది. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన అతిథులు, పలు పార్టీలకు చెందిన నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఉత్సాహవంతమైన వాతావరణం నెలకొంది. ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం తెలంగాణ భవన్, సిఎం అధికారిక నివాసం 23 తుగ్లక్ రోడ్‌లోనూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల కేరింతలు, నినాదాలతో సందడి వాతావరణం నెలకొన్నది.

ఈ కార్యక్రమంలో సిఎం కెసిఆర్ కుటుంబ సభ్యులు, ఇతర పార్టీల నేతలు, రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు కె.కేశవరావు, జోగినపల్లి సంతోష్‌కుమార్, కెఆర్ సురేష్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, బీబీ పాటిల్, పసునూరి దయాకర్, మాలోత్ కవిత, శ్రీనివాసులురెడ్డి, నామా, పి.రాములు, వెంకటేశ్ నేత, ఎమ్మెల్సీతో కవితో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

15-12-2022 గురువారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
సప్తమి రా.08-53; పుబ్బ తె.03-51
వర్జ్యం ఉ.10-34 ల 12-17
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పెట్టుబడులను వాయిదా వేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**మిథునం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ప్రముఖులతో పరిచయం.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వాహన యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యహరించడం మంచిది. చర్చలు వాయిదా.

**కన్య:** కుటుంబ ఖర్చులు అధికం. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ యోగం.

**తుల:** ఊహించని వార్తలు వింటారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. బ్యాంకు రుణాలు మంజూరు.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహన యోగం.

**కుంభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** సొంతింటి కల నెరవేరుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## మాతా శిశు సంరక్షణలో తెలంగాణ భేష్

≫ వ్యవస్థను తీసుకొచ్చింది. ఎంపిక చేసిన నర్సులకు అత్యుత్తమ శిక్షణ అందించింది. ఇప్పటి వరకు ఇలా శిక్షణ పొందిన 212 మంది మిడ్‌వైఫరీలను ప్రభుత్వం 49 హాస్పిటల్స్‌లో నియమించింది. వీరు గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వ్యాయామం చేయించడంతో పాటు మానసికంగా సంసిద్ధం చేయిస్తున్నారు. ప్రస్తుతం మరో 141 మంది శిక్షణ పొందుతున్నారు. వీరు త్వరలోనే అందుబాటులోకి రానున్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు అదర్శంగా నిలిచింది. ఇక హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించడం, చికిత్స అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో తమిళనాడు ఉంది. మాతృ మరణాలను పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఎండింగ్ ప్రివెంటబుల్ మెటర్నల్ మోర్టాలిటీ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించడం, వారిని నిరంతరం పరిశీలించడం(ట్రాకింగ్), ఉత్తమ చికిత్స అందేలా రిఫర్ చేయడం కోసం వైద్య అధికారులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలతో ప్రత్యేక విధానాన్ని అభివృద్ధి చేసింది. వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. దీంతో హైరిస్క్ కేసులను ముందుగా గుర్తించి, వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించి, ఆసుపత్రులకు తరలించి, సరైన చికిత్స అందించే అవకాశం కలిగింది. దీంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న కెసిఆర్ కిట్, అమ్మ ఒడి వాహన సేవలు గర్భిణులకు వరంగా మారాయి. ఫలితంగా రాష్ట్రంలో మాతృ మరణాలు గణనీయంగా తగ్గాయి.

**హర్షం వ్యక్తం చేసిన ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్‌రావు**

సిఎం కెసిఆర్ ఆలోచనతో రాష్ట్రంలో అమలు చేస్తున్న మాతా శిశు సంరక్షణ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. మరో రెండు కేంద్ర ప్రభుత్వ అవార్డులు రావడం రాష్ట్ర వైద్య సిబ్బంది పనితీరుకు నిదర్శనమని తెలిపారు. మాతృమరణాలు తగ్గించడంలో రాష్ట్ర పురోగతిని ఇటీవల శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే కూడా వెల్లడించిందన్నారు. 2014లో 92గా ఉన్న ఎంఎంఆర్ ఇప్పుడు 43కు తగ్గటం గొప్ప విషయమన్నారు.

## తలసరి ఆదాయంలో రంగారెడ్డి టాప్

≫ (తమిళనాడు), ఈరోడ్ (తమిళనాడు), ఎర్నాకులం (కేరళ), అలప్పుజా (కేరళ), ఉడిపి (కర్నాటక) జిల్లాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం 6.25 లక్షల రూపాయలు కాగా, బెంగుళూర్ అర్బన్ జిల్లా తలసరి ఆదాయం 5.42 లక్షల రూపాయలుగా ఉంది. హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం 3.62 లక్షల రూపాయలతో దక్షిణ భారతదేశంలో 5వ స్థానంలో ఉంది. ఇక తలసరి ఆదాయంలో కేరళ, తమిళనాడు, కర్నాటకలకు చెందిన జిల్లాలే ఎక్కువగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏ ఒక్క జిల్లా కూడా తలసరి ఆదాయం విషయంలో ఈ జాబితాలో చోట దక్కించుకో లేదు. దక్షిణ భారత్‌లో జిల్లాల వారీగా తలసరి ఆదాయం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రంగారెడ్డి (తెలంగాణ) 6.25 లక్షల రూపాయలు, బెంగుళూరు అర్బన్ 5.42 లక్షలు (కర్నాటక), తిరువల్లూర్ 3.84 లక్షల రూపాయలు (తమిళనాడు), దక్షిణ కర్నాటక 3.72 లక్షల రూపాయలు (కర్నాటక), హైదరాబాద్ 3.62 లక్షలు (తెలంగాణ), కోయంబత్తూర్ 3.35 లక్షల రూపాయలు (తమిళనాడు), ఇరోడ్ 3.17 లక్షల రూపాయలు (తమిళనాడు), ఎర్నాకులం 3.16 లక్షల రూపాయలు (కేరళ), అలప్పుజా 3.11 లక్షల రూపాయలు (కేరళ), ఉడిపి 2.98 లక్షల రూపాయలు (కర్నాటక), కృష్ణగిరి 2.9 లక్షల రూపాయలు (తమిళనాడు), కొల్లాయం 2.85 లక్షల రూపాయలు (కేరళ), చిక్‌మంగుళూరు 2.84 లక్షల రూపాయలు (కర్నాటక), కాంచీపురం 2.81 లక్షల రూపాయలు (తమిళనాడు), కొట్టాయం 2.7 లక్షల రూపాయలు (కేరళ), నమ్మక్కల్ 2.7 లక్షల రూపాయలు (తమిళనాడు), చెన్నై 2.66 లక్షల రూపాయలు (తమిళనాడు), త్రిశూర్ జిల్లా 2.57 లక్షల రూపాయలతో (కేరళ) దక్షిణ భారతదేశంలో తలసరి ఆదాయం జాబితాలో నిలిచాయి.


SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 485721
2nd Prize Rs.7000/- 12700
3rd Prize Rs.3500/-
06358 09751 10258 17390 24950
79103 79993 84850 87514 99633
4th Prize Rs.200/-
0107 0227 0709 2602 6608 7747 7785
8016 8227 8435
5th Prize Rs.100/-
3271 4632 4899 5665 6409 7611 7937
7997 8368 8777
6th Prize Rs.50/-
0178 2446 4106 5688 6999 7841 8815
0242 2617 4196 5786 7015 7940 8844
0399 2626 4220 5904 7064 8032 8858
0467 2749 4259 6031 7132 8128 8895
0528 2775 4594 6062 7145 8148 9025
0609 2851 4712 6109 7259 8155 9221
1016 2895 4842 6148 7270 8219 9383
1176 2962 4846 6199 7282 8352 9493
1329 3549 4886 6200 7307 8413 9553
1340 3779 4949 6276 7474 8541 9671
1645 3867 5071 6423 7478 8624
1684 3894 5224 6549 7613 8636
1690 3916 5228 6625 7650 8690
2066 3942 5231 6788 7759 8693
2400 4045 5446 6996 7804 8703

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 846463
2nd Prize Rs.7000/- 32283
3rd Prize Rs.3500/-
04204 09883 15975 17081 25372
38956 41082 90665 99560 99582
4th Prize Rs.200/-
1137 1705 3235 3378 4196 6058 6468
9093 9565 9881
5th Prize Rs.100/-
0260 1847 2749 3442 3707 5223 5390
5770 5971 8057
6th Prize Rs.50/-
0163 1626 3388 5007 6761 7525 8622
0207 1651 3466 5082 6764 7565 8709
0313 1864 3512 5514 6893 7622 8714
0480 2048 3845 5625 6926 7699 8800
0509 2108 3993 5756 6977 7733 8847
0541 2112 4013 5763 7065 7856 9041
0609 2254 4016 6031 7138 7892 9192
0864 2350 4043 6231 7208 7938 9229
0947 2531 4339 6292 7352 8013 9414
0973 3033 4549 6474 7391 8121 9877
1284 3066 4584 6557 7403 8218
1319 3071 4614 6639 7406 8291
1386 3224 4653 6674 7427 8427
1479 3265 4709 6702 7436 8496
1537 3343 4899 6758 7448 8558

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 527846
2nd Prize Rs.7000/- 03705
3rd Prize Rs.3500/-
03216 23965 25799 29255 41662
45923 54981 55868 77863 99690
4th Prize Rs.200/-
0657 1290 2276 3459 4895 5344 5906
7575 7895 7927
5th Prize Rs.100/-
0854 1668 1918 2669 4512 5100 6689
7235 8506 9589
6th Prize Rs.50/-
0007 1497 3110 4481 5441 7298 8851
0029 1572 3514 4497 5468 7309 8877
0093 1657 3516 4582 5540 7358 9028
0181 1725 3601 4625 5639 7596 9039
0271 1943 3790 4632 5679 7649 9114
0313 2071 3795 4643 5843 7790 9200
0455 2123 3919 4697 6212 7891 9304
0499 2192 3952 4715 6385 7966 9343
0637 2253 3954 4745 6422 8301 9512
0893 2486 3958 4833 6488 8358 9981
0925 2553 4105 4921 6595 8390
1028 2657 4322 5097 6639 8426
1363 2791 4442 5120 6722 8442
1407 3020 4455 5253 7132 8593
1480 3105 4468 5264 7277 8671

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 838529
2nd Prize Rs.7000/- 43069
3rd Prize Rs.3500/-
06135 06584 12312 30283 52851
56617 62719 91319 92503 94873
4th Prize Rs.200/-
1442 3470 4390 4833 6001 6025 7185
7569 8042 9197
5th Prize Rs.100/-
0286 1736 2040 5370 5978 6565 7151
7389 7626 8020
6th Prize Rs.50/-
0171 1423 3127 4859 6474 7545 9074
0181 1434 3157 4990 6773 7571 9082
0219 1485 3194 5143 6870 7605 9372
0333 1809 3293 5268 6896 7646 9417
0355 1876 3594 5389 6908 7836 9506
0387 1943 3598 5465 6984 7840 9520
0447 2069 3618 5538 7105 7956 9596
0493 2158 3713 5539 7210 7962 9645
0581 2173 3748 5562 7223 7987 9701
0696 2279 3774 5696 7399 8075 9801
0860 2297 3896 5931 7402 8526
0881 2347 4133 6065 7421 8551
1040 2585 4155 6236 7468 8737
1226 2945 4803 6330 7512 8738
1363 3030 4820 6469 7533 8885

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 911760
2nd Prize Rs.7000/- 17653
3rd Prize Rs.3500/-
11990 20815 25924 31528 50350
54236 72026 74280 76897 88244
4th Prize Rs.200/-
0207 1255 1271 1536 1607 4382 5716
7342 7646 8931
5th Prize Rs.100/-
1017 1063 1267 2046 3865 4084 6158
7807 8067 8922
6th Prize Rs.50/-
0277 1615 3059 4891 5935 7541 9097
0375 1658 3232 4907 6094 7560 9383
0659 1876 3291 5032 6101 7587 9427
0771 1924 3366 5096 6279 7624 9537
0817 1926 3409 5177 6285 7817 9748
0959 2079 3662 5184 6411 7910 9752
1004 2102 3759 5258 6616 7980 9793
1043 2246 3887 5272 6689 8145 9860
1047 2418 3931 5484 6783 8203 9880
1084 2583 4021 5535 7288 8417 9973
1110 2648 4023 5596 7379 8449
1264 2696 4177 5606 7386 8484
1280 3001 4341 5631 7436 8573
1297 3005 4358 5661 7439 8646
1610 3035 4551 5819 7443 9064

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 369534
2nd Prize Rs.7000/- 22895
3rd Prize Rs.3500/-
08574 09578 11752 15904 33312
41936 63470 89436 92695 96564
4th Prize Rs.200/-
0042 2063 2081 2485 6004 6166 7671
8501 8723 8944
5th Prize Rs.100/-
0089 1105 1236 2329 2427 2571 6934
7006 7015 8200
6th Prize Rs.50/-
0010 0975 2486 3681 5843 7033 8624
0148 1099 2578 4015 5872 7035 8842
0207 1261 2667 4086 5922 7129 8910
0438 1275 2810 4092 5984 7150 8956
0470 1290 2881 4422 6214 7161 9319
0561 1374 2898 4624 6224 7516 9361
0564 1525 3018 4669 6226 7849 9542
0618 1709 3061 4779 6266 7902 9661
0620 1844 3193 4986 6423 8003 9681
0697 1848 3204 5145 6492 8146 9959
0754 2140 3209 5221 6535 8159
0839 2157 3275 5338 6583 8224
0864 2319 3484 5500 6640 8293
0925 2404 3549 5744 6786 8317
0965 2476 3561 5791 6956 8338

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 318206
2nd Prize Rs.7000/- 18314
3rd Prize Rs.3500/-
08298 15307 21932 47420 64714
68973 71258 78382 90254 90700
4th Prize Rs.200/-
0275 0588 0782 3261 3936 5166 5816
7548 7914 8593
5th Prize Rs.100/-
0748 0926 0932 3340 3462 6864 7115
8059 8207 9585
6th Prize Rs.50/-
0095 1433 3427 4599 6450 7295 8931
0261 1463 3446 4723 6473 7361 9001
0311 1502 3491 4767 6474 7530 9160
0370 1661 3516 4828 6505 7729 9267
0390 1737 3593 4836 6551 7829 9354
0467 1979 3685 4891 6630 7921 9422
0548 2026 3791 4952 6670 7934 9435
0618 2079 4004 4959 6842 7977 9517
0709 2660 4025 5108 6881 8044 9596
0752 2784 4107 5158 6995 8240 9973
0753 2825 4189 5199 7016 8438
0866 2846 4311 5331 7059 8673
1130 2882 4508 5705 7167 8689
1222 2996 4552 5988 7268 8776
1388 3288 4566 6009 7292 8839

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 356593
2nd Prize Rs.7000/- 82611
3rd Prize Rs.3500/-
07359 09442 09615 14126 24103
31127 31878 51177 69543 72773
4th Prize Rs.200/-
1367 1977 4172 4576 5062 7024 7640
7860 9344 9844
5th Prize Rs.100/-
1923 2171 3466 3516 4299 5365 6499
6879 8031 8455
6th Prize Rs.50/-
0036 1469 3061 4913 6218 7371 8719
0172 1482 3342 5015 6255 7397 8865
0225 1502 3491 5073 6305 7505 8900
0574 1943 3725 5150 6376 7650 9104
0690 1963 3796 5320 6385 7665 9125
1012 1966 4008 5358 6472 7744 9175
1077 2072 4091 5432 6555 7806 9274
1117 2361 4138 5433 6903 7961 9466
1139 2380 4363 5445 6998 8037 9470
1221 2383 4586 5464 7153 8061 9654
1243 2437 4611 5530 7211 8182
1256 2642 4697 5531 7245 8348
1294 2716 4767 5620 7275 8398
1359 2976 4882 5823 7324 8575
1452 3054 4886 5971 7328 8583

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 657842
2nd Prize Rs.7000/- 45345
3rd Prize Rs.3500/-
01242 05809 09632 12120 17847
27341 30286 36577 60112 96925
4th Prize Rs.200/-
0468 1789 2218 3121 3650 4683 4976
7478 8968 9473
5th Prize Rs.100/-
0443 1290 1393 3668 4446 6674 6696
9534 9775 9912
6th Prize Rs.50/-
0179 1236 2869 4264 6083 7947 9061
0217 1328 2938 4783 6122 8074 9114
0340 1351 2992 4848 6275 8082 9129
0441 1665 3123 4917 6278 8095 9193
0478 1866 3157 4967 6461 8097 9219
0594 1941 3274 5007 6548 8262 9242
0667 1965 3307 5045 6692 8718 9343
0739 2087 3588 5047 6901 8744 9689
0890 2190 3844 5376 7005 8752 9712
0898 2241 3922 5435 7092 8906 9783
0977 2499 4134 5441 7389 8928
0990 2535 4170 5457 7424 8932
1123 2740 4175 5844 7687 8943
1184 2753 4185 5983 7712 9021
1193 2852 4200 6005 7945 9036

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 132153
2nd Prize Rs.7000/- 85517
3rd Prize Rs.3500/-
06296 06847 10767 13974 27548
29886 38096 39236 62263 98395
4th Prize Rs.200/-
0389 1800 1981 5676 6233 6652 6814
6999 9458 9868
5th Prize Rs.100/-
1032 3553 4320 5763 6170 6363 7512
7641 8510 9275
6th Prize Rs.50/-
0023 1492 3373 4638 5905 7249 9008
0051 1504 3385 4825 6009 7434 9075
0109 1535 3389 4860 6293 7508 9268
0468 1563 3503 5028 6299 7622 9338
0476 1676 3652 5119 6359 7736 9407
0518 1730 3668 5145 6386 7788 9493
0519 1757 3863 5230 6456 7937 9645
0729 1991 3932 5362 6495 8024 9765
1006 2334 4005 5367 6557 8189 9801
1027 2425 4279 5450 6600 8250 9955
1130 2795 4322 5464 6637 8359
1174 2885 4340 5508 7019 8474
1231 2904 4446 5605 7127 8571
1325 2973 4472 5657 7164 8744
1462 3305 4575 5878 7172 8754

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 742801
2nd Prize Rs.7000/- 84240
3rd Prize Rs.3500/-
18340 29441 29706 31241 42403
54541 64697 75803 86817 97927
4th Prize Rs.200/-
0255 0916 1048 1478 1785 1815 5630
7687 8622 9077
5th Prize Rs.100/-
0314 1361 3344 4022 4045 6323 6801
7214 9321 9646
6th Prize Rs.50/-
0271 1447 3819 4978 6347 7479 9383
0427 1611 3841 5198 6405 7514 9427
0551 1865 3881 5205 6472 7544 9555
0845 1962 3944 5233 6538 7659 9604
0933 2054 4324 5262 6588 7702 9648
0962 2064 4337 5431 6589 7975 9705
0971 2101 4379 5516 6723 8296 9787
0987 2360 4484 5533 6737 8409 9812
0992 2512 4608 5617 6827 8428 9900
0999 2646 4636 5844 6851 8477 9976
1121 3217 4838 5861 6915 8644
1134 3412 4841 5863 7135 8772
1185 3515 4883 6086 7206 8847
1232 3676 4945 6155 7241 9239
1438 3748 4952 6180 7399 9248

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 952638
2nd Prize Rs.7000/- 85931
3rd Prize Rs.3500/-
17415 28379 39153 39971 41317
52804 63647 74494 85544 96335
4th Prize Rs.200/-
1406 4609 4669 4836 5084 5921 6792
7969 9329 9624
5th Prize Rs.100/-
0127 1765 3207 4356 5588 5761 7400
8041 8432 9972
6th Prize Rs.50/-
0062 2515 4169 5638 6863 8189 9339
0098 2712 4260 5765 6915 8257 9361
0374 2792 4290 5853 6918 8267 9498
0377 3005 4302 5857 7034 8315 9550
0525 3152 4323 6052 7050 8368 9674
1122 3296 4663 6077 7105 8477 9747
1229 3373 4738 6123 7199 8594 9754
1345 3442 4864 6204 7202 8664 9789
1391 3455 5008 6230 7548 8713 9924
1436 3518 5041 6297 7829 8748 9946
1515 3672 5105 6313 7913 8936
2168 3687 5314 6361 7920 9065
2232 3695 5340 6561 7988 9081
2387 3868 5482 6746 8027 9103
2444 4001 5564 6749 8089 9321


## రూ.1.43 లక్షల కోట్ల ఆస్తులపై కాలయాపన

≫ ఎనిమిదేళ్ల కాలం గడచిపోయినా ఉమ్మడి ఆస్తుల విభజనకు తెలంగాణ సర్కార్ సహకరించడం లేదని తెలిపింది. న్యాయమైన, సమానమైన ఆస్తుల విభజన త్వరితగతిన జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

## బాష్ స్మార్ట్ క్యాంపస్ ప్రారంభం

≫ అడ్డాగా క్షిపణులను తయారీచేయడం విశేషం. ఈ నేపథ్యంలో మంత్రి కెటిఆర్ స్పందించారు. తెలంగాణకు చెందిన కళ్యాణిసంస్థ భారతీయ ఆర్మీకి మిస్సైల్‌కిట్స్ అందించడం గర్వంగాఉందని కెటిఆర్ పేర్కొన్నారు. ఆయన ట్విట్టర్‌లో బుధవారం ఓ పోస్ట్ చేశారు. రక్షణ రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరంచేసుకున్నట్లు మంత్రితెలిపారు. బాబాకళ్యాణ్ జీకి ధన్యవాదాలు అంటూ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కన్నాతో నాదెండ్ల భేటీ

### వైఎస్సార్సీ ప్రభుత్వంపై పోరాటానికి చర్చలు



**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ భవిత్యంపై మరో కొత్త ఆలోచన తలెత్తింది. ఆయన జనసేన పార్టీ వైపుకు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం విస్తృతం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ బుధవారం సాయంత్రం ఆయన ఇంటివెళ్ళి స్వయంగా కలిసారు. ఇది రాజకీయంశాలకు సంబంధించిన కలయిక కాదని, ఆయన తమ మిత్ర పక్షమైన బారతీయ జనతాపార్టీ నేత కావడమే కాకుండా వ్యక్తిగత తనకు మంచిమిత్రుడైనందున ఆయన కలిసినట్లు నాదెండ్ల మనోహర్‌ను కలిసిన అనంతరం మీడియాతో వ్యాఖ్యానించారు. కన్నా లక్ష్మీనారాయణ గతంలో బిజెపి అధ్యక్షుడుగా పనిచేసారు. పార్టీ అధిష్టానం ఆయనను అప ్పట్లో అర్ధాంతరంగా ఆ పదవిలో నుంచి తొలిగించి సోము వీర్రాజుకు బాధ్యత అప్పగించింది. కన్నా పార్టీ ప్రయోజనాలకన్నా టీడీపీ మార్గదర్శనంలో నడుస్తూ ఆ పార్టీ నుంచి వచ్చిన ఎంపీలతో సన్నిహితంగా ఉంటున్నారనే విమర్శలను ఆయన ఇంటబయట ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన పదవిని కోల్పోయి. కన్నా కన్నా ముందుగా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని పొందుతున్నారనుకున్న సోము వీర్రాజు తప్పని సరి పరిస్థితుల్లో అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఈ పరిణామాల నడుమ కన్నా పార్టీ కార్యకలపాల్లో నామ మాత్రంగా పాల్గొంటున్నారు. సోముతో అంటి ముట్టని వైఖరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన బిజెపి అధ్యక్షునిపై అసంతృప్తికి సంబంధించి రోడెక్కారు. అయితే ఆయన అంతరంగికే జనసేనతో మంతనలు జరుపుతున్నారనే ప్రచారం జరిగింది. ఈ పరిణామాల నడుమ నాదెండ్ల మనోహర్ ఆయనను కలుసుకున్నారు. బిజెపి తమ మిత్రపక్షమైనందున ఇక ఉద్యమాల్లో తమకు అండగా ఉండాలని కన్నాను మర్యాదపూర్వకంగా కలుసుకుని చెప్పానని నాదెండ్ల మీడియాకు తెలిపారు. కన్నా కుడా తాను బిజెపిలోనే ఉన్నానని నాదెండ్ల తనకు మిత్రుడని అందుకు కలిసారనన్నారు. బిజెపితో సఖ్యంగానే ఉంటునే సీనియర్‌నేతలు తమ పార్టీలోకి చేర్చుకునే సంప్రదయానికి తెర తీయాలని ఇటీవల జనసేన భావిస్తోంది. అందులో భాగంగానే కన్నా జనసేనపై ఆసక్తి చూపిస్తున్నట్లు కొందరు ఆయన అనుచరుల సమాచారాన్ని అనుసరించి మనోహర్ నాదెండ్లను కలిసినట్లు చెబుతున్నారు. జనసేన తాజా ఆలోచన విధానానికి సంబంధించి రాజకీయాల్లో తాజా సంఘటన సంచలనం సృష్టించింది.

## 'సుప్రీం' నోటీసులు

≫ అడవులు వ్యవహారాలపై సుప్రీంకోర్టులో అమైకస్ క్యూరీ(న్యాయ సలహాదారు)గా ఉన్న న్యాయవాది ఏడిఎన్‌రావు ఈ ఘటనను సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పిటీషన్ దాఖలు చేయడంతో పాటు ధర్మాసనం ముందు వాదనలు కూడా ఆయన వినిపించారు. దీనికి స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్య ఘటనకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అడవుల వ్యవహారాలపై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని ఆదేశించింది. ఈ ఏడాది నవంబర్ 23న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలంలో ఎర్రబోడు అడవుల్లో అటవీ అధికారిపై గుత్తికోయ అదివాసులు బృందం దాడి చేసింది. పోడు భూముల విషయంలో గుత్తి కోయ ఆదివాసీల బృందం కొడవళ్ళ, కత్తులతో ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావుపై దాడి చేశారు. ఈ దాడిలో అటవీ అధికారి మృతి చెందినట్లు వార్తా పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా సుప్రీంకోర్టు అమైకస్ క్యూరీ సుమోటాగా పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై స్పందించిన సిఎం కెసిఆర్ విధి నిర్వహణలో ఉన్న ఆఫీసర్లపై దాడులను సహించబోమని స్పష్టం చేశారు. ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎటువంటి జంకు లేకుండా విధులు నిర్వర్తించాలని సిఎం చెప్పారు. శ్రీనివాసరావు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి ఫ్యామిలీలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సిఎం ప్రకటించారు. శ్రీనివాసరావు రిటైర్‌మెంట్ వయసు వరకు నెలనెలా పూర్తి జీతం ఆయన కుటుంబీలకు అందించాలని ఆదేశించారు.

## పేదల రాజ్యం తెస్తాం

≫ రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బెంగూళూర్, హైదరాబాద్ డ్రగ్స్ కేసును రి ఓపెన్ చేసి వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కేసుల్లో విదేశాలకు సంబంధించిన లావదేవీలు జరిగాయని, ముఖ్యమంత్రికి సంబంధించిన వ్యక్తులు ఈ కేసుల్లో ఉన్నరు కాబట్టే కేసు క్లోజ్ చేసినట్లు ఆయన ఆరోపించారు. సిట్ నివేదికలు ఏమయ్యాయి, నయిమ్ కేసు ఏమైందని ప్రశ్నించారు. 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రల్లో 2237 వినతి పత్రాలను, ప్రజలు అందించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలందర్ని ఆదుకుంటామని, అండగా ఉంటామని స్పష్టం చేశారు. 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభను గురువారం (నేడు) కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో ప్రజలు, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వైశాలి కేసులోని నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

### శీతాకాల విడిది కోసం

# 26న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ముందస్తు ఏర్పాట్లు: మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఈ నెల 26న శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగ ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి రాక సందర్భంగ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగ ఉండాలని సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్రపతి రాక సందర్భంగ జిల్లా అధికారులతో ముందస్తు సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని అధికార యంత్రంగం అంత అప్రమత్తంగ ఉండి వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగ నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రాష్ట్రపతి నిలయంకు విచ్చేస్తున్నట్లు వివరించారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టులో



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరీశ్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు,సంబంధిత జిల్లా అధికారులు

అవసరమైన ఏర్పాట్లు అన్ని కూడ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రాష్ట్రపతి రాక సందర్భంగ మెడికల్ కిట్స్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌కు కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండే విధంగ సంబంధిత అధికారులు చూడాలని, జనరేటర్‌ను కూడ అందుబాటులో పెట్టుకోవాలని ఆయన సూచించారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బొల్లారం వెళ్లె రూట్‌లో ఎలాంటి గుంతలు, గతుకులు లేకుండ గుంతలను పూడ్చివేయాలని, లేదా కొత్తగ రోడ్డు వేయటం చూడాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అటవీ శాఖ అధికారులు హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి రాష్ట్రపతి బొల్లారం వెళ్లె మార్గంలో పూలమొక్కలను ఏర్పాటు చేయటంతో పాటు రహదారికి ఇరువైపుల ఆకర్షణీయంగ కనిపించేలా రకరకాల పూలమొక్కలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రపతి రాక సందర్భంగ అవసరమైన పోలీసు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతిని ఆహ్వానించేందుకు వచ్చిన వారిని మాత్రమే ఎయిర్‌పోర్టులోకి పంపాలన్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగ భారీ బందోబసు ఏర్పాటుతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలుగకుండ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అగ్నిమాపక యంత్రాలను ఫైరింజన్స్‌ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము మొట్ట మొదటి సారిగ శీతాకాల విడిది కోసం విచ్చేస్తున్నందున అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, ఏసిపి రామలింగరాజు, జిల్లా అటవీ శాఖ అధికారి జానకిరామ్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓలు రవి, మల్లయ్య, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైశాలి కేసులో మరో ఐదుగురు రిమాండ్

### పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు నవీన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డెంటల్ డాక్టర్ వైశాలి కిడ్నాప్ కేసులో పోలీసులు మరో ఐదుగురిని రిమాండ్‌కు తరలించారు.ఏ6 చంద్రశేఖర్‌లో పాటు ప్రవీణ్,ప్రకాష్, మహేష్, యశ్వాంత్‌లను బుధవారం సాయంత్రం 6గంటల సమయంలో ఇబ్రహీం పట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు నిర్వాహించారు.అనంతరం ఐదుగురిని రిమాండ్‌కు తరలించారు.ఏ1 నవీన్ రెడ్డి పోలీసుల అదుపులో ఉన్నాడు. ఏ2 రుమెన్ ఇంకా పరారీలో ఉన్నాడు.

## ప్రేమోన్మాది దాడిలో గాయపడిన యువతి తల్లి మృతి

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** మియాపూర్‌లో జరిగిన ప్రేమోన్మాది దాడి ఘటనలో తీవ్రంగాగాయపడిన యువతి తల్లిశోభ మృతి చెందింది. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఆమె చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. పెళ్ళిప్రస్తావనను తిరస్కరించిందనే కోపంతో ప్రేమోన్మాది సందీప్ ఓయువతిపై కత్తితో దాడికి తెగబడ్డాడు.అడ్డుకోబోయిన ఆమె తల్లి శోభపై దాడికి తెగబడ్డాడు. అనంతరం తాను సైతం గొంతుకోసుకుని ఆత్మహ త్యకు యత్నించాడు. యువతి తల్లిని నింధితుడు తీవ్రంగా గాయపరచడంతో ఆమెను గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడి చికిత్స పొందుతూ మృతి చెందింది.

**ఘటన జరిగిందిలా:** మియాపూర్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం ..బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన ఓయువతి (19)తన తల్లిసోదరుడితో కలిసి హాఫీజ్‌పేట్ అధిత్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. వారు స్వగ్రామంలో ఉన్నప్పుడు ఇంటి సమీపంలో ఉండే సందీప్ (20)ఆమెతో స్నేహంగా మెలిగేవాడు. ఆమె సోదరుడికి ఉద్యోగం రావడంతో వారి కుటుంబం నగరానికి వచ్చింది. అప్పటి నుంచి తనను పెళ్ళి చేసుకోవాలంటూ తరచూ ఆయువతితో గొడవడేవాడు. లేకపోతే చంపేస్తానని వేధించ సాగాడు. బ్యూటిషియన్‌గా శిక్షణ తీసుకుంటున్న ఆమెకు వేర్వేరు నంబర్లతో ఫోన్ చేసి బెదిరించసాగాడు. మంగళవారం మధ్యాహ్నం ఆమె ఇంటికి వెళ్ళిన సందీప్ తనను పెళ్ళి చేసుకోవాలంటూ వాదనకు దిగాడు. ఈక్రమంలో వెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై దాడి చేశాడు. అడ్డుకోబోయిన ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. అనంతరం తాను సైతం గొంతు కోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. యువతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మూడేళ్లుగా తాను ఆయువతిని ప్రేమిస్తున్నానని .తనకు తెలియకుండా ఆమెకు వేరే పెళ్లి చేసేందుకు యత్నిస్తుండటంతోనే దాడికి పాల్పడినట్లు సందీప్ తెలిపాడు.

## ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, కవిత, బండి సంజయ్‌లపై అసభ్యకర పోస్టులు

### ఈ తప్పుడు పనులకు పాల్పడింది సునీల్ కనుగోలు అని తేల్చిన సిసిఎస్ పోలీసులు , ఇది కాంగ్రెస్ వార్ రూమ్‌గా తమకు సమాచారం లేదు: సిసిఎస్ జాయింట్ సిపి వెల్లడి



సునీల్ కనుగోలు కార్యాలయంపై జరిగిన దాడులపై మీడియా సమావేశంలో మాట్లాడుతు న్న సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్. చిత్రంలో ఐటి విభాగం డిసిపి చింతమనేని శ్రీనివాస్, ఎసిపి ప్రసాద్‌లు వున్నారు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** మాదాపూర్‌లోని మైండ్ షేర్ యునైటెడ్ ఫౌండేషన్ కార్యాలయంపై మంగళవారం సాయంత్రం సిసిఎస్ పోలీసులు నిర్వహించిన దాడులపై కాంగ్రెస్ పార్టీ అభ్యం తరం వ్యక్తం చేయడంపై సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజారావు భూపాల్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించి అనేక విషయాలపై స్పష్టత ఇచ్చారు. ఇది తమ పార్టీ వార్ రూంగా కాంగ్రెస్ పార్టీ పేర్కొం టున్న విషయం తమకు తెలియదని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీ వార్ రూం ఇంత రహస్యంగా వుండాల్సిన అవ సరం ఏమిటనీ, అక్కడ కనీసం చిరునామా కానీ, ఓ సంస్థ పనిచేస్తుందన్న విషయం కానీ మూడవ వ్యక్తికి తెలియకుండా వుందని ఆయన వెల్లడించారు. ఈ సంస్థను కనుగోలు సునీల్ అనే వ్యక్తి నిర్వహి స్తున్నట్లు తమ విచారణలో తేలిందని ఆయన చెప్పారు. రాజకీయపార్టీల మధ్య విమ ర్శలు సహజమని, అయితే ఇవి గౌరవప్రదంగా వుం డాలని, విమర్శలు చేసేవారు తమ పేర్లను ధైర్యంగా చెప్పాలి తప్పించి ఇతరులను అసభ్యకరంగా అశ్లీలకరంగా కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టింగులు వుంచడం. తమ వివరాలను గోప్యంగా వుంచడం ఎంతమాత్రం సరికాదని ఆయన అన్నారు. సునీల్ కనుగోలు నిర్వహిస్తున్న సంస్థ ఓ సోషల్ మీడియా ప్లాట్ ఫాంగా వుందని తమ విచారణలో తేలిందని ఆయన తెలిపారు. సునీల్ కనుగోలు నిర్వహిస్తున్న సోషల్ మీడియాలో ప్రధాని మోది, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎంఎల్‌సి కవిత, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లపై అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అశ్లీలంగా పోస్టింగులు తయారు చేస్తూ వాటిని సోషల్ మీడియాతో పాటు ఫేస్ బుక్, యూ ట్యూబ్‌ల ద్వారా ప్రసారం చేస్తున్నారని, ఈ తరహా పోస్టింగులు వారి పరువు మర్యాదలకు భంగం కలిగించేదిగా వుందని జాయింట్ సిపి తెలిపారు. ఆరు నెలలుగా సునీల్ ఈ గోల్‌మాల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని, తన పోస్టింగులు ఎవరికి తెలియకుండా వుండేందుకు జా గ్రత్తలు తీసుకుంటూ తెలంగాణ గళం, భారతీయ యువకుడు సహా అనేక పేర్ల మీద వీటిని ప్రసారం చేస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ పోస్టింగులపై ఇప్పటికే అంబ ర్‌పేట్, మార్కెట్, రాంగోపాల్‌పేట్, చాంద్రాయణగుట్ట, సిసిఎస్‌లలో కేసులు నమోదయ్యాయని వీటిపై ఆరు నెలలుగా సైబర్ నేరాల నివారణ బృందం సాంకేతిక అం శాల సహకారంతో విచారణ చేయగా చివరకు మాదాపూర్ కేంద్రంగా ఓ భవనంలోని ఊరు పేరు లేని కార్యాలయం నుంచి ఇవి బయటకు వస్తున్నట్లుగా తేలిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం తమ బృందం దాడిచేసి అందులో పనిచేస్తున్న మోండా శ్రీప్రతాప్, శశాంక్, ఇషాంత్ శర్మలను కస్టడీలోకి తీసుకుని కొంత సమాచారం సేకరించి వారికి సిఆర్‌పిసి 41 కింద నోటీసులు ఇచ్చి వదిలి వేశామని గజారావు భూపాల్ వెల్లడించారు. ఇదే సమయంలో అక్కడ లభించిన కొన్ని వస్తువులను జప్తు చేశామని, ఈనేరంవెనుక సునీల్ సూత్రధారిగా తేలిందని, అతన్ని నిందితుడుగా చేర్చామని, పరారీలో వున్న అతని కోసంగాలిస్తున్నామని ఆయన చెప్పారు. తాము విచారించిన ముగ్గురు యువకులు సునీల్ ఆధ్వర్యంలో నడుస్తున్న సోషల్‌మీడియా సంస్థలో పనిచేస్తున్నట్లు తేలిందని ఆయన తెలిపారు. ఈ కేసులో అంతా చట్ట ప్రకారమే విచారణ సాగుతుందని, ఎవరినీ భయపెట్టే ఉద్దేశం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిటీ పోలీసు ఐటి విభాగం డిసిపి చింతమనేని శ్రీనివాస్, సైబర్ విభాగం ఎసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఒయులో రెండో రోజు కొనసాగిన ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలు

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో కొనసాగుతున్న ఎఐఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత 17వ మహాసభలు బుధవారం రెండో రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ నాయకులు దీప్సి తాదర్, దీనితి డెంటా,నితీష్




నారాయణన్, టి.నాగరాజు,ఆర్‌ఎల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఈఈ, సీయూఈటిలనుతాము వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అందరికి విద్య అందాలనే లక్ష్యంతో తాము ముందుకు వెళ్లుతున్నామన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాగా చదివే విద్యార్థులు కూడా సీట్లు పొందని పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలో ప్రజాస్వామిక వాతావరణం ఎందుకు ఉండోద్దని ప్రశ్నించారు. ప్రభుత్వాల తీరు ఫ్యూడల్ వ్యవస్థను తలపించేలా ఉందని విమర్శించారు. కార్పోరేటర్ విద్యా సంస్థల సూచనల మేరకే నూతన విద్యావిధానంలో ప్రైవేట్ వర్సిటీలు కళాశాలల్లోకి అనుమతించొద్దనే నిబందన పొందుపర్చారని విమర్శించారు. మోడి సర్కార్‌లో దేశంలో విద్యావిధానంపైనే దాడి జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేవారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుకు వ్యతిరేకంగా తమ మహాసభల్లో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఎస్‌ఎస్‌ఈపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిద రాష్ట్రాల నుంచి పలువురు ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టూరిస్టు బస్సులతో గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ కష్టాలు

> అలైటింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడంలో పోలీసుల విఫలం
>
> ట్రాఫిక్ జాంలతో వాహనదారులకు కష్టాలు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో టూరిస్టు బస్సుల ఇష్టారాజ్య ప్రయాణం, రహదారులపై గంటల తరబడి తిష్ట వేస్తుండడం వల్ల అనేక ప్రాంతాలలో వాహనదారులకు గంటల తరబడి ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. టూరిస్టు బస్సుల రాకపోకలకు కచ్చితమైన సమయాలు వున్నా వాటిని చాలావరకు ట్రావెల్స్ నిర్వాహకులు ఖాతరు చేయడం లేదు. టూరిస్టు బస్సులు రహదారులపై ఎక్కడపడితే అక్కడ ఆగకుండా వుండేందుకు, వాటికోసం ఎంపిక చేసిన ప్రాంతాలలో అలైటింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడంలో పోలీసులు విఫలమవడంతో వాహనదారుల కష్టాలు మరింత పెరుగుతున్నాయి. సాయంత్రం వేళలు, రాత్రి ఎనిమిది, తొమ్మిది గంటల సమయంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే వేళల్లోనూ కీలక రహదారులపై టూరిస్టు బస్సులు రోడ్లపై అరగంట నుంచి గంట వరకు ఆగుతుండడంతో ఆయా మార్గాలలో వాహనాలు ముందుకు వెళ్లలేక పోతున్నాయి.

హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల నుంచి దూర ప్రాంతాలకు నిత్యం వెయ్యికి పైగా టూరిస్టు బస్సులు రాకపోకలు సాగిస్తుండడం తెలిసిందే. ఇందులో ఎక్కువ హైదరాబాద్‌లోని లక్డికాపూల్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాల నుంచే బయలుదేరుతుండడం విదితమే. టూరిస్టు బస్సులో ప్రయాణించే వారి సంఖ్య నిత్యం పెరుగుతు ఒడడంతో వీటికి డిమాండ్ బాగానే వుంటోంది. టూరిస్టు బస్సుల రాకపోకలు, ఇందులో ప్రయాణించే వారి విషయం ఎలావున్నా వీటి స్టార్టింగ్ పాయింట్, మధ్య మధ్యన వున్న స్టాపింగ్ పాయింట్లు ఆయా ప్రాంతాలలో కృత్రిమ ట్రాఫిక్ జాంలకు దారితీస్తోంది. ఉదాహరణకు లక్డికాపూల్‌లోని టెలిఫోన్ ఎక్స్చేంజి ప్రాంతాన్నే తీసుకుంటే ఇక్కడ ప్రతీరోజు సాయంత్రం ఆరు గంటల నుంచి టూరిస్టు బస్సుల సందడి మొదలవుతుంది. రాత్రి ఎనిమిది గంటల సమయానికే భారీ బస్సులు రహదారిపై ఒక దాని వెనుక మరొకటి వరుసగా వస్తూ అరగంటకు పైగా ఆగిపోతున్నాయి. ఇదే సమయంలో సరోజిని దేవి కంటి ఆసుపత్రి వద్ద పివి నరసింహారావు ఫ్లై ఓవర్ మొదలయ్యే ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా అనేకసార్లు టూరిస్టు బస్సులను ఆపుతున్నారు. ఇతర ప్రాంతాలలోనూ ఇదే తరహా సమస్యలు వున్నాయి. టూరిస్టు బస్సుల స్టార్టి ంగ్ పాయింట్ల వద్ద నిత్యం వున్న సమస్యలు ఇవి. ఇక టూరిస్టు బస్సుల్లో ప్రయాణించే వారిని స్టార్టింగ్ పాయింట్లకు తీసుకు వచ్చేందుకు ఆయా ప్రాంతాల నుంచి వచ్చే మినీ బస్సులు వీటి వెనుక లేదా పక్కన పది నిమిషాల పాటు ఆగిపోతున్నాయి. దీంతో రహదారి తాత్కాలికంగా మూసివేసే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇక ఈ బస్సుల పక్కనే ఆటోలు లేదా ప్రయాణీకుల కార్లు కూడా రహదారులపై నిలుస్తుండడం మరో విశేషం. దీంతో టూరిస్టు బస్సులతో పాటు అందులో ప్రయాణాలు సాగించే వారిని తరలించేందుకు వస్తున్న మినీ బస్సులు, సొంతంగా వాహనాల్లో వచ్చే వారి వాహనాలు కీలక రహదారులపై నిలిచిపోతుండడంతో ట్రాఫిక్ జాంలకు అంతు లే కుండా పోతోంది. దీనివల్ల కీలక రహదారులపై ఒక్కోసారి పావుగంట నుంచి అరగంట వరకు ట్రాఫిక్ జాంలు ఏర్పడుతూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగి స్తున్నాయి. టూరిస్టు బస్సుల వల్ల కలుగుతున్న ఇబ్బందులు, ట్రాఫిక్ జాంల గురించి ఆయా ప్రాంతాల శాంతి భద్రతల పోలీసులు, ట్రాఫిక్ పోలీసులకు పూర్తిగా సమా చారం వున్నా రాజకీయ కారణాలు, ఇతరత్రా ఒత్తిళ్ల వల్ల వారు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించలేక పోతుండడం గమనార్హం.

**అలైటింగ్ పాయింట్ల ఏర్పాటులో పోలీసుల విఫలం**

ఇదిలావుండగా టూరిస్టు బస్సుల వల్ల ఆయా ప్రాంతాలలో నిత్యం ఎదురవుతున్న సమస్యలు, ట్రాఫిక్ జాంలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా అలైటింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని చాలా కాలం క్రితమే పోలీసు, బల్దియా అధికారులు అనుకున్నా ఇది ఆచరణలో అమలు కాలేదు. టూరిస్టు బస్సుల కోసం నగరంలోని నిజాం కాలేజి గ్రౌండ్స్, గుడిమల్కాపూంలోని ఝాంసింగ్ బాలాజి దేవాలయం వద్ద గల మైదానం, మదినా వద్ద గల మరో విశాలమైన మైదానం, సికింద్రాబాద్‌వద్ద గల పరేడ్ గ్రౌండ్స్‌లోని కొంత భాగంతోపాటు శివార్లలోని కొన్ని ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేశారు. టూరిస్టు బస్సులు కచ్చితంగా ఈ ప్రాంతాల నుంచే బయలు దేరాలని, స్టాపింగ్ పాయిం ట్లుగా ఆర్టీసీ బస్ బేలను వాడుకోవాలని, రహదారులపై ఆపరాదని అప్పట్లో నిర్ణయించారు.కానీఇవన్నీ కార్యరూ పం దాల్చ లేదు. ఇదే సమయంలో నగరంతోపాటు శివార్లలో టూరిస్ట బస్సుల కార్యకలాపాలు బాగా పెరిగాయి. ఈ తరుణంలో కూడా టూరిస్టుబస్సులకు అలైటింగ్ పాయింట్లు ఏర్పాటు చేయక పోవడంతో సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ విషయంలో పోలీ సు అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాల్సి న అవసరం వుంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..అరోరాకు రెండు వారాల రిమాండు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక నిందితుడుగా వున్న అమిత్ అరోరాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూలో గల సిబిఐ స్పెషల్ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. ఈ మేరకు సిబిఐ స్పెషల్ కోర్టు జడ్జి ఎస్.కె నాగ్ బుధవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఇంతకు ముందు 14 రోజుల పాటు అరోరాను లిక్కర్ స్కాంపై ప్రశ్నించిన ఈడీ అధికారులు ఈ వ్యవధి ముగియడంతో బుధవారం ఉదయం సిబిఐ స్పెషల్ కోర్టులో హాజరు పరిచారు.

## ధూమపానంపై జీవితకాల నిషేధం విధించిన న్యూజిలాండ్ చట్టం

**న్యూజీలాండ్, డిసెంబరు 14:** న్యూజిలాండ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దశలవారీగా ధూమపానాన్ని పూర్తిస్థాయిలో నిషేధించేందుకు చర్యలు చేపట్టింది. 2009 జనవరి 1న లేదా ఆ తర్వాత జన్మించిన వాళ్లకు సిగరెట్లు అమ్మడాన్ని జీవిత కాలం నిషేధిస్తూ కొత్త చట్టాన్ని తెచ్చింది. అంటే ఇక నుంచి అక్కడ సిగరెట్లు కొనడానికి కనీస వయస్సు అనే ప్రాతిపదిక ఏమీ ఉండదు. ఈ వయసు పెరుగుతూ ఉంటుంది. అంటే 50యేళ్ల తర్వాత ఓ వ్యక్తి సిగరెట్ కొనాలనుకుంటే అతడి వయసు 63యేళ్లు దాటాలి. 2025 వరకు న్యూజీలాండ్‌ను స్మోక్ ఫ్రీ దేశంగా చేయడానికి ఈ చర్యలు ఉపయోగడతాయని ఆ దేశ ఆరోగ్య శాఖ అసోసియేట్ మంత్రి డాక్టర్ అయేషా వెరాల్ పార్లమెంట్‌లో వెల్లడించారు. దేశంలోని సగానికి పైగా జనాభా ఈ మహమ్మారికి బలై పోతుంటే ఇంకా ఈ ధూమపానం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. యువతను పెడదారి పట్టిస్తూ వారి ఆరోగ్యంతో ఆడుకునే ఈ మహమ్మారికి చెక్ పెట్టేందుకు దేశ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాబోయే తరాలను ధూమపానం నుంచి రక్షించడానికే తాము ఈ చట్టాన్ని తెచ్చినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇక ఈ దేశంలో ఇప్పటికే 18 యేళ్లలోపు వాల్లకు సిగరెట్లను అమ్మొద్దనే చట్టం అమలులో ఉంది. అదేవిధంగా సిగరెట్ ఉత్పత్తులను తగ్గించేందుకు వాటిపై ప్రభుత్వం భారీ ఎత్తున పన్ను విధిస్తోంది. అయితే ఇలా ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ సంపూర్ణ ధూమపాన నిషేధం సాధ్యం కావడం లేదని భావించిన న్యూజీలాండ్ ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది.

## గోవిందరాజస్వామి ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులు వేగవంతం

**తిరుమల, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయ విమానగోపురం బంగారు తాపడం చేసే పనులు వేగవంతంగా చేపట్టేందుకు టిటిడి అధికారులు దృష్టి సారిం చారు. ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులకు సంబం ధించి 50మంది స్వర్ణకారులు తాపడం పనుల్లో నిమగ్నమయ్యారు.వివిధదశల్లో జరుగుతున్న తాపడం పనులను బుధవారం టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, ఎస్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వర రావు సందర్శించారు.

## 17 యేళ్ల బాలికపై యాసిడ్ దాడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో మరో దారుణ సంఘటన చోటు చేసుకుంది. తన చెల్లెలితో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఓ 17యేళ్ల బాలికపై ఇద్దరు దుండగులు యాసిడ్ దాడి చేశారు. ముసుగులు ధరించి బైక్‌పై వచ్చి యాసిడ్ దాడిచేయడంతో బాధితురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మోహన్ గార్డెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ప్రస్తుతం బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు తనకు తెలిసిన వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేయడంతో చేయడంతో ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. బుధవారం ఉదయం 9 గంటలకు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు యాసిడ్ దాడి జరిగినట్లు ఫిర్యాదు అందినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో దాడి జరిగినట్లు చెప్పారు. ఘటన జరిగిన సమయంలో తన చెల్లెలితో బాధితురాలు ఉందన్నారు. ఈ ఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శ్వాతి మలివాల్ ట్వీట్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ ఘటనపై మీడియాతో వివరాలు వెల్లడించారు బాధితురాలి తండ్రి మా కుమార్తెలు ఒకరు 17, ఒకరు 13 యేళ్ల వయసు ఇద్దరు ఉదయం బయటకు వెళ్లారు. ఒక్కసారిగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి మా పెద్ద కూతురిపై యాసిడ్ దాడి చేసి పారిపోయారు. వారు ముఖాలకు మాస్కులు ధరించారు అని తెలిపారు.

## దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకే బిఆర్‌ఎస్

### పెట్టుబడుల సమావేశాలు ఉన్నందునే ఢిల్లీకి వెళ్లలేదు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** దేశంలో రాబోయే గుణాత్మక మార్పునకు ఈనాటి బిఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం నాంది అవుతుందని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఒక గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లవాత్మక పంథాను అనుసరించారో... అలాగే ఈనాడు దేశ హితం కోసం నూతన రాజకీయ ఒరవడిని కెసిఆర్ ప్రారంభిస్తున్నారని తెలిపారు. పార్టీ అధ్యక్షులు,సిఎం



కెసిఆర్ ప్రత్యేక అనుమతితో ఢిల్లీలోని బిఆర్‌ఎస్ కార్యాలయ ప్రారం భోత్సవానికి హాజరు కాలేకపోతున్నాని తెలిపారు. ముందే నిర్ణయించబడిన రెండు కీలకమైన పట్టుబడి సమావేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసు కోవాల్సి వచ్చిందన్నారు.సిరిసిల్లలో సెస్ ఎన్ని కల నామినేషన్లు కూడా ఇదేరోజు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజాసంక్షేమ,ప్రగతి విధా నాలు బిఆర్‌ఎస్ వేదికగా దేశంమొత్తానికి పరిచయం అవుతాయన్నారు. ఢిల్లీ లో బిఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,219 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4901 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,87,834 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,046మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం 14 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో ముగ్గురికి కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) నల్గొండ రీజియన్ కార్యాలయం
టెండర్ ప్రకటన
నిట్ నం.23-28/TS/Tenders/2022-23, తేది: 09.12.2022. పనుల సంఖ్య : 06 పనులు. పనిపేరు: మన ఊరు మనబడి క్రింద నల్గొండ మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలలో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు బలపరచుట. మొత్తం ECV విలువ : రూ.329.58 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు : 14.12.2022 ఉ.10.00గం. నుండి 21.12.2022 మ.3.30గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 21.12.2022 సా.4.00గం. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 24.12.2022 సా.4.00గం. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ R&B, రీజినల్ కార్యాలయం, నల్గొండ.
DIPR.No.2662-DP/CL/Advt/1/2022-23 తేదీ: 14.12.2022

తెలంగాణ ప్రభుత్వం
అచ్చంపేట మునిసిపాలిటీ కార్యాలయం, నాగర్‌కర్నూల్ జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తూ ప్రకటన
R.No.E1/MC/ACPT/DPR/EOI/GF/2022-01. తేదీ:14.12.2022
2022-23 సంవత్సరానికి అచ్చంపేట మునిసిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు TUFIDC, SDF, మునిసిపల్ సాధారణ నిధులు మరియు ఏ ఇతర గ్రాంట్స్‌లతో అయినా చేయుటకు DPR యొక్క తయారీ కొరకు అనుభవం వున్న (ఆ తరహా రకం పనులలో) కన్సల్టెంట్లు నుండి సీల్డు కవర్‌లలో ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతున్నది. అచ్చంపేట మునిసిపాలిటీ కమిషనర్ పేరిట రూ.1000/- డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకొనవలసి ఉన్నది. షెడ్యూలు జారీకి చివరి తేదీ: 15.12.2022 సమయం: మ.3.00గం. సీల్డు ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు చివరి తేదీ: 17.12.2022 సమయం: మ.3.00గం. నిబంధనలు: 1. EOI యొక్క నిబంధనలు అంగీకరించవలెను. 2. ఈ తరహా స్వభావం పనుల అనుభవం గల కన్సల్టెంట్లను మాత్రమే పరిగణించడం జరుగుతుంది. 3. కన్సల్టెంట్లు ఏ రాష్ట్రంలో ఏ విభాగంలో అయినా జాబితాలో ఉండవలెను. 4. తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ ULB లో రూ.30 కోట్లు తక్కువకాని ప్రాజెక్టులో పని చేసి ఉండవలెను. 5. గత మూడు సంవత్సరాలలో ఆ సంస్థ రూ.5.00 కోట్లు సగటు ఫైనాన్షియల్ టర్నోవర్ కలిగి ఉండవలెను. 6. DPR నిర్దేశిత కాలంలో తయారు చేయవలెను మరియు విభాగంచే ఆమోదం పొంది ఉండవలెను. 7. విభాగం నిర్దేశించిన చెక్ లిస్ట్ ప్రకారం మొత్తం సమాచారం మరియు మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం DPR తయారు చేయవలెను.8. సీల్డు టెండర్లు అంగీకరించటం లేదా తిరస్కరణకు అచ్చంపేట మునిసిపల్ కమిషనర్ అన్ని అధికారాలు కలిగి వున్నారు. 9. అచ్చంపేట మునిసిపాలిటీ కమిషనర్ పేరిట తీసిన రూ.1000/- డిడి (వ్యక్తిగతం)తో సహా EOI దాఖలు చేయవలెను. 10. కన్సల్టెంట్లు కోట్ చేసే రేట్, మొత్తం అంచనా ధర యొక్క పర్సంటేజ్ (%) లో ఉండవలెను. ఏ ఇతర వివరాలకైనా అచ్చంపేట మునిసిపాలిటీ పనివేళలో ఇంజనీరింగ్ శాఖను సంప్రదించవచ్చును. సంప్రదించు మొబైల్ నం. కమిషనర్ (9398573135). మునిసిపల్ ఇంజనీర్ (9290699995).
DIPR.No.10095-PP/CL/Advt/1/2022-23 తేదీ: 14.12.2022 సం/-. కమిషనర్, అచ్చంపేట మునిసిపాలిటీ.

వార్త

డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే. కానీ డబ్బులేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.

-క్రిస్టఫర్ బావిస్టర్

# ప్రజారోగ్యాన్ని పట్టించుకోవాలి!

జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుచేశారు,చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి.మన రాజ్యాంగ నిర్మాతలుకూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు.అయినా ఇప్పటికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులువిఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజం మీదకు వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి.కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. భారతదేశానికి సంబంధించి చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూతదితర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియావంటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై నిరంతరం దాడిచేస్తూనే ఉన్నాయి. విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా మరెందరో మంచానికే పరిమితం అవుతున్నారు. ఇక కరోనా సృష్టించిన బీభత్సం నుండి మానవ సమాజం ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఆర్థికపరంగానో, ఆరోగ్య పరంగానో ఆ రక్కసిచేసిన దాడుల నుంచి ఇంకా బయట పడలేకపోతున్నారు. కరోనా మహమ్మారి ముప్పు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని, కొవిడ్‌-19, ఫ్లూ, ఆర్‌ఎస్వీ (జలుబుకారక ఎస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్) లాంటి రకరకాల వైరస్‌లు, సూక్ష్మజీవులు గాలిలో అత్యధిక స్థాయిలో తిరుగుతున్నాయని, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్‌-19 సాంకేతిక విభాగఅధిపతి మరియా వాన్‌కేర్ ఖోవ్‌తాజాగా హెచ్చరించారు. మిమ్మల్నిమీరు కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్నఅన్నిమార్గాలను ఉపయోగించుకోవాలని ఆమె మంగళవారం పిలుపుఇచ్చారు. టీకాలు వేయించుకోవాలని, మాస్క్‌లు ధరించాలని, భౌతికదూరం పాటించాలని సూచించారు. లక్షణాలు కన్పిస్తే ఇంటివద్దే రాపిడ్ టెస్ట్ చేయించుకోవాలని, ఈవైరస్‌ల వల్ల ప్రమాదాల గురించి తెలుసుకొని ముప్పును తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఒమైక్రాన్ సంబంధిత ఐదు వందలకుపైగా సబ్‌వేరియంట్లు వ్యాప్తిలో ఉన్నాయని, మరొకపక్క డబ్ల్యుహెచ్‌ఓ హెచ్చరిస్తూనే ఉంది. భారత దేశానికి సంబంధించి వైద్యరంగంపై పాలకులు అంత శ్రద్ధ తీసుకోవడంలేదని విమర్శలు ఏనాటినుంచో ఉన్నాయి. వైద్య ఆరోగ్యరంగాలు ఎన్నో ఏళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పార్లమెంటరీ స్థాయి సంఘం గతంలో ఆవేదన వ్యక్తం చేసింది. నిధుల కేటాయింపులో ఆశాఖకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడంలేదని అభిప్రాయం వ్యక్తం చేసింది.కేంద్ర బడ్జెట్‌లో వైద్యరంగానికి దాదాపు ప్రతిసారి నిరాశే ఎదురవుతున్నది. కేటాయింపులు ఎప్పుడూ అరకొరగానే ఉంటున్నాయి. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో తమకు లక్షాఇరవై ఒక్కవేల ఎనిమిదివందల తొంభైకోట్లు కేటాయించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కోరితే ఆర్థిక మంత్రి కేవలం డెబ్భైఒక్క లక్షా రెండువందల అరవైఒక్క కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రపంచవ్యాప్తంగా చూసినా వైద్యరంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో సముచిత ప్రాధాన్యతను ఇచ్చే దేశాల జాబితాలో 189దేశాలకుగాను భారత్ 179వస్థానంలోఉన్నట్లు ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించాయి.నాలుగేళ్ల క్రితం లెక్కల ప్రకారం స్వీడన్, జపాన్ వంటి దేశాలు తమ స్థూలదేశీయోత్పత్తిలో తొమ్మిది శాతానికిపైగా నిధులు వైద్యఆరోగ్యరంగానికి ఖర్చుచేస్తున్నాయి. మాల్దీవులు, అర్జెంటీనా, కొలంబియా తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐదునుంచి ఏడుశాతంవరకువ్యయం చేస్తుండగా భారత్ 1.4శాతం కూడా కేటాయించలేకపోతున్నది. ఫలితంగా విపత్తులు వచ్చినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోతున్నాం. మొన్న కరోనా కాలంలో కనీస మౌలిక వసతులు లేక వైద్యం సకాలంలో అందక ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితుల్లో భారత్ వైద్యరంగపు డొల్లపరిస్థితికిఅద్దంపట్టింది. డాక్టర్లు, సిబ్బంది, మందులు, పరికరాల కొరతలు వైద్యరంగాన్ని పట్టిపీడిస్తున్నాయి.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైంది. భారత్‌లో ఆరు లక్షలకుపైగా వైద్యులు ఇరవై లక్షల మందికిపైగా నర్సుల కొరత ఉన్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా డాక్టర్ల కొరత వల్ల గత పదేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే డెబ్బైవేల మందికిపైగా చిన్నారులు మృత్యువాతపడినట్లు అంచనా.ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి వెయ్యి జనాభాకు ఒక వైద్యుడు అందుబాటులో ఉండాలి. భారత్‌లో దాదాపు పదిహేనువందల మందికి ఒక అల్లోపతి వైద్యుడు సేవలు అందిస్తున్నట్లు 15వ ఆర్థిక సంఘం గతంలో వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం మూడువందల మంది రోగులకు ఒక నర్సు అందుబాటులో ఉండాలి.కానీభారత్‌లో ఆరువందలడెబ్భై మందికి ఒక నర్సు సేవలు అందిస్తున్నారు. విపత్తులు ముందే చెప్పిరావు, అవి వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వరంగంలోని వైద్యసంస్థలు సంసిద్ధంగా ఉండాలి. వైద్యరంగానికి అవసరమైన నిధులు కేటాయించి, మౌలిక వసతులను, సిబ్బందిని సమకూర్చుకోవాలి.

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.




రిచర్డ్ హూకర్

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### అనుకున్నది ఒకటి, అయింది మరొకటి

ఎన్నికలు జరగడానికి చాలా ముందు నుంచే రాజకీయ పార్టీల వారు ఆశల పల్లకీలో ఊరేగుతుంటారు. ఎన్నికల్లో మేమే గెలుస్తున్నామని,ఏర్పడేప్రభుత్వం మాదేనని,మా గెలుపుని ఎవరూ అడ్డుకోలేరని ప్రచారం చేసుకుంటుంటారు.తమ సభలకు వచ్చే జనాన్ని చూసి వారిస్పందనను చూసి ప్రచారాన్ని మరింత ఎక్కువ చేస్తారు. గుజరాత ఎన్నికలలో తమ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని ఇందులోఎలాంటి అనుమానాలకు తావు లేదని రాసిపెట్టుకోండని అంటూవచ్చారు అరవింద్ కేజ్రీవాల్. 2019ఎన్నికలకుముందు చంద్రబాబునాయుడు కూడా అచ్చం ఇలానే అన్నారు. 2021 పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో గెలుపుపై బిజెపిఎన్నో ఆశలుపెట్టుకుంది. చివరి వరకు తామే గెలుస్తున్నామన్నట్లుగా ప్రచారం చేసుకుంది. అయితే ఎన్నికల తరువాత ఈ రాష్ట్రాలలో ఏమయిందో అందరికి తెలుసు. ఓటరు నాడిని కనిపెట్టడం వీరు ఎవరికి ఓటు వేస్తారో తెలుసుకోవడం అంత తేలికకాదు. అనుభవజ్ఞులైన వారికిది కష్టసాధ్యం. ఎగ్జిట్‌పోల్ సర్వేఫలితాలు కూడా ఒక్కొక్కసారి తారుమారు అవుతాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి!

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఓటర్ల నమోదులో పెద్దఎత్తున బోగస్ ఓటర్లు నమోదు కావడం,ఆపైన ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ఎన్నికల అధికారి పరిశీలించి వేల సంఖ్యలో నమోదు కాబడిన బోగస్ ఓటర్లను తొలగించమని ఆదేశించారు. ఒకే చిరునామాతో లెక్కకు మించి ఓటర్లు నమోదు అయ్యారంటే ఆఓటర్లను నమోదు చేసిన అధికారులు శిక్షార్హులుకాదా?అలా వదిలేస్తే అవే తప్పులు పునరావృతం అవుతాయి కదా?శేషన్ లాంటి కమిషనర్ లేకపోయినా తప్పులు చేసినవారిని ఫిర్యాదులు అందిన తర్వాతకూడా శిక్షించకపోతే మన ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలడం ఖాయం!

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలు అవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది.భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం,సకాలంలో బిల్లులు చెల్లించకపోవడమే కారణం.

-ఎన్.రాజేష్, విశాఖపట్నం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది.ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌ల్లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తూఉన్నారు.ముఖ్యంగా యువత, విద్యార్థులు, వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు!

గత ఎన్నికల్లో రెండు చేతులతో ఓట్లు గుద్ది అధికారంలోకి తీసుకువస్తే జీతాల కోసం రోడ్లెక్కే పరిస్థితి తెచ్చారు అని రాష్ట్ర ఉద్యోగసంఘాల నాయకులు వాపోతున్నారు.ఎలాగైనా అధికారంలోకి రావాలని అలవికాని, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తే కనీసఇంగితజ్ఞానం మరచితీసుకున్న నిర్ణయానికి మూల్యం చెల్లిస్తున్నారు. అనేక మంది పోస్టల్ బ్యాలెట్లు అమ్ముకున్నారు! ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలుఇచ్చి, ప్రలోభాలకు లొంగి దురాశకుపోయి తీసుకున్న బాధ్యతారాహిత్య నిర్ణయం పర్యవసానమే నేటి దుస్థితి. ఒక్క ఉద్యోగులే కాదు. ప్రత్యక్షంగా, పరోక్షంగా అందరికి నష్టం జరిగింది. ఈ నష్టం పూడ్చలేనిది! కొందరి తప్పిదానికి అందరికీ శిక్ష పడింది! కిం కర్తవ్యం?

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### గణాంకాలు వెల్లడించాలి

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒక లక్ష మూడువేల కుటుంబాల్లో 80 వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లుగణాంకాలు వెల్లడించారు.నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారు లబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షామూడువేల కుటుంబాలపైన పడింది. ప్రజలకు ఇస్తున్న ఉచితాల కంటే ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నుల భారం రెట్టింపు పైమాటే. ముఖ్యమంత్రి ఆ గణాంకాలు వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆక్సిజన్ కోసం అల్లాడుతున్న ఆక్వారైతు

**వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బలవర్ధకమైన నాణ్యమైన రొయ్యలను విద్యార్థుల భోజన పథకానికి అందచేస్తున్న కోడి గుడ్డు మాదిరిగానే ఒక రోజు రొయ్యలను కూడా మెనులో చేర్చాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీ లించాలి.జైళ్లలో ఖైదీలకు కానీ, ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న వివిధ భోజన పథకాల్లో రొయ్యలను చేర్చాలనే డిమాండ్ ఆక్వా రైతులు చేస్తున్నారు. ముంబై, కొచ్చిన్ లాంటి నగరాలతోపాటు వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేసేక్రమంలో ఎగుమతిదారుకు, రైతుకు మధ్యదళారీ రూపంలో ట్రేడర్‌లు దోపిడీ చేస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. రొయ్యలు దిగుమతి చేసుకొనే దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు జరగాలి. ఆక్వాఫీడ్ ఇన్ ఫుట్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రైతుల నుండి కొనుగోలుదారుల వరకు అందరిని సమన్వయం చేసే ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటే ఆక్వారంగం గట్టెక్కడానికి దోహదం కలుగుతుంది.**

**ఆడపా నాగదుర్గారావు**

రొయ్య బతకాలంటే ఆక్సిజన్ అవసరం. చెరవుల్లో రొయ్య ప్రాణం కోసం రైతు రేడియేటర్ల ద్వారా ఆక్సిజన్ అందించి కాపాడుకుంటాడు. మరి అదే ఆక్వా రైతు ఇవాళ బతకాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్సిజన్ అందించాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. సీడ్ కొనుగోలు నుండి పంట అమ్ముకొనే వరకు దగా పడుతున్న ఆక్వా రైతులను చిత్తశుద్ధితో ఆదుకోవాల్సిన సందర్భం ఇది. వరి, కొబ్బరి తర్వాత ఆక్వా రంగం కోస్తా ప్రాంతంతోపాటు పలుచోట్ల బలంగా విస్తరించింది. 1990 దశకం తర్వాత కుదేలవుతున్న వారి రైతాంగానికి కారు చీకటిలో కాంతిపుంజంలా ఆక్వారంగం దారిచూపించింది. ఒక్క ఎపిలోనే ఉమ్మడి ఏడు జిల్లాల్లో ఆక్వాసాగు కొనసాగుతూసుమారు 8 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనం గడిపేలా చేస్తుంది. దాదాపుగా ఎగుమతులపై ఆధారపడిన ఆక్వారంగం కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగునింపి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జింపచేసి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషించింది. ఇటువంటి ఆక్వా రంగం కుదేలవడానికి కర్ణుడు చావుకు సవాలక్ష కారణాలన్నట్లు ఈ పరిశ్రమకష్టాలు కూడా అలానే ఉన్నాయి. ప్రధానంగా కొనుగోలుదారు ఆడుతున్న మార్కెటింగ్ గేమ్ ప్లాన్, అంతర్జాతీయ ఆక్వా రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి లోపం, కరోనా సమస్య, దళారీ వ్యవస్థ ఆక్వారైతును నిలువెల్లా ముంచుతుంది. ఈ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు నిజాయితీగా దృష్టిసారించి ప్రత్యేక శ్రద్ధ వహించకపోతే ఆక్వారంగం మరింత కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎగుమతులపై ఆధారపడిన ఈ పరిశ్రమకు అన్ని రంగాలకు తగిలిన షాక్ మాదిరిగానే కరోనా కాటు వేసింది. ఎగుమతుల మార్కెట్‌లో వచ్చిన ఒడిదుడుకులు కారణంగా రొయ్యల ధర పతనమవుతుంది. గతంలో మనదేశం నుండే అత్యధికంగా రొయ్యలు ఎగుమతులు జరిగేవి. కానీ ఇటీవల కాలంలో లాటిన్ అమెరికా దేశమైన ఈక్వెడర్ నుంచి తీవ్రపోటీ నెలకొంది. ఎపి నుండి పెద్దఎత్తున రొయ్యలు దిగుమతి చేసుకొనే చైనా కరోనా కారణంగా 30 శాతానికిపైగా దిగుమతులు తగ్గించింది. ఈక్వెడర్ మనకుంటే తక్కువ ధరకు, నాణ్యమైన ఆక్వా ఉత్పత్తులను ఎలా అందచేస్తుందో పరిశీలించాల్సిన అవసరం ఉంది. రైతుకు అందచేసే సీడ్ దగ్గర నుండి అమ్మకాలు చేసేవరకు అక్కడ జరుగుతున్న ప్రక్రియ మన కంటే మెరుగ్గా కనిపిస్తోంది. ఎపిలో హేచరీ యాజమాన్యాల లాభాపేక్ష కారణంగా ప్రమాణాలకు అనుగుణంగా తయారు కావలసిన రొయ్య పిల్లలు తయారుకాకపోవడంతో రైతు నష్టపోవడానికి ప్రధాన కారణమవుతుంది. ఈక్వెడర్‌లో అవలభించే బకెట్ స్కానర్ సిస్టంలో ప్రోటీన్ మేతల ద్వారా ఖర్చు తగ్గించుకుంటున్న విధానం, కొనుగోలుదారులు, దళారీ వ్యవస్థపై ప్రభుత్వానికున్న నిఘా అక్కడి ఆక్వాపరిశ్రమ మనల్ని దాటి దూసుకుపోవడానికి కారణమవుతుంది. తక్కువ ధరలో నాణ్యమైన సరుకు దొరుకుతున్నందున కొన్ని దేశాలు అటువైపు మొగ్గుచూపుతున్నాయి. గత దశాబ్దకాలం నుండి ఆంధ్రలో ఆక్వా పరిశ్రమ బాగా ఒడిదుడుకులకు లోనవుతుంది. పెరిగిన ఉత్పత్తి వ్యయం, పెరిగిన లీజు ధరలు, మేతల విషయంలో అడ్డగోలుగా పెరుగుతున్న ధరలు, విద్యుత్ వ్యయం, కూలీ ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాలు, వైరస్‌ల కాటు మార్కెటింగ్ సిండికేట్‌గా ఆక్వారంగాన్ని మింగేస్తుంది. వీటన్నింటిలో ప్రధానంగా కొనుగోలుదారుల సిండికేట్‌ను, మేత ఉత్పత్తి చేసే కంపెనీలమార్కెటింగ్ మాయాజాలానికి



అడ్డుకట్టవేస్తే కుదేలవుతున్న ఆక్వా పరిశ్రమ సగం దారికొస్తుంది. వీటిపైనే ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. 1993 సమయంలో రొయ్య మేత ధర రూ. 500 ఉంటే అదే ధర ఈరోజు రూ.2,700లకు చేరుకుంటే, అప్పట్లో 100 కౌంట్ ధర ఏ రేటు ఉందో అదే ధర ఇప్పుడు ఉంటే ఆక్వా రైతాంగం ఇక ఏవిధంగా గట్టెక్కుతుందో ప్రభుత్వాలు ఆలోచించాలి. ఆక్వారంగ ఇబ్బందులపై ఇప్పుడు గగ్గోలు పెడుతున్న అప్పటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా సరైన సమయంలో సకాలంలో నిర్ణయం తీసుకొంటే ఈ పరిస్థితి వచ్చేదికాదు. యూనిట్ విద్యుత్ రెండు రూపాయలకు ఇస్తామని ప్రకటించి చివరికి చేతులెత్తేసారు. నామమాత్రంగానే కార్యక్రమం అమలు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వాజోన్‌-నాన్ ఆక్వా జోన్‌గా విభజించి యూనిట్ విద్యుత్ రూ.1.50కు నిర్దేశించింది. రూ. 2,377.57కోట్ల సబ్సిడీని అందచేసింది.ఇది మంచి పరిణామమే. ఆక్వాజోన్‌- నాన్ ఆక్వాజోన్ విషయంలో రైతులకున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇటీవల మంత్రులతో వేసిన సాధికారత కమిటీలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కంపెనీలు కొనడం లేదనే ఆరోపణలున్నాయి. చెరువుల పరిస్థితులకు అనుగుణంగా రేట్ల విషయంలో వ్యాపారులు మోసం చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామనే ఆవేదన ఆక్వారైతులలో ఉంది. ప్రధానంగా నాణ్యమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉండే సీడ్‌ను ఉత్పత్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేదా ఆర్బికేల ద్వారా మెరుగైన సేవలు ఇతర రైతాంగానికి అందచేస్తున్న మేలు మాదిరిగానేసీడ్‌ను ఆక్వారైతులకు అందచేసే చర్యలుచేపట్టాలి. ఆక్వాపరిశ్రమ అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో గిడ్డంగులను భారీ స్థాయిలో ఏర్పాటు చేయాలి. శీతలీకరణ కేంద్రాల నిర్మాణానికి రైతులు ముందుకొస్తే నిర్దిష్టమైన నిబంధనలతో వారికి భూమి కేటాయించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. హైప్రోటీన్ వాడకం అవసరం లేకపోయినా రైతుల బలహీనతలతో ఆడుకుంటున్న వ్యాపార కంపెనీలపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రోటీన్ మేతల ధరలను నియంత్రించాలి. యూనిఫెస్ట్ లాంటి విదేశీ దిగుమతి మేత కస్టమ్స్ సుంకాలను,మిగిలిన ఖర్చులను తట్టుకొని సరఫరా చేస్తున్న ధరకు, స్థానికంగా దాణ తయారు చేస్తున్న కంపెనీలు ఎందుకు తక్కువ ధరకు మేతను అందచేయడం లేదు. దీనివెనుక జరుగుతున్న మతలబులపై నిగ్గు తేల్చాలి. ఎగుమతులే కాకుండా డొమెస్టిక్ మార్కెట్ అవకాశాల పరిధిని పెంచాల్సి ఉంది. వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బలవర్ధకమైన నాణ్యమైన రొయ్యలను విద్యార్థుల భోజన పథకానికి అందచేస్తున్న కోడి గుడ్డు మాదిరిగానే ఒక రోజు రొయ్యలను కూడా మెనులో చేర్చాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించాలి.జైళ్లలో ఖైదీలకు కానీ, ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న వివిధ భోజన పథకాల్లో రొయ్యలను చేర్చాలనే డిమాండ్ ఆక్వా రైతులు చేస్తున్నారు. ముంబై, కొచ్చిన్ లాంటి నగరాలతోపాటు వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేసేక్రమంలో ఎగుమతిదారుకు, రైతుకు మధ్యదళారీ రూపంలో ట్రేడర్‌లు దోపిడీ చేస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. రొయ్యలు దిగుమతి చేసుకొనే దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు జరగాలి. ఆక్వాఫీడ్ ఇన్ ఫుట్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రైతుల నుండి కొనుగోలుదారుల వరకు అందరిని సమన్వయం చేసే ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటే ఆక్వారంగం గట్టెక్కడానికి దోహదం కలుగుతుంది. ఎపి ప్రభుత్వం ఆక్వా హబ్‌గా రాష్ట్రాన్ని మార్చేక్రమంలో ఆక్వా యూనివర్సిటీ, షిపింగ్ హార్బర్ల నిర్మాణం వంటి మౌలికసౌకర్యాలను పెంపునకు చర్యలు తీసుకోవడం హర్షణీయం. అటు పార్టీలు, రాజకీయ కోణంగా కాకుండా, వ్యాపారులు రైతులను పీడించే కాబులీవాలగా కాకుండా చిత్తశుద్ధితో ఆక్వారంగంపై సరైన రీతిలో కృషి చేస్తే మెరుగైన ఫలితాలను సాధించడం గగనమేమీకాదు.తద్వారా రైతులతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి ఈ క్రమంలో వ్యాపారులకు, కంపెనీలకు మేలు జరుగుతుంది.లేకుంటే బంగారు బాతు గుడ్డు కథలా తయారవుతుంది.●

# పడకేసిన పారిశ్రామిక ప్రగతి

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

మనదేశంలో గత ఎనిమిదేళ్లుగా పారిశ్రామిక ఉత్పత్తి క్రమంగా క్షీణిస్తుంది. ఈ సంవత్సరం అక్టోబరు నాటికి నాలుగుశాతం పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) పడిపోయింది. గత రెండు సంవత్సరాలలో ఇది మరింత తక్కువ స్థాయిలో పతనమైంది. ప్రధానంగా గనులు, తయారీ రంగం, విద్యుత్ ఉత్పత్తి మొదలైన అన్ని ప్రధాన రంగాలలో ఉత్పత్తులు క్షీణించిందని మొన్న సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన (ఐఐపీ) అధికారిక గణాంకాలను పరిశీలిస్తే విషయం తేటతెల్లమవుతుంది. ముఖ్యంగా తయారీ రంగంలో ఈ సంవత్సరం అక్టోబరు నాటికి మైనస్ 5.6 శాతానికి పతనమయింది. గత సంవత్సరం ఇదేనెలలో కొద్దిగా మెరుగైన 3.3 శాతం అభివృద్ధిలో పెరుగుదల కనిపించిందని జాతీయ గణాంకాల శాఖ వెల్లడించింది.ఈ వివరాలను లోతుగా పరిశీలిస్తే, విద్యుత్ ఉత్పత్తిలో 1.2శాతం గనుల రంగఉత్పత్తిలో వృద్ధిరేటు కేవలం 2.5 శాతం మాత్రమే కనపడుతుంది. ఇక ప్రైమరీ గూడ్స్, మౌలిక నిర్మాణ రంగంలో ఉత్పత్తి కనిష్టంగా 1 శాతానికే పరిమితమైనట్లు కనిపిస్తుంది. అలాగే క్యాపిటల్ గూడ్స్ ఉత్పత్తి రంగంలో కూడా 2.3 శాతంతో మరింత క్షీణించింది. అదే విధంగా కన్స్యూమర్ డ్యూరబుల్స్‌లో 15.3 శాతానికి దిగజారింది. నాన్ కన్స్యూమర్స్ రంగంలో కూడా మైనస్ 13.4 శాతానికి పతనమైంది. ఇక అంతకంటే ఘోరంగా ఇంటర్మీడియేట్ గూడ్స్ ఉత్పాదక రేటు కూడా 2.8 శాతానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఈ సంవత్సరం 2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ నెల నాటికి ఐఐపి వృద్ధిరేటు 5.3 శాతానికే కుదించబడింది. కాగా



గత ఆర్థిక సంవత్సరం (2021-22)తో పోలిస్తే కొద్దిగా మెరుగ్గా (20.5శాతం) వృద్ధిని సాధించింది. ఇదే మాదిరిగా ప్రైవేట్ రంగంలో కూడా చెప్పుకునే స్థాయిలో పెట్టుబడులు ఏమీ పెరగలేదు. మొత్తం మీద ఆర్థిక మంత్రి ఎంత బుకాయించినా భారత దేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిరేటు నానాటికీ పతనమవుతున్నట్లు ఐఐపీ వెల్లడించిన గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అలాగే రూపాయి పతనాన్ని నివారించడానికి ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమమార్థంలో రిజర్వుబ్యాంకు విలువైన విదేశీ మారక నిల్వల్ని ధారళంగా వెచ్చించింది. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్యకాలంలో రూపాయి ఒడిదుడుకులను నిలువరించడానికి నికరంగా భారత రిజర్వుబ్యాంకు 33.42 కోట్ల డాలర్లను విక్రయించిందని స్వయంగా మన ఆర్థిక మంత్రి లోక్‌సభలో వెల్లడించారు. ఇంత పెద్దమొత్తంలో విదేశీమారక విలువలను భారీగా ఖర్చుచేసినా ఫలితం లేకుండాపోయిందని చెప్పడానికి ప్రస్తుత అంతర్జాతీయ విపణిలో మన రూపాయి విలువే తెలుపుతుంది. ఏప్రిల్ నెల ఆరంభంలో డాలర్ మారకంలో 75.5 ఉన్న రూపాయి విలువ ఈ సోమవారం నాటికి 82.51 వద్ద ముగిసింది. ఈ మధ్యకాలంలో ఇది 9 శాతంపైగా పతనమయింది. గత కొద్ది వారాలుగా అమెరికా కరెన్సీ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 116 నుండి 105 మేరకు అంటే ఐదు శాతం తగ్గినప్పటికీ, రూపాయి ఆల్‌టైమ్ కనిష్టం 83.20 నుంచి 0.8 శాతం మాత్రమే కోలుకోగలిగింది. ఈ పరిస్థితి మన దేశ భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచిదికాదు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో నిపుణులతో సంప్రదించి, వారు సూచించే సలహాలను, సూచనలు తప్పక పాటించి పరిస్థితులు మెరుగుపరచాలి. ●

# గాంధీ, నెహ్రూ వారసులు లేని కాంగ్రెస్ మనగలదా?

**డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్**

కాంగ్రెస్‌కు 138 సంవత్సరాల చరిత్ర, స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర ఉంది. కాని విదేశీయుడు ఎ.ఓ, హ్యూమ్ స్థాపించిన పార్టీ విదేశీరాలి చేతుల్లోనే పతనమవుతుందని కాంగ్రెస్ వ్యతిరేకులు అంటుంటే చాలా విచారం కలుగుతుంది. ఇందిరాలాంటి వ్యూహకర్త, రాజీవ్ లాంటి సాంకేతిక అభివృద్ధికి దోహదపడిన ఇండియా గాంధీ,నెహ్రూల వారసుల నుండి బయటపడడం అంటే కాంగ్రెస్ పార్టీని మూసివేసినట్లేనని భావించవచ్చు. ఒకరకంగా చూస్తే గాంధీ ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించాక కాంగ్రెస్‌ను రద్దు చేయాలని సూచించారు. కానీ దూరదృష్టితో మహాత్మాగాంధీ నెహ్రూను ప్రధాని చేయడం వలన ఇండియా ఐక్యంగా నిలబడిందనేది జగమెరిగిన సత్యం. కాని ఆయనను అధికార పార్టీ విమర్శించడం హాస్యాస్పదం. చనిపోయిన వారిపై నిందలు, ఆరోపణలు చేయడం మన హిందూధర్మానికి విరుద్ధం. అయినా మితవాదుల పార్టీ అయిన బిజెపి విమర్శలలో పసలేదు. అప్పటి బిజెపి నాయకులు స్వాతంత్ర్యం కాలంలో వలస పాలకులకు మద్దతు నిచ్చారు. 70సంవత్సరాల తర్వాత బిజెపి అధికారానికి వచ్చి వారిని విమర్శించడంలో నైతికతలేదు. స్వాతంత్ర్యం అనంతరం ఇండియా కాంగ్రెస్ నాయకత్వం గాంధీ నెహ్రూ వారసుల చేతుల్లోకి వెళ్లింది. అందువలననే కాంగ్రెస్ పార్టీ 58 సంవత్సరాలు అధికారాన్ని చెలాయించి 70సంవత్సరాలు వచ్చేటప్పటికి బలహీనపడింది. తిరిగి పుంజుకునే ప్రయత్నంలో అధికార పార్టీ 'ముక్త్ కాంగ్రెస్' నినాదంతో మరింత ఔన్నత్యాన్ని కోల్పోయి 2014కు 10 రాష్ట్రాలలో అధికారంలోనున్న పార్టీ కేవలం రెండు రాష్ట్రాలకే పరిమితమైంది.దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా తమ ప్రాబల్యం కోల్పోయాయి.అధికారమే పరమావధిగా తన బ్రూట్ మెజారిటీతో అది కూడా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం వలన వచ్చిందే. నీతి నియమాలు, సంప్రదాయబద్ధమైన పార్టీ 'నెగెటివిజన్'తో గెంటుకొస్తుంది. ఈ స్థితి నుండి ఇండియాను కాపాడాలనే వారు చాలా దేశాలున్నాయి. గాంధీ కాలంలో స్థాపించబడిన ప్రజాస్వామ్య పాలనగా ముద్రవేసుకోవాలంటే రాజ్యాంగానికి కట్టుబడి స్వాతంత్ర్యోద్యమం స్థిరీకరించిన విలువలను తిరిగి పొందుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారానికి రావాలనే వారు దేశంలో 32శాతం మంది ఉన్నారు. వారిని కన్సల్టేట్ చేసుకోవాలంటే బలమైన నాయకుడు కాంగ్రెస్‌కు కావాలి. అదికూడా గాంధీ, నెహ్రూలనుండే రాగలగాలి. లేనియెడల కాంగ్రెస్ పార్టీ అదే రూపంలో ఉండదు. కాంగ్రెస్ వలన బాగుపడి, ఆ పార్టీ వలన అధికారాన్ని అనుభవించి వారి జవసత్వాలుడిగి, మద్దతులేని తనంతో కాంగ్రెస్‌ను పట్టుకొని వేలాడుతున్న నాయకులందరు కాంగ్రెస్‌ను నట్టేట్లో ముంచి వారి సౌఖ్యం వారు చూసుకుంటున్నారు. సమర్థవంతుడైన నాయకులు గాంధీ, నెహ్రూల నుండి ఎదగకపోవడంతో బిజెపికి అవకాశం దొరికింది. దానిని నిలబెట్టుకొనుటకు అక్రమ మార్గాన్ని అనుసరిస్తూ సిబిఐ,ఇ.డి. ఇన్‌కమ్ టాక్స్‌లను అడ్డుపెట్టుకొని పబ్బం గడుపుకొంటున్నారు. కాని 1990లలో సోవియెట్ రష్యా విడిపోగా ఇండియా కూడా విడిపోతుందని పశ్చిమ దేశాల పండితులు ఊహించారు. కానీ



కాంగ్రెస్సే అధికారానికి వచ్చి ఇండియాను ఎల్‌పిజి పేరుతో ప్రపంచానికి అనుసంధానం చేయగా ఇండియా పుంజుకుంటే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని నాయకులు అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ఈ దేశానికి ఏమి తెచ్చిందని ప్రశ్నిస్తున్నారు? అయినా కాంగ్రెస్సే ఇండియా, ఇండియానే కాంగ్రెస్‌గా ప్రపంచానికి తెలుసు. కనుక ఆ ఉదార ప్రజాస్వామ్యాన్ని ప్రజలు కోరుకొంటున్నారు. అబద్దాలతో అందలం ఎక్కడం కాదు. ఆచరణలో పేదరికం, ఆర్థిక స్వావలంబనను, స్వతంత్రతను చాటుకొన్న కాంగ్రెస్సే ఈ దేశానికి తగిన వారు. మితవాద పార్టీల పరిపాలన రాజ్యాంగేతరమైనది. కనుక నేడు రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ఓటర్ల మీద ఉంది. ఇ.వి.ఎంల మీద కాదు. ఏదైన నిజం, సత్యం, ప్రజారంజకమైన పార్టీయే కొంతకాలం నిలబడగలదు. ప్రపంచ దేశాల ట్రెండ్స్‌ను పరిశీలిస్తే 58 సంవత్సరాలు పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే. ఆ పార్టీని నూతనతరం, యువత గుర్తించడం లేదు. ఎందుకంటే వారు స్వాతంత్ర్యోద్యమాన్ని చూడలేదు. దానితో షిఫ్ట్ తప్పక ఉంటుంది. ఏ దేశంలోనైనా పార్టీలు 60-70 సంవత్సరాల కంటే పాలన సాగించలేదు. మెక్సికో, అర్జెంటీనా, సోవియెట్ రష్యా కమ్యూనిస్టు పార్టీ 70 సంవత్సరాల కాలంలోనే నియంతృత్వం పోయి అధికారాన్ని కోల్పోయింది. ఈ స్థితిని బి.ఆర్ అంబేద్కర్ 1947లోనే గ్రహించి ఇండియాకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే మంచిదని అన్నారు. సోవియెట్ నియంతృత్వ అర్ధశతాబ్దం కంటే ఎక్కువ నిలబడదని అంబేద్కర్ జోస్యం చెప్పారు. 1990లో సోవియెట్ రష్యాతోపాటు ఇండియా కూడా విచ్ఛిన్నమయ్యేది. కాని ఇండియాలో రాజ్యాంగం ఒక ఐక్యతశక్తి. కనుకనే ఇండియా కొనసాగుతుంది. ఓటు హక్కు పరమ పవిత్రమైంది. భారతీయులలో చాలామంది నిరక్షరాస్యులు కనుక దాని విలువ గ్రహించలేకున్నారు. ఓటరు పేదవారు కనుక ధనికులు ఆ ఓటుహక్కును ఖరీదు చేసి అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఈ స్థితిలో రెండే రెండు జాతీయ పార్టీలు. ఒకటి బిజెపి, రెండు కాంగ్రెస్. ఈ రెండింటి మధ్య పోటీ కాకుండా రెండు సంకీర్ణ గ్రూపుల మధ్య గత రెండు దశాబ్దాలుగా అధికారం చేతులు మారుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, దాని సంకీర్ణ పార్టీలు దశాబ్ద క్రితం అధికారాన్ని కోల్పోయాయి. అదే సమయంలో కాంగ్రెస్ ఐ.సి.యులోకి నెట్టబడింది. దాన్నుంచి బయటపడాలంటే సమర్థవంతమైన, వ్యూహకర్త నాయకుడు కావాలి. కాంగ్రెస్‌కు ప్రస్తుతం నాలుగోతరం నాయకుడు రాహుల్‌గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ పుంజుకోవాలి.59 ఎంపి సీట్ల నుండి కనీసం 120 స్థానాలు గెలువగలిగితే తప్పక సంకీర్ణం యుపిఏకు కాంగ్రెస్సే నాయకత్వం వహించగలదు. అందుకే దేశ ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రచారం చేసుకొనుటలో వెనుకబడిపోయింది. ఏమీ చేయకున్నా 130 కోట్ల ప్రజల్లో ఒక కోటి మందికి గ్యాస్ ఇచ్చాం, కరెంట్ ఇచ్చాం అని ప్రచారం తప్ప కిందిస్థాయిలోకి కాంగ్రెస్ పోకడల గూర్చి తెలియ చెప్పడంలో విఫలమైన కాంగ్రెస్ తిరిగి పునరుద్ధరించుకోవాలనే ఆకాంక్షను కలిగి ఉండాలి.అప్పుడే ప్రజలు నమ్మి మిగతా అధికార పార్టీతో బేరీజువేసుకొని మద్దతు పలుకుతారు. నేడు దేశ రాజకీయాలు నేరమయమయ్యాయి. 543 మంది ఎంపిలలో 239 మందికి నేరచరిత్ర, 4267 ఎమ్మెల్యేలలో 2720 మంది నేర చరితులున్నారు. ఇలాంటి స్థితి నుంచి దేశం బయట పడాలంటే అనుభవం ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకొంటున్నారు. ●

# మలేసియా ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదం



## పైలట్లే కూల్చేసి ఉంటారని నిపుణుల నివేదిక

**వాషింగ్టన్, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కిందట ప్రమాదానికి గురైన మలేషియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి సంబంధించి కొత్త వాదనలు తెరపైకి వచ్చాయి. పైలట్లే దాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ లోహవిహంగానికి సంబంధించిన శకలాన్ని పరిశీలించిన నిపుణులు ఈ మేరకు విశ్లేషిస్తున్నారు. ఎంహెచ్370 అనే ఈ విమానం 2014 మార్చి 8న కౌలాలంపూర్ నుంచి బీజింగ్‌కు వెళ్లే క్రమంలో అదృశ్యమైంది. ఆ సమయంలో అది మలేషియాలోని పెనాంగ్ దీనికి వాయవ్య దిక్కులో హిందూ మహాసముద్రం మీదుగా పయనిస్తోంది. ఆ తర్వాత ఎంత గాలించినా ఆ లోహ విహంగం ఆ చూకీ లభించలేదు. దీంతో విమానంలోని 239 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించినట్లుగా పరిగణించారు. బోయింగ్ 777 తరగతికి చెందిన ఈ విమాన చక్రాల బాగానికి సంబంధించిన తలుపు తుపాను ధాటికి 2017లో మడగాస్కర్ తీరానికి కొట్టుకొచ్చింది. అదే యేడాది టాటాలీ అనే మత్స్యకారుడికి ఇది దొరికింది. దీని ప్రాముఖ్యతను గుర్తించని అతడు అయిదేళ్లపాటు ఆ శకలాన్ని తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. ఆయన భార్య దీన్ని బట్టలు ఉతకడానికి ఉపయోగించింది. 25 రోజుల కిందట అది నిపుణుల దృష్టికి వచ్చింది. బ్రిటన్‌కు చెందిన ఇంజనీరు రిచ్ గాడ్‌ఫ్రే, అమెరికాకు చెందిన విమాన శకలాల అన్వేషకుడు బ్లెయిన్ గిబ్సన్‌లు ఆ భాగాన్ని విశ్లేషించారు. దానిపై సమాంతరంగా ఉన్న నాలుగు పగుళ్లను వారు గుర్తించారు. సాగరజలాలను బలంగా తాకినప్పుడు విమానానికి సంబంధించిన ఒక ఇంజిన్ విచ్ఛిన్నమై ఉంటుందని, ఆ క్రమంలో ఈ డోర్‌పై పగుళ్ల ఏర్పడి ఉంటాయని విశ్లేషించారు. వేగంగా సముద్ర జలాలను ఢీకొట్టేలా చేయడం ద్వారా విమానం విచ్ఛిన్నమయ్యేలా చేశారు. అలాగే చక్రాల భాగం విచ్చుకునేలా చేసి ఆ లోహ విహంగాన్ని సాధ్యమైనంత త్వరగా జలసమాధి చేయాలని భావించారు. దీన్ని బట్టి కూల్చివేతకు సంబంధించిన ఆధారాలను దాచేయాలన్న ఉద్దేశం కనబడుతోంది అని వారు పేర్కొన్నారు. చక్రాలను విచ్చుకునేలా చేయరు. అలాచేస్తే లోహవిహంగం విచ్ఛిన్నమై, త్వరగా నీటిలో మునిగిపోతుంది. ప్రయాణికులకు తప్పించుకోవడానికి సమయం కూడా పెద్దగా ఉండని నిపుణులు తెలిపారు. సాధ్యమైనని ఎక్కువ భాగాలుగా ఎంహెచ్370 విమానాన్ని విచ్ఛిన్నం చేయాలన్న తలంపు కుట్రదారుల్లో ఉందని వివరించారు.

# సీనియర్ సిటిజన్ రాయితీ పునరుద్ధరణ ఆలోచనలేదు



## పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రైల్వేల్లో సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న రాయితీలను పునరుద్ధరించలేమని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే ప్రయాణికులకు ఇస్తున్న సబ్సిడీలరూపేణా 59 వేలకోట్లు ఖర్చుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పింఛను, జీతాల బిల్లులు కూడా భారీగాపెరిగినందున సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలు ఇతర ప్రయాణరాయితీలను కుదిస్తున్నట్లు తెలిపారు. స్వతంత్ర ఎంపి నవనీత్‌రాణా లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ స్పందించారు. రాయితీలను పునరుద్ధరించే ఆలోచన ఏదీ ప్రభుత్వానికి లేదన్నారు. కొవిడ్ మహమ్మారి కాలంనుంచి సీనియర్ సిటిజన్ల రాయితీలను రైల్వేశాఖ రద్దుచేసింది. ప్రయాణీకులసేవలకోసమే రాయితీలపరంగా రైల్వేలు 59వేల కోట్లు ఖర్చుచేస్తున్నాయని కొన్ని రాష్ట్రాల వార్షిక బడ్జెట్‌కంటే ఎక్కువ మొత్తంగా ఉందని ఆయన అన్నారు. సాలీనా పింఛన్ బిల్లులు రైల్వేశాఖకు 60వేల కోట్లు ఉందని, జీతాల బిల్లులు 97వేలకోట్లు అవుతోందని, మరో 40 వేలకోట్లు ఇందనంపై ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. ప్యాసింజర్‌సబ్సిడీలపై 59వేల కోట్లు గత ఏడాది ఖర్చుచేసామన్నారు. కొత్త సౌకర్యాలు వస్తున్నాయని, కొన్ని కొత్తనిర్ణయాలుకూడా తీసుకున్నామని ఆధునీకరణ రైల్వేలను ప్రయాణీకులు గమనించాలన్నారు. 500నుంచి 550 కిలోమీటర్ల దూరం వరకూ వందేభారత్ రైళ్లు నడుస్తాయని, ప్రస్తుతం సిట్టింగ్ సౌకర్యమే ఉందని త్వరలోనే స్లీపింగ్ సౌకర్యాలు కూడా వస్తాయన్నారు. దేశం నలుమూలలకు అయోధ్యను అనుసంధానంచేస్తామని ఆయన అన్నారు. దేశంలో మొత్తం 41 మేజర్ రైల్వేస్టేషన్లను ఆధునీకరిస్తున్నామని దశలవారీగా ఇతర స్టేషన్లుకూడా మెరుగుపడ తాయన్నారు. 2030 నాటికి కాలుష్యరహితంగా రైల్వేలు రూపాంతరం చెందుతాయన్నారు. హైడ్రోజెన్ రైళ్లకు రూపకల్పన జరుగుతోందన్నారు.

## ప్రపంచదేశాల్లో 65.51కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 66.62 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచంలో 65.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.62 లక్షలమంది చనిపోయారు. మరో 37,697 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63 కోట్లవరకూ నమోదుకాగామరో 1.84 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.07 కోట్లమందికికరోనాసోకి 19.69 లక్షలమందిచనిపోయారు. మరో 7758 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.45 కోట్లకుపైగా నమోదుకాగామరో 41.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.01 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.70 లక్షలమందిచనిపోయారు. మరో 9109 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.24 కోట్లమందికిపైగా కరోనా కేసులుంటే వారిలో 15.03 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 19.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 90.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.58 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.38 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,79,586 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. వీరుకాకుండా మరో 10,198 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 2,58,248 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.40 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే 1.33 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 22,684 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 4,44,271 మంది పరిస్థితి ఇప్పటికీ వైరస్‌తో విషమపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు తేలింది.



## రూ.12 కోట్ల కారును సొంతం చేసుకున్న హైదరాబాద్ బిజినెస్ మ్యాన్

**ముంబయి, డిసెంబరు 14:** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఒక వ్యాపారి నసీర్‌ఖాన్ ఇపుడు అత్యంత ఖరీదైన లగ్జరీ కారు యజమానిగా మారారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా చెప్పే మెక్‌లారెన్ 765 ఎల్‌టీ స్పైడర్‌ను ఆయన కొనుగోలుచేసారు. భారత్‌లో నసీర్‌ఖాన్ మొట్టమొదటి యజమాని అయ్యారు. ఈ కారు విలువ 12 కోట్ల రూపాయలుగా ఉంది. తాజ్‌ఫలక్‌నుమా పేలస్‌లో ఈ కారును ఆయనకు అంద చేసారు. ఈ కారు కొనుగోలుతర్వాత ఫలక్‌నుమా ప్యాలెస్ ఎదుట కారు ముందు నిలుచుని ఉన్న ఫోటోను ఆయన షేర్‌చేసారు. అంతేకాకుండా వెల్కమ్‌హోమ్ మెక్‌లారెన్ 765 ఎల్‌టీ స్పైడర్ అంటూ ఆయన ఇన్‌స్టాలో పోసు చేసారు. ఎర్రటిరంగులో ఉన్న మెక్ లారెన ముందు నిలుచుని ఆయన ఫోటోలకు ఫోజులిచ్చారు. అంతేకాకుండా ఇన్ఫినిటీ మోటార్స్‌కు ప్రతినిధి లలిత్‌చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. కూపె వెర్షన్‌లో అత్యంత ఏరోడైనమిక్ డిజైన్‌తో ఈకారును పొందుపరిచారు.

ఈకారు రూఫ్ 11 సెకన్లలోనే మూసుకుంటుంది. 4.0 లీటర్ ట్విన్ టర్బో ఛార్జ్ వి8 పెట్రోల్ ఇంజన్‌తో నడుస్తుంది. కార్లను సేకరించే వ్యక్తిగాను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగాను నసీర్‌ఖాన్‌కు పేరుంది. విభిన్న లగ్జరీకార్లతో ఆయన సోషల్‌మీడియా ప్రొఫైల్స్‌లో కనిపి స్తుంటారు. నసీర్‌ఖాన్‌కు రోల్స్‌రాయిస్ కుల్లి నన్ బ్లాక్ బాడ్జ్, ఫెరారి 812, సూపర్‌ఫాస్ట్, మెర్సిడిస్‌బెంచ్ జి350డి, ఫోర్డ్ ముస్తాంగ్, లాంబోర్గిని అవెంటడార్, లాంబోర్గిని ఉరుస్ లాంటి మరిన్ని ఖరీదైన కార్లు ఉన్నాయి.

# తవాంగ్ వద్ద చైనా ఆర్మీని తరిమికొట్టిన భారత సైన్యం

**తవాంగ్(అరుణాచల్‌ప్రదేశ్), డిసెంబరు 14:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌వద్ద వాస్తవాధీన రేఖవెంబడి భారత చైనా బలగాల మధ్య డిసెంబరు 9న ఘర్షణలుచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత భూభాగంలోకి ప్రవేశించిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనికులను భారత బలగాలు సమర్థంగా అడ్డుకున్నాయని కేంద్రం పార్లమెంటులోప్రకటించింది. తాజాగా గత ఏడాది ఇదేప్రాంతంలో భారత్‌చైనా సైనికులమధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. ఈనెల 9వ తేదీనాటి భారత్‌చైనా బలగాల ఘర్షణకు సంబంధించిన విడియోకాదని ఆర్మీ ఖండించింది. వైరల్ అవుతున్న విడియో వాస్తవాధీనరేఖ సమీపంలోని యాంగత్సే వద్ద గత ఏడాద ఇజరిగిన ఘర్షణకు సంబంధించినదని భావిస్తున్నారు. ఈ ఘటన ఎప్పుడు జరిగిందనేది స్పష్టత లేదు. కానీ 2020 జూన్‌లోజరిగిన గాల్వాన్‌లోయ ఘటన తర్వాతనే జరిగిందని చెపుతున్నారు. ఒక మందలా వచ్చిన చైనా సైనికులను భారత జవాన్లు వీరోచితంగా ఎదుర్కొన్ని లాఠీలతో తరిమికొడుతున్న దృశ్యాలు విడియోలో ఉన్నాయి. చైనా సైనికులు ఇనుప చువ్వలు అమర్చినరాడ్లు, కర్రలు తదితర ఆయుధాలతో భారత్‌భూభాగంలోకి ప్రవేశించడం స్పష్టంగా కనిపించింది. మళ్లీ తిరిగి రాకుండా వారిని గట్టిగా కొట్టండి, తలలు పగులకొట్టడం, మారో మారో వారిని తిరిగి వెనక్కి తరిమితరిమి కొట్టండి అంటూ పంజాబీలో జవానన్లు అరుస్తుండటం విడియోలో కనిపిస్తోంది. చైనా సైనికులను భారత జవాన్లు లాఠీలతోకొట్టి వారిని ముందుకు రాకుండా విజయవంతంగా నిరోధించడానికి పిడిగుద్దులు కూడా కురిపించారు. 9న భారత్ చైనా జవాన్లమధ్య ఘర్షణ విషయం బయటకు వచ్చిన తర్వాత ఈ విడియోను పలువురు రాజకీయ నాయకులు షేర్‌చేస్తున్నారు. ఘర్షణ తర్వాత ఇరుదేశాల స్థానిక కమాండర్లు చర్చలుజరిపి చొరబాట్లకు పాల్పడకుండా ప్రశాంతత పాటించాలని నిర్ణయించారు. దౌత్య మార్గాల ద్వారా కూడా ఈ అంశాన్ని చైనా దృష్టికి భారత్ తీసుకు వెళ్లింది. ఘర్షణ తర్వాత ఇరుదేశాలు శాంతించి తమ బలగాలను వెనక్కి మళ్లించాయి. అటుచైనాసైతం ఘర్షణలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా సరిహద్దుల్లో పరిస్థితి సాధారణంగా ఉందని తెలిపింది.



భారత్‌చైనామధ్య గుర్తించని 3488 కిలోమీటర్ల సరిహద్దులో 25 పాయింట్లపై వివాదం కొనసాగుతోంది. వీటిలో యాంగత్సే ఒకటి. ఈ సెక్టార్ ఐ లక్ష్యంగాచేసుకుని చైనా పదేపదే దుస్సాహసానికి తెగబడుతోంది.

# అసెంబ్లీలో సిఎం నితీష్ అసహనం

## బీహార్ అసెంబ్లీలో చాప్రా కల్తీ మద్యం వివాదం

**పాట్నా, డిసెంబరు14:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అసెంబ్లీలో సహనం కోల్పోయారు. చాప్రాలో కల్తీ మద్యం తాగి 9 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు సంబంధించి జరుగుతున్న చర్చల సిఎం కొంత ఆవేశానికి గురయ్యారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల రెండోరోజు అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు సంధించుకోవడంతో సభ ఒక్కసారిగా గందరగోళంగా మారింది. సభ్యులు వాడివేడిగా మాటల తూటాలు పేల్చారు. సభ ప్రారంభమైన వెంటనే ఆర్జేడి, జెడియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి సభ్యులు నినాదాలు చేశారు. ఇటీవల జరిగిన కుర్హానీ ఉప ఎన్నికలో బిజెపి విజయాన్ని ప్రస్తావిస్తూ కుర్హానీ ట్రైలర్ మాత్రమేనని, తాము బీహార్‌ను గెలుస్తామని నినాదాలు చేశారు. మరోవైపు ఈ గందరగోళం మధ్య కుర్హానీ నుంచి కొత్తగా ఎన్నికైన కేదార్‌గుప్తా ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. ఆ తర్వాత బిజెపి ఎమ్మెల్యేలు చాప్రా కల్తీ మద్యం ఘటనను లేవనెత్తారు. మద్య నిషేధం అమలులో ప్రభుత్వం విఫలమైందని నితీశ్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాప్రా ఘటనలో మరణించిన 9 మంది బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇది నితీశ్‌కు మరింత ఆగ్రహాన్ని కలిగించింది. మద్య నిషేధానికి అందరూ అనుకూలంగా ఉన్నారు. ఇప్పుడేమైంది. మీరు కల్తీ మద్యం గురించి మాట్లాడుతున్నారు? అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు.

తిరిగి సమావేశమైన తరవాత కూడా సభలో గందరగోళం కొనసాగింది. నిజానికి అసెంబ్లీలో నితీశ్ సహనం కోల్పోవడం ఇదే తొలిసారి కాదు. ఈ యేడాది మార్చిలోనూ నితీష్ ఇలాగే అప్పటి స్పీకర్ విజయ్‌సిన్హాపై విరుచుకుపడ్డారు. సభను రాజ్యాంగం ప్రకారం నడపాలని కోరారు. దీంతో స్పీకర్ తన అభిప్రాయాన్ని వివరించే ప్రయత్నం చేయగా సిఎం మరింత ఆగ్రహంతో ఊగిపోతూ స్పీకర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభను ఇలానే నడిపిస్తారా? ఇలాంటి జరగనివ్వబోమంటూ మండిపడ్డారు.

## ఫిరోజాబాద్‌లో రోడ్డుప్రమాదం

### ఆరుగురు మృతి 22 మందికి గాయాలు

**ఫిరోజాబాద్(యుపి)డిసెంబరు 14:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఫిరోజాబాద్ సమీపంలోని ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం తెల్లవారుఝామున వేగంగా వస్తున్న ట్రక్కు బస్సును ఢీకొట్టింది. ఓ బస్సు 60 మంది ప్రయాణీకులతో పంజాబ్‌లోని లూథియానానుంచి ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలికి వెళుతోంది. ఈతరుణంలో తెల్లవారుఝామున నాలుగు గంటలప్రాంతంలో ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపైకి రాగానే వేగంగా వస్తున్న డిసిఎం వాహనం బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా 22 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 152

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,247

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 152 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,247కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,743 మంది కోలుకోగా 3846 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,230కి చేరగా, 79,87,626 మంది వరకు కోలుకున్నారు. 1,48,408మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,273కి చేరింది. అందులో 67,54,340 మంది కోలుకున్నారు. 71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,586కి చేరింది. అందులో 40,29,890మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,275కి చేరింది. అందులో 35,56.168 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఢిల్లీ ఎయిమ్స్‌పై సైబర్ దాడి చైనా హ్యాకర్ల పనే

## కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ఉన్నతాధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్వర్ల హ్యాకింగ్ ఘటనలో సంచలన విషయం బయటకొచ్చింది. ఈ సైబర్ దాడి చైనా హ్యాకర్ల పనే అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారులు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. హ్యాక్ చేసిన డేటాను ఆసుపత్రి వర్గాలు తిరిగి పొందినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఎయిమ్స్ సర్వర్లపై సైబర్ దాడికి పాల్పడింది చైనీస్ హ్యాకర్లే. హ్యాకింగ్ చైనా నుంచే జరిగినట్లు విచారణలో తెలిసింది అని ఆ అధికారి చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ ఎయిమ్స్‌లో మొత్తం 100 సర్వర్లుండగా అందులో 40 భౌతికంగా, 60 వర్చువల్‌గా పనిచేస్తున్నాయి. ఇందులో ఐదు సర్వర్లలోకి హ్యాకర్లు చొరబడినట్లు ఆ అధికారి తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ సర్వర్లలోని లక్షలాది మంది రోగులు డేటాను విజయవంతంగా తిరిగి పొందినట్లు పేర్కొన్నారు. మరోవైపు దీనిపై ఎయిమ్స్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. సర్వర్లలో ఈ హాస్పిటల్ డేటా పునరుద్ధరిస్తున్నాం. ఆన్‌లైన్ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చే ముందు ఎయిమ్స్ నెట్‌వర్క్‌ను శానిటైజ్ చేస్తున్నాం. డేటా ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు మరికొంత సమయం పడుతుంది. అందువల్ల అప్పటివరకు ఆసుపత్రిలో అన్ని సేవలు మాన్యువల్‌గా జరుగుతాయి అని పేర్కొంది. ఎయిమ్స్‌లో సర్వర్లు మొరాయించినట్లు నవంబరు 23న తొలిసారి గుర్తించారు. ఆ తర్వాత హ్యాకింగ్ విషయం




వెలుగులోకి వచ్చింది. ఎయిమ్స్ నుంచి హ్యార్లు రూ.200 కోట్లు క్రిప్టోకరెన్సీ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి.

హ్యాక్ చేసిన సర్వర్లలో కోట్లాది మంది రోగుల సమాచారం నిక్షిప్తమై ఉంది. ఇందులో వివిఐపిలు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీల సమాచారం కూడా ఉంది. హ్యాకింగ్ గురించి తెలియగానే ఎయిమ్స్‌లో అన్ని సర్వర్లు, కంప్యూటర్లను యాంటీ వైరస్ సొల్యూషన్ ప్రక్రియ చేపట్టారు.

## సర్కారు కార్యాచరణతోనే దిగివచ్చిన ద్రవ్యోల్బణం

### పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్టానికి నవంబరునెలలో 5.85 శాతానికి దిగివచ్చింది. ఆహారం, ఇంధనం, తయారీ వస్తువులు ధరలు కొంతమేర నెమ్మదించడంతో ద్రవ్యోల్బణం తగ్గింది. గడచిన మేనెలనుంచి టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది. అక్టోబరునెలలో మాత్రం 8.39శాతంగా నిలిచింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ ప్రభుత్వం ద్రవ్యోల్బణం తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ద్రవ్యోల్బణం ప్రస్తుతం అదుపులోనే ఉందని ప్రధానిమోడీ ఆయన గ్రూపు మంత్రులు సమయానుకూలంగా జోక్యంచేసుకోవడం వల్లనే ఇపుడు ధరలు తగ్గి ఫలితాలు కనిపిస్తున్నాయని సీతారామన్ అన్నారు. 2022:23 సంవత్సరం బడ్జెట్‌లో గ్రాంట్లపై డిమాండ్‌కు సంబంధించి ప్రశ్నలపై ఆమె మాట్లాడుతూ ద్రవ్యోల్బణంపై వివరణ ఇచ్చారు. ఆహార ఉత్పత్తులు నవంబరునెలలో 1.97శాతం ఉంటే అంతకుముందునెలలో 8.33శాతంగా ఉన్నాయి. కూరగాయలుధరలు మైనస్ 20.08శాతం ఉంటే అక్టోబరులో 17.61శాతంగా ఉందని మంత్రి వివరించారు. ఇక ఇంధనం, విద్యుత్‌రంగాలపరంగాచూస్తే ద్రవోనయల్బణం 17.35శాతంగా ఉంది. తయారీ రంగ ఉత్పత్తులపరంగా 3.59శాతంగా ఉందని మంత్రి పార్లమెంటులో వివరించారు. రిజర్వుబ్యాంకు అంచనాలు ఆరుశాతంగా ఉన్నాయి. అందుకు అనుగుణంగానే టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం నిలిచిందని ఆమె చెప్పారు.

## ఉదయనిధికి కేబినెట్‌లో స్థానం

### పదిమంది మంత్రుల పోర్టుఫోలియోలు మార్చిన స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 14:** అధికారపార్టీ డిఎంకె యువజనవిభాగం కార్యదర్శి ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్‌ను ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఎట్టకేలకు వారసునికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి బుధవారం ఉదయనిధి స్టాలిన్‌చేత ప్రమాణస్వీకారంచేయించారు. ఆయనకు యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధిశాఖను కేటాయించారు. తన కృషి, శ్రమద్వారానే కుటుంబ రాజకీయాలు అన్న పదానికి అర్థంచెపుతానని ఉదయనిధి పేర్కొన్నారు. ఈసందర్భంగానే ముఖ్యమంత్రి స్టాలిన్ పది మంది మంత్రుల శాఖలను ప్రక్షాళన చేసారు. అంతేకాకుండా తాను స్వయంగా నిర్వహిస్తున్న ప్రత్యేకపథకాల అమలు పోర్టుఫోలియోను కూడా ఉదయనిధికి అప్పగించారు. సీనియర్ మంత్రులు దురైమురుగన్, కెఎన్ నెహ్రూ, ఉదయనిధి లాంఛనంగా సచివాలయంలో బాధ్యతలుస్వీకరించారు. ఇతర అందరు మంత్రులు అన్బిల్ మహేష్, ఇవివేలు, వి సెంథిల్ బాలాజీ ఇతర టాప్ అధికారులు రాజ్‌భవన్‌లోప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టాలిన్‌కు మంత్రిపదవి అప్పగించడంపై ప్రతిపక్ష ఎఐఎడిఎంకె కుటుంబపాలన మొదలయిందని, అందువల్లనే ఈ కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించింది. అసంతృప్తిగా ఉన్న సీనియర్‌మంత్రి ఐ పెరియసామికి సహకారశాఖతోపాటు గ్రామీణాభివృద్ధి, పంచాయితీశాఖను కూడా కేటాయించారు. శివ వి మెయ్యనాథన్‌కు పర్యావరణ వాతావరణ మార్పులుశాఖను కేటాయించారు. గ్రామీణాభివృద్ధిమంత్రి కెఆర్ పెరియకరుప్పన్ సహకార మంత్రిగాను, అటవీ మంత్రి కె.రామచంద్రన్‌ను పర్యాటక మంత్రిగాను నియ మించారు. దేవాదాయ మంత్రి పికె శేఖర్‌బాబు సిఎండిఎ శాఖను కూడా నిర్వహిస్తారు. మాథివెంతాన్ ఇప్పటివరకూ పర్యాటకశాఖను నిర్వహించగా కొత్త అటవీశాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలుస్వీకరించిన తర్వాత సినిమాల్లో నటించనని ఉదయనిధి ప్రకటించారు.





బియ్యాన్ని పరిశీలిస్తున్న యంపిడిఓ లక్ష్మణ్

# మధ్యాహ్న భోజనం తిని 14 మంది విద్యార్థులకు అస్వస్థత

పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని తల్లిదండ్రుల ఆందోళన

తీరుమారకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్న యంపిడిఓ

**పెద్దేముల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుచేస్తున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఆయా పాఠశాలల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో 481 మంది విద్యార్థులు, 18 మంది ఉపాధ్యాయులు, 6గురు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఉన్నారు. అయితే మంగళవారం మధ్యాహ్నా భోజనం తిన్న తరువాత రెగొండి, రుక్మాపూర్, మంబాపూర్ గ్రామాలకు చెందిన 14 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలపగా ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు. గతంలో కూడా రెండు, మూడు పర్యాయాలు ఇలానే జరిగిందని, పలుమార్లు విన్నవించిన తమను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. విషయాన్ని తెలుసుకున్న యంపిడిఓ లక్ష్మణ్ బుధవారం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. బియ్యంలో పురుగులు ఉన్న అలాగే వండుతున్నారని, ఉడికీ ఉడకని అన్నంతోపాటు నీళ్ళచారు, కుళాయిలకు తాగు నీటిని అం దిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. టాయిలెట్స్ లో నీటి సరఫరా లేక కంపు కొడుతున్నాయని ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని, లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. టాయిలెట్స్ కు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో పరిశుభ్రత లేకపోవడంతో అసంతృప్తిని వ్యక్తంచేస్తూ పంచాయితీ కార్యదర్శితో శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని సంజాయిషీ అడిగారు. ఈ కార్యక్రమంలో యంపిఓ సుష్మ, ఉపాధి హామీ ఏపిఓ లక్ష్మీ, సర్పంచ్ ఆర్.శ్రావణ్, హెచ్ఎం రాములు, ఎస్ఎంసి చైర్మెన్ మర్పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎంల నుంచి నగదు కాజేస్తూ బ్యాంకులకు టోకరా

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ముగ్గురు కేడీలు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఇప్పటి వరకు ఏటీఎంలను దోచుకునే దొంగల గురించే విన్నాం, చూశాం. దీనికి భిన్నంగా ఏటీఎం నుంచి తమ ఏటీఎం కార్డుల ద్వారా నగదు తీసుకుంటూ, అదే సమయంలో ఏటీఎం యంత్రాలను తాత్కాలికంగా పనిచేయకుండా చేస్తూ అమాయకులుగా నటిస్తూ బ్యాంకులకు టోకరా వే స్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా జంట నగరాలు, శివార్లలో నాలుగు నెలలుగా పలుచోట్ల ఈ తరహా నేరాలకు పాల్పడ్డారు. దీనిపై యాక్సిస్, ఎస్‌బిఐ బ్యాంకుల నుంచి అందిన ఫిర్యాదులపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా వ్యూహం ప్రకారం ముగ్గురు నేరగాళ్లను కటకటాల్లో నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 18 వేల రూపాయల నగదుతో పాటు, కొన్ని బంగారు గాజులను, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రంసింగ్ మాన్ దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని మారేడ్‌పల్లి, బోయిన్ పల్లి, శివార్లలోని శమీర్ పేట్, పేట్ బషీరాబాద్, అల్వాల్ పరిధుల్లో ఏటీఎం నుంచి కొందరు వ్యక్తులు నగదు డ్రా చేసినట్లుగా బ్యాంకు రికార్డుల్లో వున్నా, అదే సమయంలో వారు తమకు నగదు అందలేదని చెబుతుండడంతో ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకుల అధికారులకు వరుసగా ఫిర్యాదులు అందాయి. దీనిపై బ్యాంకు అధికారులు అంతర్గతంగా విచారించగా ఏటీఎంలోని యంత్రాల ద్వారా నగదు వెళ్లినట్లు మొదట రికార్డు అవుతున్నా ఆ తరువాత నగదు వెళ్లకుండా యంత్రంలో లోపం ఏర్పడినట్లు మరోసారి రికార్డు అయినట్లుగా వుంది. దీనిపై అనుమానం వచ్చిన ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ గోల్‌మాల్‌పై విచారించేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీ సులు రంగంలో దిగగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. శివార్లలోని చందానగర్‌కు చెందిన సయ్యద్ ఉర్ రహమాన్ (34) అనే అరబిక్ టీచర్ (ఇతని స్వస్థలం యుపి కాగా కొన్నేళ్ళ క్రితం ముంబాయికి వలసవెళ్లి కొంతకాలంగా చందానగర్‌లో వుంటున్నాడు)తో పాటు శివార్లలోని జవహర్ నగర్‌కు చెందిన మహమ్మద్ సాను అలి యాస్ సుల్తాన్ (21), అదే ప్రాంతంలోని షేక్ మహబూబ్ అలియాస్ మౌలానా (29)లు ఒక ముఠాగా ఏర్పడి ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు తేలింది. ఈ ముగ్గురు మొదట పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఇందులో 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు వుండేలా చూస్తున్నారు. అనంతరం ఈ నగదును ఏటీఎం కార్డుల ద్వారా పాతకాలం ఏటీఎం యంత్రాల నుంచి కాజేస్తూ ఇదే సమయంలో నగదు బయటకు వచ్చే సమయంలో ఏటీఎం యంత్రాలను కొన్ని క్షణాల పాటు స్తంభింప చేస్తున్నారు. దీంతో ఏటీఎం యంత్రాల నుంచి నగదు బయటకు వచ్చినా ఎర్రర్ కారణంగా వీరి ఖాతాల నుంచి డబ్బులు వచ్చినట్లు రికార్డు అవడం లేదు. ఈ కేటు గాళ్లు ఏటీఎం యంత్రాలలో మోసాలకు పాల్పడిన ప్రతిసారి బ్యాంకు అధికారులకు ఫోన్లు చేస్తూ తమ లావాదేవీలు ఎర్రర్ కారణంగా స్తంభించిపోయాయని, అయితే తమ ఖా తాల నుంచి నగదు వచ్చినట్లుగా కనిపిస్తుందని, వీటిని వెంటనే సర్దుబాటు చేయాలని కోరుతుంటారు. కొన్నిసార్లు ఏటీఎం యంత్రాలలో ఈ తరహా సమస్యలు తలెత్తుతుండడం తో ఇది నిజమని నమ్ముతున్న బ్యాంకు అధికారులు ఈ ముగ్గురు మోసగాళ్లు చెప్పినట్లుగా లక్షలాది రూపాయలు వారి ఖాతాల్లో జమచేశారు. దీని తరువాత ఈ నగ దును కూడా కేటుగాళ్లు కాజేస్తున్నారు. ఈ తరహా ఘటనలు వరుసగా జరగడంతో దీనిపై అనుమానం వచ్చిన యాక్సిస్, ఎస్‌బిఐ అధికారుల ఫిర్యాదుతో రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మొత్తం వ్యవహారాన్ని రట్టు చేశారు. ఈ ముఠా కదలికలపై నిఘా వుంచిన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలో పోలీసు బృందం పక్కా వ్యూహాన్ని అమలుపరిచి బుధవారం ఉదయం ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 18 వేల రూపాయల నగదుతో పా టు, కొన్ని బంగారు గాజులను, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా ఈ ముఠా గడచిన నాలుగు నెలలుగా హైదరాబాద్‌లో 80 వేల రూపాయల వరకు కాజేసిందని తేలింది. అంతకు ముందు మహారాష్ట్రలోని ఏడు లక్షల రూపాయలకు పైగా కాజేసింది. ఇలా కాజేసిన నగదుతో పొలాలు, నగలను కొనడంతో పాటు సహచరులకు కొంత డబ్బులు ఇచ్చినట్లు తేలింది. అంతకు ముందు ఈ ముఠాపై ముంబాయిలో 13 చోట్ల ఈ తరహా నేరాలకు పాల్పడి 15 నుంచి 20 లక్షల రూపాయల వరకు నగదును కాజేసిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై విచారణ సాగుతోంది. ఈ ముఠాను పట్టు కున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ అభినందించారు. ఈ సమావేశంలో సిసిఎస్ జాయింట్ సిపిడాక్టర్ గజారావు భూపాల్, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



నేరగాళ్ల నుంచి జప్తు చేసిన వస్తువులను మీడియాకు చూపుతున్న నగర అదనపు కొత్వాల్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులున్నారు.

# స్పష్టతరాని ఎంఎంవిఐ పోస్టుల భర్తీ

రవాణా శాఖ అధికారుల ఉదాశీనత

మహిళా అభ్యర్థుల డ్రైవింగ్ లైసెన్స్ పై వీడని సందిగ్ధం

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణరవాణా శాఖలోని అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎఎంవిఐ) పోస్టుల భర్తీపై ఇంకా స్పష్టత రాలేదు. రవాణాశాఖ అధికారుల్లో కదలిక లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా రవాణా శాఖలో 113 అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు 5 నెలల క్రితం ఉద్యోగ ప్రకటన విడుదల చేసింది. వీటిలో 41 పోస్టులను మహిళలకు కేటాయించారు. మహిళలకు హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు ఉండాలనే నిబంధనను ముందుగా చెప్పకపోవడం వివాదాస్పదమైంది. హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు విషయంలో మహిళా అభ్యర్థుల నుండి వ్యతిరేక రావడంతో సెప్టెంబర్ నెలలో ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేశారు. 2015 సంవత్సరంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఈ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ నిబంధన లేదు. అప్పట్లో మహిళా అభ్యర్థులు లైట్ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టంగా పేర్కొంది. దీంతో పాటు, సర్వీసులో చేరి రెండేళ్లలోగా హెవీ మోటారు వాహన లైసెన్సు సాధించాలనే నిబంధన పెట్టింది. అయితే ఈ సారి మాత్రం నేరుగా హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు అడగటం ఏమిటని మహిళా అభ్యర్థులు రవాణా శాఖ కమిషనర్‌ను నిలదీశారు. దీంతో మహిళా అభ్యర్థుల సందేహాలపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోరినప్పటికీ ఇంత వరకూ రవాణా శాఖ అధికారుల్లో కదలిక లేకపోవడంతో మహిళాఅభ్యర్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క నాలుగేళ్ల నుండి ఈ అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల కోసం మెకానికల్ ఇంజినీరు తదితర ఉద్యోగార్థులు ఎదురు చూస్తున్నారు. రవాణా శాఖ అధికారులు చేస్తున్న కాలయాపనతో కొందరికి గరిష్ట వయోపరిమితి దాటిపోతోందని ఆందోళన చెందుతున్నారు. గతనాలుగు నెలలుగా రవాణా శాఖ అధికారులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





బుధవారం ఢిల్లీలో జరిగిన ధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య సిపిఐ నేత రాజా, గుజ్జకృష్ణ, ఆళ్ల రామకృష్ణ తదితరులు

# కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి

పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టుకపోతే దేశవ్యాప్తంగా తిరుగుబాటు

జంతర్ మంతర్ వద్ద ధర్నాలో ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసివ్యతిరేఖ వైఖరి మార్చుకుని పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ బిసిసంక్షేమసంఘం జాతీయ నాయకులు గుజ్జకృష్ణ, ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి అనంతరం జంతర్‌మంతర్‌వద్ద ధర్నా నిర్వహించారు. ఈధర్నాలకు ఎంపి. ఆఆర్‌కృష్ణయ్య, సిపిఐనేత రాజాలు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకోకపోతే దేశంలో తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. దేశంలోని 75కోట్లమంది బిసిలకు ఇంతవరకు ప్రజాస్వామ్య వాటా లభించలేదని బిసిలను బిచ్చగాళ్లను చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేవరకు బిసి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తామన్నారు. సిపిఐ నేత రాజా మాట్లాడుతూ బిసిలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం లభిస్తుందన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. బిసిలందరూ రాజకీయాలకు అతీతంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈధర్నాలో జాతీయ కన్వీనర్ గుజజకృష్ణ, ఆళ్ల రామకృష్ణ, లాల్‌కృష్ణ,నీల వెంకటేష్, భూపేష్‌సాగర్, వరప్రసాద్, సి.రాజేందర్, అనంతయ్య, వేముల రామకృష్ణ, లక్ష్మీ నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరి క్షేత్రంలో చాపర్‌కు పూజలు

**యాదగిరిగుట్ట డిసెంబరు 14 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం చాపర్‌కు పూజలు నిర్వహించడంతో ప్రత్యేకత సంతరించుకుంది. ప్రయివేట్ సంస్థలకు చెందిన ప్రయివేట్ చాపర్‌కు యాదగిరిగుట్ట క్షేత్రంలోని పెద్దగుట్టపైగల హెలిపాడ్ వద్ద ప్రత్యేక వాహన పూజ నిర్వహించారు. ఈ పూజలో బోయినపల్లి శ్రీనివాసరావు, మహారాష్ట్ర మాజీ గవర్నర్, కేంద్రమాజీమంత్రి సిహెచ్.విద్యాసాగర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల ఫైల్ వెనక్కి సమగ్ర వివరాలు పంపాలన్న కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పంపించిన కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల జాబితాకు సంబంధించిన ఫైలును కేంద్రం వెనక్కి పంపించింది. సమగ్రంగా సమాచారంతో జాబితాను సమర్పించాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆ ఫైలును రాష్ట్ర ప్రభుత్వానికి తిప్పి పంపించింది. కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల జాబితాలో వివరాలు సక్రమంగా లేవని స్పష్టం చేసింది. కన్ఫర్డ్ ఐపీఎస్‌లు, ఐఏఎస్‌ల జాబితాకు సంబంధించి ఎంపిక విషయంలో సరైన పద్ధతి పాటించ లేదని అభ్యంతరం వ్యక్తం చేసింది. జాబితాలోని అధికారుల సర్వీసు, సీనియార్టీ, వారిపై ఉన్నటువంటి రిమార్కులు తదితర వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సమర్పించాలని ఆదేశించింది. నప్రధానంగా కన్ఫర్డ్ ఐపీఎస్‌ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పంపిన జాబితాలో కొన్ని కేసుల్లో ఉన్న వారి పేర్లను పంపించడంపై తప్పుపట్టినట్లు తెలియవచ్చింది. యూపీఎస్సీకి పంపిన జాబితాలో కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల అధికారులు ఏ సంవత్సరం నియామకం జరిగింది, ఏ ఏ హోదాల్లో ఎక్కడెక్కడ పనిచేశారు, వారి పదవీ బాధ్యతల్లో ఏ మేరకు సీనియార్టీ ఉంది, వారి సర్వీసు రికార్డుల్లో ఏమైనా ఆరోపణలు, కేసులు ఎదుర్కొన్నారా, విజిలెన్స్, ఏసీబీ, ఐటీ తదితర కేసులు ఎమైనా ఉన్నాయా వంటి వివరాల్లో కొన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పంపకపోవడాన్ని యూపీఎస్సీ సీరియస్‌గా తీసుకున్నటున సమాచారం.

# మైలార్‌దేవుపల్లిలో కలుషిత నీరుతాగి ఇరువురు మృతి

పరిశుభ్రమైన నీటినే సరఫరా చేశాం: జలమండలి అధికారులు

**హైదరాబాద్ (చార్మినార్) డిసెంబరు 14ప్రభాతవార్త :** కలుషిత జలాలు తాగి ఇద్దరు మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మొగల్స్ కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు మరో నలుగురు చిన్నారులు ఒక్కసారిగా అస్వస్థతకు గురియ్యారు. బిహార్‌కు చెందిన మహ్మద్ కైసర్ (28) లేబర్‌గా పని చేస్తూ తేనేను అమ్ముతూ భార్య, పిల్లలతో కలిసి మొగల్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. కాగా ఆఫ్రీన్ సుల్తానా భర్త ముగ్గురు పిల్లలతో కలిసి మొగల్స్ కాలనీలో ఉంటున్నది. కాగా ఆస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎండి ఖైసర్, ఆఫ్రీన్ సుల్తానాలు మృతి చెందగా, మరో నలుగురు చిన్నారులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. త్రాగు నీటి నల్లాల్లో సరఫరా అవుతున్న నీటిని తాగి ఎండి ఖైసర్, ఆఫ్రీన్ సుల్తానాలు చని పోయారని మృతుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా మైలార్‌దేవుపల్లిలో సరఫరా అయిన మంచి నీరు సురక్షితమైనదేనని, మంచి నీటి సరఫరాలో ఎలాంటి కలుషితం జరగలేదని, పరి శుభ్రమైన మంచినీటిని సరఫరా చేస్తున్నామని జలమండలి అధికారులు వెల్లడించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్ట పరిహారాన్ని చెల్లించాలని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. పుకార్లు వ్యాప్తి చేసిన వ్యక్తు లపై పోలీసు కేసు నమోదు చేయాలని జల మండలి అధికారులు యోచిస్తు న్నారు. ఈ విషయాన్ని మైలార్‌దేవుపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధును సంప్రదించగా పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.



చని పోయిన మహ్మాద్ కైసర్, ఆఫ్రీన్ సుల్తానా (ఫైల్)

# బిజెపి భరోసా యాత్రలో ఇరువర్గాల దాడులు

పార్టీ జిల్లా అధ్యక్షుడికి గాయాలు

**జహీరాబాద్/ఝరాసంగం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న బిజెపి భరోసా యాత్ర సందర్భంగా పార్టీలోని ఇరు వర్గాలు దాడులు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలో బుధవారం బిజెపి బరోసా యాత్రను నిర్వహించారు. ప్రజా గోస సభలో పార్టీకి చెందిన ఇరువర్గాల నాయకుల మధ్య పార్టీకి సంబంధించిన విషయమై మాటా మాటా పెరిగి దాడుల కాడికి చేరుకుంది. ఇరువర్గాల దాడిలో పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డిత సహా రాష్ట్ర నాయకులు జంగంగోపి, ఇటీవల పార్టీలో చేరిన చంతల్‌ఘట్ సుదీర్‌కుమార్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. గాయాలకు గురైన నాయకులను సంగారెడ్డి, జహీరాబాద్ ఆస్పత్రులకు తరలించారు. ఇరువర్గాలు ఝరాసంగం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాల వారిపై కేసులు నమోదు చేసినట్లు ఝరాసంగం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు.



బర్దీపూర్‌లో బిజెపి నాయకులు దాడులు చేసుకుంటున్న దృశ్యం

# ఇంధన పరిరక్షణలో రెడ్కోకు జాతీయ అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఇంధన పరిరక్షణ రంగంలో చేస్తున్న కృషికి గాను తెలంగాణ పునరుత్పాదక ఇంధన సంస్థ (రెడ్కో) జాతీయ అవార్డుకు ఎంపికైంది. 32వ జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఢీల్లీలో బుధవారం ఈ అవార్డును కేంద్ర మంత్రి రాజ్‌కుమార్‌సింగ్ చేతుల మీదుగా రెడ్కో ఛైర్మన్ సతీష్‌రెడ్డి అందుకున్నారు. దీన్ని పురష్కరించుకుని ఛైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాల వినియోగాన్ని తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్‌ను మున్సిపల్ చట్టంలో చేర్చామని తెలిపారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేలా భవన నిర్మాణ దశ నుండే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వ్యవసాయంలో నాసిరకం మోటార్ల స్థానంలో స్టార్ రేటెడ్ మోటార్ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బందిపోటు దొంగల ముఠా

● నగల వ్యాపారులే టార్గెట్‌గా స్కెచ్ ● రూ. 88లక్షల చోరీ సొత్తు, ఎనిమిది లక్షల రూపాయల నగదు జప్తు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** జంట నగరాలలోని వేరు వేరు ప్రాంతాలలో కొన్ని రోజుల వ్యవధిలో జరిగిన దారిదోపిడి ఘటనలపై మిస్టరీ వీడింది. ఈ నేరాలకు పాల్పడిన బందిపోటు దొంగలను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 88 లక్షల రూపాయల చోరీ సొత్తును జప్తు చే శారు. నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్ర తలు) విక్రం సింగ్ మాన్ దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని జహనూమా ప్రాంతానికి చెందిన సయ్యద్ సయ్యద్ హుస్సేన్ అలియాస్ లాంబా హుస్సేన్ (37) వృత్తిరీత్యా డ్రైవర్. అయితే ప్రవృత్తిరీత్యా ఓ బందిపోటు దొంగ. 15 ఏళ్లుగా నేరాలు చేయడమే అలవాటుగా మార్చుకున్న ఇతను అనేక మార్లు జైలుకు వెళ్లడంతో పాటు కొన్ని కేసుల్లో జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఒకసారి ఇతనిపై పిడి అమలం య్యింది. అయితే ఇతను రెండేళ్ల క్రితం జైలు నుంచి విడుదలై సొంతంగా ఒక బందిపోటు ముఠాను ఏర్పాటు చేసి జంట నగరాలలో దారిదోపిడీలకు పక్కాగా స్కె చ్‌వేసి అమలు చేయసాగాడు. నగరంలో నగల వ్యాపారాలు చేసే వారిని టార్గెట్ చేసి, వారి రాకపోకల సమయాలను తెలుసుకుని పక్కాగా స్కెచ్ వేసి దానిని అమలు చేయడంలో ఇతగాడు దిట్టగా పేరొందాడు. ఇతని ముఠాలో జహనూమాకు చెందిన షేక్ సలీం అలియాస్ జబా (32) (ఇతను మోటార్ సైకిల్ రైడర్‌గా వుంటాడు), మ రో అనుచరుడు అహదుద్దీన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు), అత్తాపూర్‌లోని పాండు రంగా నగర్‌కు చెందిన అవారు బాలకృష్ణ అలియాస్ కిషన్, ఊరఫ్ హాజం (45) (ఇ తను కూడా ముఠాలో కీలక వ్యక్తి. వ్యూహం అమలు చేయడం, చోరీ సొత్తును విక్రయించడం ఇతను చేస్తుంటాడు), పాతబస్తీలోని లాల్‌దర్వాజకు చెందిన సయ్యద్ ముబషిర్ హుస్సేన్ అలియాస్ ముజ్జు (30) (ఇతను నేరాలు అమలు చేయడంలో సహకరించే వాడు. నేరాల తరువాత సలీంకు ఆశ్రయం ఇచ్చేవాడు), నవాబ్ సాబ్‌కుంటకు చెందిన మహమ్మద్ గౌస్ పాషా అలియాస్ గౌస్ (34) ( ఇతను లాంబా హుస్సేన్‌కు సహాయం అందించడంతో పాటు అతని డ్రైవర్‌గా వుంటాడు.). ఈ ముఠాలోని లాంబా హుస్సేన్, షేక్ సలీం, మహమ్మద్ అహదుద్దీన్ గత అక్టోబర్ మూడవ తేదీన మహేంద్రహిల్స్‌లో ఒక సంస్థ నుంచి ఓ నగల వ్యాపారి పెద్ద మొత్తంలో వెండి నగలను కొనుగోలు చేసి బషీర్‌బాగ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై బైక్‌పై వెళుతుండగా దాడిచేసి అతని వద్ద నుంచి వెండి నగలను దోచుకుంది. దీని తరువాత గత నెల 22వ తేదీన జూబ్లీహిల్స్‌లో బైక్‌పై వెళుతున్న మరో వ్యక్తిపై ఇదే ముఠా దాడిచేసి అతని వద్ద వున్న బ్యాగ్‌ను దోచుకుంది. అయితే అందులో కేవ లం తాళాలు మాత్రమే వుండడంతో దొంగలు నిరాశచెందారు. దీని తరువాత గత నెల 24వ తేదీన హిమాయత్‌నగర్‌లో మోటార్ సైకిలిస్టు జితేందర్ శర్మపై దాడిచేసిన ఈ ముఠా సభ్యులు అతని కళ్లలో కారం చల్లి బ్యాగును లాక్కుని పారిపోయారు. ఈ ఘటనలో వజ్రాల నగలతో పాటు ఇంకొన్ని నగలువున్నాయి. దీని తరువాత ఈ నెలఐదవ తేదీన రాంగోపాల్‌పేట్ పరిధిలో పవన్ కుమార్ అనే నగలవ్యాపారి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా అతని కళ్లలో కారం చల్లి చేతిలో వున్న నగల సంచిని లాక్కుని పారిపోయింది.

కాగా వరుసగా కొన్ని రోజుల వ్యవధిలో నగరంలో జరిగిన దారిదోపిడీలు సంచలనం రేప డంతో దీనిపై నిఘా వుంచిన సెంట్రల్, నార్త్ జోన్ల టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు ఈ నేరాలకు పాల్పడుతున్నది లాంబా హుస్సేన్ ముఠాగా గుర్తించాయి. ఈ ముఠాలోని అహదుద్దీన్ మినహా మిగతా ఐదుగురిని బుధవారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నేరాలకు పాల్పడే సమయంలో వాడిన ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక కత్తి, మరో కట్టర్, కారం పొడి ప్యాకెట్ ఐదు ఘటనల్లో దోపిడికి గురైన 88 లక్షల రూపాయల చోరీసొత్తును, ఎనిమిది లక్షల రూపా యల నగదును జప్తు చేశారు. ఇదే సమయంలో వీ రిపై గతంలో వున్న రెండు కేసులకు సంబంధించిన వారంట్లను అ మలు చేశారు. బందిపోటు దొంగల ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ అభినందించారు. ఈ సమావేశంలో సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజారావు భూపాల్, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం బందిపోటు దొంగల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్. చిత్రంలో టా స్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులున్నారు.

# వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందకుండా కెసిఆర్ ప్రభుత్వం కుట్ర

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ చారిత్రక, వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందకుండా కెసిఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ధ్వజమెత్తారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తానికి సేవలం దించిన చారిత్రాత్మక పాత కలెక్టరేట్ భవనాన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరుతో కూల్చాలి అనుకోవడం తీవ్ర విచారణకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాత కలెక్టర్ భవనం స్వల్ప మరమత్తులతో విభజిత చిన్న జిల్లాకు ఉపయోపడే రీతీలోనే ఉన్న కేవలం కల్వకుంట్ల కుటుంబ పరిపాలన మాత్రమే భవిష్యత్తు తరాలకు గుర్తుండేలా కెసిఆర్ నిర్ణయాలు తీసుకోవడాన్ని డికె అరుణ ఖండించారు. నూతన కలెక్టర్ భవనాన్ని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చుకుని పాత కలెక్టర్ భవనం లోకి యధావిధిగా కార్యకలాపాలు కొనసాగించాలని డికె అరుణ డిమాండ్ చేశారు. చారిత్రక, వారసత్వ, పురావస్తు చరిత్ర గల తెలంగా నేతల గొప్పతనాన్ని సూచించే నిర్మాణాలను తెలంగాణ ప్రభుత్వం గౌరవించి వాటిని భవిష్యత్తు తరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని కానీ, రాజకీయ కుట్రు, కుతంత్రాలతో తుగ్లక్ పరిపాలన చేస్తే చైతన్యంగల తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని కెసిఆర్ గుర్తుంచుకోవాలని డికె అరుణ హెచ్చరించారు.



# మెడికల్ కాలేజి ఇస్తామంటే స్పందనే లేదు..



- తెలంగాణలో ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రధాని కృషి
- రూ.1028కోట్లతో బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు
- రూ.1032 కోట్లతో సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో కొత్త ఓపిడి బ్లాక్ నిర్మాణం
- రూ.240కోట్లతో ఆదిలాబాద్, వరంగల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రులలో నూతన బ్లాకులు
- పిఎం కేర్స్ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 50 ఆక్సిజన్ ప్లాంట్లు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** గడిచిన ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో దేశంలో ఆరోగ్య సంరక్షణ కోసం నరేంద్రమోడి ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. సామాన్య ప్రజలకు సైతం అతి తక్కువ ధరలతో అత్యాధునిక వైద్య సదుపాయాలను అందించాలని సంకల్పించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కలలను సాకారం చేసేలా ఆరోగ్య రంగానికి సంబంధించిన అన్ని విభాగాలలో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. అందులో భాగంగానే రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచ అందుబాటులో ధరలలో మందులు, వ్యాక్సిన్లు, వైద్య విద్య, ఆయుష్, యోగా, పరిశుభ్రమైన వాతావరణం అనే ఆరు అంశాలలో ప్రగతిని సాధించడమే లక్ష్యంగా నరేంద్రమోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రధానంగా ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం బడ్జెట్‌ను కూడా గణనీయంగా పెంచడం జరిగింది. దీర్ఘకాలిక లక్ష్యంతో చేపట్టిన పిఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి దాదాపు రూ.64,180కోట్ల అంచనా వ్యయంతో దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 1.5లక్షల హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో 2014 నాటికి 387 ఉన్న మెడికల్ కళాశాలల సంఖ్యను 2022 నాటికి 606కు పెంచడం జరిగింది. 2014 నాటికి ఏడుగా ఉన్న ఎయిమ్స్ సంఖ్యను 2022 నాటికి 22కు పెంచడం జరిగిందన్నారు. 2014 నాటికి ఏడుగా ఉన్న ఎయిమ్స్ సంఖ్యను 2022 నాటికి 22కు పెంచడం జరిగిందన్నారు. 2024-25 నాటికి మరో తొమ్మిది ఎయిమ్స్ అందుబాటులోకి రానున్నాయి. దేశంలో 2014 నాటికి 51,348 ఎంబిబిఎస్ సీట్లు ఉండగా 2021 నాటికి 79.6శాతం పెరుగుదలతో 92.222కు మెడికల్ పిజి సీట్లు 2014లో 31.185కు ఉండగా, 2021 నాటికి 80.7 పెరుగుదలతో 56,374కు మెడికల్ సీట్లు 2014లో 82,500 ఉండగా,2021 నాటికి 80శాతం పెరుగుదలతో 1, 48,596కు పెంచటం జరిగింది. దేశ వ్యాప్తంగా ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో చర్యలను నరేంద్రమోడి ప్రభుత్వం చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.1028కోట్లతో హైదరాబాద్ సమీపంలో బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.800కోట్లతో వివిధ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. గతంలో ఉన్న నిర్మాణాలను 720 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అనుగుణంగా చేపట్టడం జరిగింది. 30 పడకల ఆయుష్ హాస్పిటల్, ఎంబిబిఎస్, నర్సింగ్ విద్యార్థులకు అకడమిక్ బ్లాక్, హాస్టల్స్ సిబ్బందికి క్వార్టర్స్, 650 మంది కూర్చునేలా ఆడిటోరియం, సమావేశ మందిర నిర్మాణం, ఓపిడి బ్లాక్ వంటి అనేక నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ప్రస్తుతం విద్యార్థులకు తరగతులతో పాటు ప్రజలకు ఓపిడి సేవలను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసి ఆసుపత్రిలో కొత్త ఓపిడి బ్లాక్ నిర్మాణం, అధునాతన వైద్య సదుపాయాలు కల్పన కోసం రూ.1032 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీలకు ఒక్కోదానికి రూ.120కోట్ల చొప్పునమొత్తం రూ.240 కోట్లు ఖర్చు చేసి నూతన బ్లాకుల నిర్మాణాలను చేపట్టి, అధునాతన వైద్య సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 150 నుంచి 250 అదనపు పడకలు, ఎనిమిది నుంచి 10సూపర్ స్పెషాలిటీ విభాలు, 15 అదనపు పీజీసీట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.902 కోట్లతో ఆయుష్మాన్ భారత్ పథకం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4549 హెల్త్, వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 418 ఆయుష్, 3035 ఎస్‌ఎచ్‌సిలు 636 పిహెచ్‌సిలు, 230 యుపిహెచ్‌సిలు, 230 యుహెచ్‌సిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.30కోట్ల నిధులతో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ సదరన్ రీజియన్ ప్రాంతీయ కేంద్ర ఏర్పాటు చేయనున్నారు. పిఎం కేర్ కింద 50 ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటుచేసినట్లు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రూ.3744కోట్ల వ్యయంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 31.2లక్షల మరుగుదొడ్లను నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపమని లేఖరాసి, దరఖాస్తు ఫారాలు పంపించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నుంచి సరైన స్పందనలేదన్నారు.



## కాంగోలో వరదలు100 మందికిపైగామృతి

**కిన్షాసా, డిసెంబరు 14:** కాంగోరాజధాని కిన్షాసాలో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం కారణంగా సుమారు వందమందికిపైగా ప్రజలు జనిపోయారు. డజన్లకొద్దీ మరికొందరు గాయపడినట్లు కాంగోప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని జీన్ మిఛెల్ సామా లుకోండే మాట్లాడుతూ అధికారులు ఇప్పటికీ సహాయకార్యక్రమాల్లో నిమగ్నం అయ్యారని,మరికొందరి మృతదేహాలను గుర్తించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. జరిగిన నష్టం అంచనా వేస్తున్నామని, ప్రస్తుతం పౌరులు ఎంతమంది చనిపోయారన్నదానిపై లెక్కలు తీస్తున్నట్లు తెలిపారు. రాజధాని కిన్‌షాసా నగరం పరిసరాల్లో 24 హ్యామ్లెట్లలో 12 మిలి యన్ల జనాభా నివసిస్తున్నారని, వీరంతా వరదలకు లోనయినట్లు తెలిపారు. ప్రజలు చనిపోగా ఇళ్ల వరదలకు దెబ్బతిన్నాయని, కొన్ని ఇళ్ల మునిగి పోయాయయని, రోడ్లు ధ్వంసం అయినట్లు ప్రభుత్వం అంచనావేసింది. ఎన్‌గాలియేమా ప్రాంతంలో మూడు డజన్లమందికిపైగా చనిపోయినట్లు తేలింది. ఆప్రాంత మేయర్ ఆలిదార్ త్షిబాండా మాట్లాడుతూ సమీపంలోని మరోపట్టణంలో ఒకేకుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోయి నట్లు తెలిపారు. ఇదొక ప్రకృతి ఉపద్రవమని కొన్ని కుటుంబాల్లో అందరినీ పోగొట్టుకున్నవారు కూడా ఉన్నట్లు వరదబాధితులు చెపుతున్నారు. గడచిన రెండురోజులుగా భారీ వర్షాలుకాంగోను అతలాకుతలంచేస్తున్నట్లు తెలిపారు. 2019లో కూడా భూమి చరియలు విరిగిపడి కనీసం 32 మంది రాజధాని నగరంలోనే చనిపోయారు.




## హైదరాబాద్‌లో 17 నుండి ఎస్‌బిఐ ప్రాపర్టీ షో

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** బిల్డర్లు, ప్రజల నుండి డిమాండ్ వచ్చిన మీదట ఈ నెల 17 నుండి 18వ తేదీ వరకూ హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎస్‌బిఐ ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. బుధవారం ఒక ప్రకటనలో ఈ మెగా ప్రాపర్టీ షోలో హైదరాబాద్‌లోని 70 మందికి పైగా పెద్ద బిల్డర్లు పాల్గొంటున్నారని చెప్పింది. తద్వారా హైదరాబాద్ నివాసితులకు వారి కలల ఇంటిని నిర్మించమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాపర్టీ షోలో బుక్ చేసుకునే వారికి ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేటులో రాయితీలపై కూడా మినహాయింపును అందిస్తున్నట్లు పేర్కొంది. కాగా గృహ రుణ వ్యాపారంలో ఎస్‌బిఐ దేశ వ్యాప్తంగా 6 ట్రిలియన్ మార్క్‌ను దాటిందని ఆ ప్రకటనలో తెలిపింది. హైదరాబద్ సర్కిల్ పరిధిలో ఏడాది కాలంలో 8,700 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొంది. 50 వేల కోట్ల కంటే ఎక్కువ గృహ రుణ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉన్నట్లు చెప్పింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో 21,714 గృహ రుణాలు, 12 వేల కోట్ల రూపాయల టాప్ అప్ రుణాలను మంజూరు చేసిందని పేర్కొంది. బిల్డర్ ఫైనాన్స్ విషయంలో 580 కోట్ల రూపాయలు, పైప్‌లైన్‌లో 220 కోట్ల రూపాయలు, 600 కోట్ల రూపాయల మేర ప్రతిపాదనలు పంపిణీ చేయబడ్డాయని తెలిపింది. బిల్డర్ టైప్ కింద 403 ప్రాజెక్టులను కలిగి ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 142 బిల్డర్ టై అప్‌లు ఆమోదించబడ్డాయని చెప్పింది. బ్రాంచ్‌కు వెళ్లకుండానే యోనో యాప్‌లో టాప్ అప్ లోన్ పొందచ్చని వెల్లడించింది. పిఎంఎవై కింద దాదాపు 16 వేల రుణాలను మంజూరు చేసినట్లు ఎస్‌బిఐ ప్రకటనలో తెలిపింది.

## వైఎస్ షర్మిల బయటకు వెళ్లకుండా ఆంక్షలు విధించవద్దు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** హైకోర్టు అనుమతిచ్చినా పాదయాత్రకు వెళ్లకుండా బ్యారికేడ్లు వేసి అడ్డుకుంటున్నారని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం... షర్మిల బయటకు వెళ్లకుండా ఆంక్షలు విధించవద్దని,ఆమె ఇంటి వద్ద ఉన్న బ్యారికేడ్లను వెంటనే తొలిగించాలని పోలీసులను ఆదేశించింది. అయితే అనుమతి లేకుండా షర్మిల. ప్రగతి భవన్,రాజ్‌భవన్‌కు వెళ్లారని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బయటికి వెళ్లి శాంతిభద్రతల సమస్య సృష్టించారని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ధర్మాసనం సూచించింది.

**వచ్చే ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన షర్మిల**

పాలేరు నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తునట్లు షర్మిల ప్రకటించారు. పాలేరు పార్టీ కార్యాలయానికి ఈనెల 16న భూమి పూజ జరుగుతుందని వెల్లడించారు. అదేరోజు పార్టీ విధివిధానాలను ప్రకటిస్తానని తెలిపారు. తనను అడ్డుకుంటున్న పోలీసులపై ప్రైవేటుకేసుపెడతానని ఆమె హెచ్చరించారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గేను కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14: కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారంనాడు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితిని కోమటిరెడ్డి పార్టీ చీఫ్ ఖర్గేకు వివరించారు. ఇటీవల ప్రకటించిన పీసీసీ కమిటీల్లో పలువురు సీనియర్ల పేర్లు లేకపోవడాన్ని ఖర్గే వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానం అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఈ సందర్భంగా కోమటిరెడ్డితో ఖర్గే చెప్పినట్లు సమాచారం. తెలంగాణ పీసీసీ కమిటీల విషయంలో గత కొన్ని రోజులుగా పార్టీ సీనియర్లలో నిరసన గళాలు వినిపిస్తున్నాయి. కొండా సురేఖ,దామోదర రాజనర్సింహ, బెల్లయ్య నాయక్ తదితరులు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

## ట్విట్టర్‌లో ఇక టిఆర్ఎస్ కనిపించదు

### తాజాగా ట్విట్టర్ హ్యాండిల్ పేరు మార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** తెలంగాణ సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆశయంతో బిఆర్ఎస్ పార్టీని ప్రకటించారు. ఇప్పటి వరకు ఉన్న టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ పేరు తెరమరుగు కాగా, సోషల్ మీడియాలోనూ బిఆర్ఎస్ పార్టీగానే దర్శనమివ్వనుంది. ఈ మేరకు ఓ ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ(బిఆర్ఎస్) జాతీయ పార్టీగా మారిందని, ఈ సందర్భంగా ఎట్‌దిరేట్ ఆఫ్ టిఆర్ఎస్‌పార్టీఆన్‌లైన్‌గా ఉన్న ట్విట్టర్ హ్యాండిల్ పేరును ఎట్‌దిరేట్‌ఆఫ్‌బిఆర్ఎస్ పార్టీగా మార్చినట్లు వెల్లడించింది. ట్విట్టర్‌లో ఇక టిఆర్ఎస్ కనిపించదని,ఈ మార్పును బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు గమనించాలని పేర్కొంది.

### గంజాయి, డ్రగ్స్ జోలికెళ్లొద్దు: తెలుగుయువత తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించేలా జాబ్ క్యాలండర్‌కు బదులు, యువతను మత్తుపదార్థాలకు బానిసలుగా తయారుచేసిందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎ.రవినాయుడు విమర్శించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలంటూ బుధవారం తిరుపతి నగరంలో తెలుగుయువత, టి ఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పల్లికూడలి నుంచి అన్నమయ్య కూడలి మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ సాగింది.

## 28న రామప్ప,భద్రాచలంలో ప్రసాద్ పథకం ప్రారంభించనున్న రాష్ట్రపతి

### 26 నుంచి 30 వరకు శీతాకాల విడిది, రాష్ట్రపతి భవన్ షెడ్యూల్ ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్14:** తీర్థయాత్రల పునరుజ్జీవం,ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి (ప్రసాద్) పథకాన్ని వరంగల్‌లోని రామప్ప(రుద్రేశ్వర) ఆలయం,భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ప్రారంభించనున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా ఈనెల 26న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణకు రానున్నారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఈనెల 30 వరకు ద్రౌపది ముర్ము రాష్ట్రంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 26న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3-15 గంటలకు సికింద్రాబాద్‌లోని బొల్లారంలోని యుద్ధ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం వీరనారీలను సత్కరిస్తారు. రాత్రి 7.45 గంటలకు రాజ్‌భవన్‌లో విందు కార్యక్రమంలో పాల్గొంటారు. 27న ఉదయం 10-30 గంటలకు నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థలో విద్యార్థులు,ఫ్యాకల్టీతో సమావేశం. 27న మధ్యాహ్నం 3 గంటలకు నేషనల్ పోలీస్ అకాడమీలో అఖిల భారత పోలీస్ సేవల 74వ బ్యాచ్ ట్రైనీ అధికారులతో పాటు భూటాన్,నేపాల్, మాల్దీవులు తదితర దేశాల అధికారులతో సమావేశం. 28న ఉదయం 10-40 భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి ఆలయ సందర్శన, ప్రసాద్ పథకం ప్రారంభం, అనంతరం మిశ్రధాతు నిగం లిమిటెడ్(మిథాని)కి సంబంధించిన వైడ్ ప్లేట్ మిల్ ప్లాంట్ను వర్చువల్ పద్దతిలో ప్రారంభిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వరంగల్‌లోని రామప్ప ఆలయ సందర్శన,ప్రసాద్ ప్రాజెక్టు ప్రారంభిస్తారు. 29న ఉదయం 11 గంటలకు షేక్‌పేటలోని జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మహిళా కాలేజీ సందర్శన, విద్యార్థులు,ఫ్యాకల్టీతో సమావేశం, అదే రోజు సాయంత్రం 5 గంటలకు శంషాబాద్‌లోని శ్రీరామ్‌నగర్‌లో సమైక్యతా మూర్తి విగ్రహాన్ని సందర్శిస్తారు. 30న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లాలోని కాన శాంతి వనంలో శ్రీరామ చంద్ర మిషన్ అధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తర్వాత సాంస్కృతిక మంత్రిత్వశాఖ, శ్రీరామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న హర్ దిల్ ధ్యాన్, హర్ దిన్ ధ్యాన్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. 30న మధ్యాహ్నం ఒంటిగంటకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి విందు ఏర్పాటు చేస్తారు.

## మధ్యవర్తిత్వ కేంద్రం పేరు మార్పునకు పార్లమెంటు ఆమోదం

### ఇకపై భారత్ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా మార్పు



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో న్యూఢిల్లీ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం పేరును మార్చేందుకు ఆమోదించింది. ఈ కేంద్రాన్ని భారత్ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా మార్చేందుకుప్రవేశ పెట్టిన బిల్లును రాజ్యసభ ఆమోదించింది. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు బుధవారం సభలో ఈ బిల్లునుప్రవేశపెట్టగా చర్చల తర్వాత ఆమోదించారు. గత ఆగస్టులోనే లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది. ప్రత్యామ్నాయ వివాదాల పరిష్కారానికి ఈ మధ్యవర్తిత్వకేంద్రం ఎంతో మేలైనదని సభలో ఆనాడు చర్చలసందర్భంగా మంత్రి వెల్లడించారు. రిజిజు బుధవారం ఎగువసభలో ఈ బిల్లుపై మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వివాదాల్లో మధ్యవర్తిత్వ పరిష్కారానికి భారత్ ఒక గమ్యస్థానంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికీ భారత్ ఒక హబ్‌గా లేదని, చిన్న దేశాలు, నగరాలు ఇప్పటికే మధ్యవర్తిత్వానికి మేజర్ కేంద్రాలుగా కొనసాగుతున్నాయని మంత్రి గుర్తుచేసారు. భారత్‌ను మధ్యవర్తిత్వపరంగా హబ్‌గా మార్చేందుకే ఈ బిల్లుకు సవరణ తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం సింగపూర్, లండన్, హాంకాంగ్ వంటి కేంద్రాలను ఆశ్రయిస్తున్నారని, ఇకపై భారత్‌లోకూడా ఇలాంటి వివాదాలను ఈ కేంద్రం పరిష్కరిస్తుందని ఆయన అన్నారు. భారత్ రానురాను ఆరితకశక్తిగా మారుతోం దని, అంతేకాకుండా మధ్యవర్తిత్వ కేంద్రం పరంగా భారత్‌కూడా ఇపుడు ప్రపంచ బిజినెస్ సంతతిని మరింతగా ఆకర్షిస్తుందని చెప్పారు. ఢిల్లీపేరుతో రెండు మధ్యవర్తిత్వ కేంద్రాలుండటం సమంజసం కాదని అందువల్లనే ఈ కేంద్రానికి అంతర్జాతీయ కేంద్రంగా మార్చినట్లు కేంద్ర మంత్రి వివరించారు.

## కెసిఆర్‌కు అధికారం ఇస్తే వచ్చేది లిక్కర్ సర్కారే

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మరోసారి అధికారం ఇస్తే వచ్చేది కిసాన్ సర్కార్ కాదని లిక్కర్ సర్కార్ అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఢిల్లీలోని ఏఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏఐసిసి అధికార ప్రతినిధి పవర్ ఖేరా, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అన్న కెసిఆర్ నినాదానికి కౌంటర్‌గా అబ్ కీ బార్ లిక్కర్ సర్కార్ అంటూ రేవంత్ ఎద్దేవా చేశారు. ఎందుకంటే కెసిఆర్‌కు అత్యంత ఇష్టమైన విషయాల్లో మద్యం ఒకటన్నారు. ఆయన కుటుంబానికి లిక్కర్‌కు అవినాభావ సంబంధం ఉందన్నారు. మద్యంతోనే హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు విస్తరించారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆయన కుమార్తె కవిత ఉన్నట్లుగా ఆరోపణలు ఉన్నాయన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంలో పోలీసుల దాడులపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఓటమి భయంతోనే ఈ తరహా దాడులకు పాల్పడుతున్నారని, లిక్కర్ మాఫియాలో కవిత ప్రమేయానికి సంబంధించి సోషల్ మీడియాలో సమూచారాన్ని పెట్టినందుకే ఈ దాడి చేశారని ఆక్షేపించారు. కాంగ్రెస్ వార్ రూం నుంచి సోషల్ మీడియా పోస్టులు చేయడం పక్కన పెడితే, తాను స్వయంగా ఆరోపిస్తున్నా... కెసిఆర్‌కి మరోసారి అధికారం ఇస్తే ఢిల్లీ లేదా తెలంగాణలో లిక్కర్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత లిక్కర్ ప్రభుత్వం ఆదాయం రూ.10,500 కోట్ల నుంచి రూ.36వేల కోట్లకు పెరిగిందన్నారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. కెసిఆర్ అవినీతిపై కూడా సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతుందని పోలీసులు చెబుతున్నారని, ఫిర్యాదు ఇచ్చిందెవరు? ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, నోటీసులు ఇవ్వకుండా పార్టీ వార్ రూంలో ఎలా సెర్చ్ చేస్తారని ప్రశ్నించారు. అర్ధరాత్రి 200 మంది పోలీసులు మఫ్టీలో ఆఫీసుకు వచ్చారని, అక్కడ మహిళలు కూడా పని చేస్తున్నారని తెలిపారు. 50 కంప్యూటర్లు ఎత్తుకుని వెళ్లారని, డేటాను ధ్వసం చేశారని, అక్కడకు వెళ్లినా మా పార్టీ నేతలను అరెస్టుచేశారని తప్పుపట్టారు. ఈకేసులో ఐదుగురిని అరెస్టు చేశారని, వారు ఇప్పటి వరకు ఎక్కడ ఉన్నారో తెలియదని, దీనిపై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారన్నారు. ఇది మామూలు విషయం కాదని, ఒక పార్టీ వార్ రూమ్ మీద దాడిచేశారని అన్నారు. దీన్ని ఇంతటితో వదిలిపెట్టమని, ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రభుత్వ తీరును ఎండగడతామన్నారు. పార్లీమెంటులో కూడా ఈవిషయిన్న లేవనెత్తుతామన్నారు.

## గుజరాత్‌కేబినెట్‌లో 17 మంది నేరచరితులే

### సగటు ఆస్తులు 32.7 కోట్లు



**అమ్మదాబాద్, డిసెంబరు 14:** కొత్తగా పాలన పగ్గాలుచేపట్టిన గుజరాత్‌లోని ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ మంత్రివర్గంలో 17 మంది మంత్రులు నేర చరితులు ఉన్నట్లు తేలింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఎడిఆర్)నివేదికను చూస్తే ముఖ్యమంత్రితోసహా 16 మంది మంత్రులు కరోడ్‌పతిలున్నారు. వారి ఆస్తులు కోటి అంతకుమించి ఉన్నట్లు తేలింది. ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో రిటర్నింగ్ అధికారులకు అందచేసిన అఫిడవిట్లతోనే ఈ నివేదికను ఎడిఆర్‌రూపొందించి విడుదలచేసింది. గుజరాత్‌లో బిజెపి వెల్లువలాంటి విజయంసొంతంచేసుకున్న తర్వాత గత సోమవారమే కేబినెట్‌ప్రమాణస్వీకారంచేసింది. రాష్ట్రమత్స్యపశుసంవర్ధకశాఖ మంత్రి పరశోత్తం సోలంకిపై రెండుకేసులున్నాయి. మోసం, అగౌరవపరచడం కింద ఐపిసి 420 కింద కేసులునమోదయ్యాయి. ఫోర్జరీ కేసులు కూడా ఆయనపై నమోదయి ఉన్నాయి. మరో ముగ్గురు మంత్రులు హర్ష్ సంఘ్వి, రుషికేష్ పటేల్, రంఘువ్‌జీ పటేల్‌లు కూడా కొన్ని కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఇక మంత్రుల ఆస్తులకు సంబంధించి సగటున 32.7 కోట్లు ఉన్నాయి. అంతకుముం దున్న 25 మంది మంత్రివర్గంలో సగటు ఆస్తులు 3.95 కోట్లు కాగా ఇపుడు భారీస్థాయిలో సంపాదించినట్లు తెలుస్తోంది. అత్యధిక ఆస్తులున్నమంత్రి బల్వంత్‌సింగ్ రాజ్‌పుత్ 372.65 కోట్లవరకూ ఆస్తులున్నట్లు తేలింది. అత్యంత తక్కువ ఆస్తులున్న మంత్రి బచ్చుభాయ్ ఖబద్‌కు 92.85 లక్షలున్నట్లు తేలింది. ఆరుగు మంత్రులు ఎనిమిదినుంచి 12వ తరగతి మాత్రమే చదువుకోగా ఎనిమిది మంది పట్టభద్రులు లేదా పోస్టు గ్రాడ్యుయేషన్‌చేసారు. ముగ్గురు మంత్రులు డిప్లొమా హోల్డర్లుగా ఉన్నారు. 60ఏళ్ల పటేల్ సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా చేసారు.

### సిపి సివి ఆనంద్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

## కవితపై వచ్చిన పోస్టుతో మాకు సంబంధంలేదు: జగ్గారెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త** ప్రజాకర్షణ ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూం దాడికి సంబంధించిన అంశంపై హైదరాబాద్ సిపి సివి ఆనంద్‌ను టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ నేతలుకలిసారు. అనంతరం వారు బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. దాడి చేసిన తరువాత నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కవితపై వచ్చిన పోస్టుతో మాకు సంబంధం లేదపేర్కొన్నారు. వార్ రూమ్‌పై పోలీసుల దాడి విషయంలో హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు.ప్రజాకర్షణ ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.దొడిదారిన అధికారంలోకి రావొద్దని రాహుల్‌గాంధీ ఎప్పుడు మాకు చెబుతారన్నారు. అసభ్యకరంగా పోస్టులు చేసే కల్చర్ మాది కాదన్నారు. కవితపై చెడు వీడియోలు పెట్టాల్సిన అవసరం మాకు లేదన్నారు. కాంగ్రెస్ కల్చర్ అదికాదన్నారు. పర్సనల్‌గా డ్యామేజ్ చేయాల్సిన అసవరం లేదని, మేము లీగల్‌గానే వెళ్తామన్నారు.

## ఉక్రెయిన్ రాజధానిలో పేలుళ్ల మోత

### 13 డ్రోన్లను కూల్చివేశామన్న జెలెన్‌స్కీ

**కీవ్, డిసెంబరు 14:** గత కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై పరిమితస్థాయిలో దాడులు చేస్తున్న రష్యా తాజాగా తీవ్రత పెంచింది. నేడు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేపట్టింది. కీవ్ నడిబొడ్డున పేలుళ్ల మోత వినిపించిందని నగర మేయర్ విటాలీ క్లిచ్కో వెల్లడించారు. సెంట్రల్ షెవ్ చెంకివ్ స్కీ జిల్లా పేలుళ్లతో దద్దరిల్లిందని, అత్యవసర బృందాలను వెంటనే తరలించామని చెప్పారు. కాగా, రాజధాని కీవ్‌లో పేలుళ్లపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ స్పందించారు. రష్యా దాడులకు ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థ దీటుగా బదులిచ్చిందని తెలిపారు. ఈ ఉదయం జరిగిన దాడుల్లో 13 ఇరాన్ తయారీ షాహెద్ డ్రోన్లను తమ బలగాలు కూల్చివేశాయని ప్రకటించారు. ఈ



ఉదయం కీవ్‌లో ఒక్కసారిగా గగనతల దాడుల సైరన్ మోగడంతో నగరంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రష్యా డ్రోన్లు కీవ్ నగరంలోని ఓ పరిపాలనా భవనంతో పాటు, నాలుగు నివాస సముదాయాలను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ఉక్రెఇన్ గగనతల రక్షణ వ్యవస్థ క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని, షెల్టర్లకు తరలివెళ్లాలని కీవ్ గవర్నర్ కులేబా సలహా ఇచ్చారు. ఉక్రెయిన్ విద్యుత్, ఇంధన, మౌలిక సదుపాయాల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని రష్యా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.

# ఆ పదిరోజులు మహాలఘునే!



### జనవరి 2న వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి

### వైకుంఠద్వార దర్శనం ఏర్పాట్లపై టిటిడి ప్రణాళికలు

**తిరుమల, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజులు పాటు తెరచి భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయనిర్దేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాలభక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు. ఆ పదిరోజులు ఆన్‌లైన్‌లో రోజుకు 2వేలు శ్రీవాణి టిక్కెట్లు విడుదల చేస్తారు. శ్రీవాణి దాతలతో సహా అందరికీ ఆ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. ఉదయం 5గంటలనుంచే వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 2023 జనవరినెల ఆన్‌లైన్ 300 రూపాయలు కోటాలోనే వైకుంఠద్వార దర్శన పదిరోజులు టిక్కెట్లు జారీచేయనున్నారు. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోబాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్‌ఎస్‌డి టోకెన్లు జారీ చేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేను దర్శన టిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. సిఫార్సులేఖలు స్వీకరించరు.



## వీరసింహారెడ్డి ..సుగుణ సుందరి

నటసింహ నందమూరి బాలకృష్ణ బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ వీరసింహారెడ్డి..గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్ ట్రీట్ అందించబోతూనన్రు. సినిమాను జోరుగా ప్రమోట్ చేస్తున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ రోజురోజుకీ అంచనాలను పెంచుతోంది. వీరసింహారెడ్డి సెకండ్ సింగిల్ సుగుణ సుందరి..ని ఈనెల 15న విడుదల చేయనున్నారు.. ఈ మేరకు ఓలఫ్లీ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ ప్రకటన చేశారు. పోస్టర్‌లో బాలకృష్ణ యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా కన్పించారు.. శ్రుతిహాసన్ మల్టీ కలర్ డ్రెస్‌లో ఆకట్టుకుంటోంది.. ఈ డ్యూయల్‌లో లీడ్ పెయిర్ అద్భుతమైన డాన్స్ మూమెంట్‌తో అలరించబోతున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు.సాయిమాధవ్ బుర్రా డైలాగులుఅందిస్తున్నారు. ఈ చిత్రం లో చివరి పాటను షూట్ చేయటంతో మేకర్స్ త్వరలోనే చిత్రీకరణను పూర్తిచేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. భారీ అంచనాలున్న ఈచిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.

## ఆది పినిశెట్టి హారర్ 'శబ్దం'






ప్రముఖ నటుడు ఆది పినిశెట్టి బుధవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన కొత్తసినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.. కాగా ఆది పినిశెట్టి తనకు బ్లాక్‌బస్టర్ హిట్ మూవీ 'వైశాలి'ని అందించిన దర్శకుడు అరివళగన్ వెంకటాచలంతో చేతులు కలిపారు. ఈచిత్రానికి 'శబ్దం' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు ఈమేరకు ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ రిలీజ్ చేశారు. హారర్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని 7జి ఫిల్మ్స్ , అల్ఫా ఫ్రేమ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. థమన్ సంగీతం అందించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి

## క్రైమ్ డ్రామాగా 'జగమే మాయ'

ధన్య బాలకృష్ణన్, తేజ ఐనంపూడి, చైతన్యరావ్, పృధ్వీరాజ్ ప్రధానపాత్రల్లో నటించిన సినిమా జగమే మాయ..ఈ చిత్రాన్ని జ్యాపీ స్టూడియోస్ పతాకంపై ఉదయ్‌కిరణ్ కోటా, విజయ్ శేఖర్ అన్నే నిర్మించారు.. క్రైమ్‌డ్రామా కథతో దర్శకుడు సునీళ్ పుప్పాల ఈచిత్రాన్ని తెంపైక్కించారు. ఈచిత్రాన్ని ఈనెల 15 నుంచ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది..



తాజాగా హైదరాబాద్‌లో చిత్ర ప్రీమియర్‌షో ఏర్పాటు చేశారు. ధన్య బాలకృష్ణన్ మాట్లాడుతూ, ఒక చిన్న ఇంట్రెస్టింగ్ ఐడియా మీద వెళ్లే సినిమా అన్నారు.. మనలో ఎవరూ బ్లాక్ అండ్ వైట్ లాంటి వ్యక్తిత్వం కలిగి ఉండటం అందరిలోనూ గ్రే షేడ్స్ ఉంటాయని చెప్పే కథ అన్నారు. దర్శకుడు సునీల్ నాకు కథ చెప్పినపుడు మీ కళ్లతోనే నటించాల్సి ఉంటుందని అన్నారని, ఆ పాత్రలోని ఇంటెన్సిటీ అపుడే అర్థమైందన్నారు.. నేను బాగా నటించానని అనుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో తేజ ఐనంపూడి, సంగీత దర్శకుడు అజయ్ అరపాడ, దర్శకుడు సునీల్ ఉప్పాల, చిత్ర నిర్మాతలు తదితరులు మాట్లాడారు.

# అమ్మ,నాన్న పేర్లు కలిసున్న దేవాలయం తారకరామ: బాలకృష్ణ

కాచిగూడలోని తారకరామ థియేటర్ వైభవంగా పున: ప్రారంభమైంది.. నటసింహ నందమూరి బాలకృష్ణ, నారాయణ్ కె.దాస్ నారంగ్, ఆయన కుమారుడు సునీల్ నారంగ్, భరత్ నారంగ్ దివంగత నందమూరి తారక రామారావుపై ఉన్న అభిమానంతో ఏషియన్ తారకరామ థియేటర్‌లను పునరుద్ధరించారు. బుధవారం ఏషియన్ తారకరామ థియేటర్ పున : ప్రారంభ కార్యక్రమం బాలకృష్ణ, నిర్మాత శిరీష్ చేతులమీదుగా గ్రాండ్‌గా జరిగింది.. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ నా తండ్రి, గురువు, దైవం అన్నారు. ఆ కారణజన్ముడికి ఈ శతజయంతి సందర్భంగా ఆయనకు నా అభినందనలు తెలియజేసుకుం టున్నానని అన్నారు. తారకరామ థియేటర్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. నాన్నగారు ఏదిచేసిన చరిత్రలో నిలిచేలా చేస్తార న్నారు. చిత్ర పరిశ్రమ మద్రాసులో ఉన్నపుడు ఇక్కడ ఎన్టీఆర్ ఎస్టేట్ ప్రారంభించి ఉమ్మడి తెలు రాష్ట్రాల్లో ప్రస్థానం మొదలు పెట్టారన్నారు. ఇక్కడ ఎస్టేట్ కూడ ఒక పర్యాటక కేంద్రంగా ఉండేదన్నారు. అలాగే తారకరామ థియేటర్ కూడ ఉందన్నారు.



అమ్మపేరు నాన్నపేరు కలిసివచ్చేటట్టు కట్టిన దేవాలయం అన్నారు. 1978లో అక్బర్ సలీమ్ అనార్కలీ మూవీతో ఈ థియేటర్ ప్రారంభం జరిగిందన్నారు. 95లో కొన్ని అనివార్య కారణాలతో మళ్లీ ప్రారం భించటం జరిగిందన్నారు. ఇది మూడోసారి అన్నారు. డాన్ సిని మా ఇక్కడ 525 రోజులు ఆడిందన్నారు. నా సినిమాలు కూడ అద్భుతంగా ఆడా



యన్నారు. అందరం కలిసి మంచి సినిమాలను అందించాలని, ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారన్నారు. థియేటర్లలో పొందే అనందం వేరుగా ఉంటుందన్నారు. కార్య క్రమంలో సునీల్ నారంగ్, నందమూరి మోహనకృష్ణ, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, శిరీష్, సదానంద్ గౌడ్, భరత్ నారంగ్, డైరెక్టర్ వైవీఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

vaartha.com

## నైకా ఫెమినా బ్యూటీ అవార్డ్సులో జాన్వీ సందడి




జాన్వీకపూర్.. కుర్రకారు కలలరాణిగా పేరొందింది.. చేసింది 6 సినిమాలే అయితేనేం ఎవ్వరికీ లేనంత క్రేజీను సొంతంచేసుకుందీ భామ.. ఇక ఈవెంట్లలో జాన్వీషో స్టాపర్‌గా ఎపుడూ నిలుస్తూనే ఉంటుంది.. విమర్శలొస్తున్నా. చాలా సార్లు జాన్వీ బోల్డ్‌లుక్‌లో కన్పించేందుకు వెనుకాడదామె.. తాజాగా జాన్వీ నైకా ఫెమినా బ్యూటీ అవార్డ్సు 2022లో పాల్గొని అదరగొట్టింది. నియాన్ గ్రీన్ కలర్ డ్రెస్‌లో అబ్బురపరిచింది.. ఈ ఈవెంట్‌లో జాన్వీకపూర్ కేంద్ర ఆకర్షణగా నిలిచింది.. ఈ వేడుకల్లో జాన్వీ హద్దులు చెరిపేసి సందడి చేసింది. ఈవెంట్ టైటిల్‌కు తగ్గట్టు ప్రదర్శనలో అదరగొట్టింది.. నైకా వ్యవస్థాపకులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫల్గుణి నాయర్ సహా పలువురు టాప్ సెలబ్రిటీలు హాజరయ్యారు. ముంబై జరిగిన్న అత్యున్నత అవార్డుల కార్యక్రమం ఇది. ఇదిలా ఉండగా జాన్వీ సోషల్‌మీడియా క్వీన్‌గా వెలిగిపోతోంది.. లక్షల్లో ఫాలోవర్స్‌ను సంపాదించుకుంది.. కేవలం ఇన్‌స్టాలో దాదాపు 2.3కోట్ల (20.3 మిలియన్లు) ఫాలోవర్స్‌తో దుమ్మురేపుతోంది.

## మాథ్యూ థామస్, మాళవికా మోహనన్ 'క్రిస్టి'




మాథ్యూ థామస్, మాళవికా మోహనన్ హీరో హీరో యిన్లుగా నటించిన చిత్రం క్రిస్టి.. అల్విన్ హెన్రీ దర్శ కత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్‌ను పృధ్వీరాజ్, మంజు వారియర్ జయ సూర్య, టోవినో థామస్ జో మాథ్యూ , నవీన్ పౌలీ, సన్నీ, ఉన్నిము కుందన్ తదితరులు తమ సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు స్టార్ రైటర్స్ బెన్‌యమిన్, జి.ఆర్. ఇందుగోస్ ఈ సినిమాకు స్క్రీన్‌ప్లే అందించారు. రాకీ మౌం టెయిన్ సినిమాస్ బ్యా నర్‌పై సజయ్ సెబాస్టి యన్, కన్నన్ సతీశన్ ఈసినిమాను నిర్మించారు. రొమాంటిక్ ఫీల్‌గుడ్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని తిరువనంతపురంలోని పూవర్, మాల్దీవులు లొకే షన్స్‌లో చిత్రీకరించారు. నిజ ఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందించారు.

## 'వాల్తేరు వీరయ్య' ఈవెంట్ అక్కడేనా..



రానున్న సంక్రాంతికి విడుదల కాబోతున్న భారీ చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య ఒకటి. ఈసినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ఈక్రమంలో యూనిట్ ప్రమోషన్స్ వేగం పెంచేస్తోంది.. ఈ సినిమాకు సంబంధించి ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారనే విషయం అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. కాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను వైజాగ్‌లో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్టుగా భావిస్తున్నారు. సినిమా బ్యాక్‌డ్రాప్ కూడ అదే కావటంతో అక్కడే బెటర్ అని ఆలోచిస్తున్నారని తెలిసింది.. కాగా హైదరాబాద్‌నుంచి విశాఖకు ఫ్యాన్స్ రావటానికి ప్రత్యేకంగా ఒక ట్రైన్‌ను ఏర్పాటుచేస్తున్నారనే టాక్ విన్పిస్తోంది..

## ఆది సాయికుమార్ 'టాప్‌గేర్'



వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు ఆది సాయి కుమార్.. ఇపుడు టాప్‌గేర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. కె.శశికాంత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను శ్రీధన లక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య మూవీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా తెరకెక్కిస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందేలా రూపొందిస్తున్న ఈసినిమా ప్రస్తుతం చివరి దశ పనుల్లో ఉంది. అందమైన లొకేషన్స్‌లో షూట్ కంప్లీట్ చేశారు. గత కొన్ని రోజులుగా శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి..ఇవి చివరి దశకు చేరుకున్నాయి.. ఈ సినిమా ట్రైలర్‌ను డిసెంబర్ 18న విడుదల చేస్తన్నారు. మూవీని డిసెంబర్ 30 విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్ చేపట్టిన టాప్‌గేర్ మూవీకి సంబంధించిన కొన్ని అప్‌డేట్స్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రంలో ఆది సాయికుమార్ సరసన రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బ్రహ్మాజీ, సత్యం రాజేష్, మైమ్ గోపీ, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు.

## 'ఎస్ 5 నో ఎగ్జిట్' రిలీజ్‌కు రెడీ

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఎస్5 నో ఎగ్జిట్.. భరత్ కోమలపాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్ , షైక్ రెహీమ్, మెల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా ఈసినిమా ఈనెల 30న థియేటర్లలో విడుదల



కానుంది. తాజాగా టీజర్‌ను విడుదల చేశ్శారు. అవినాస్ కాలేజీ విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలోన నాయిక నందితా శ్వేత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. తనను హారర్ క్వీన్ అని పిలుస్తుంటారనే విషయం మీకు తెలుసు అని, నేను చేసిన సినిమాలు నాకు అలాంటి పేరు తీసుకొచ్చాయన్నారు.. కాలేజీ విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రాన్ని థియేటర్లలో చూడండి అని పేర్కొన్నారు. దర్శకుడు భరత్ కోమలపాటి, సినిమాటోగ్రాఫర్ గరుడవేగ అంజి మాట్లాడారు.

## మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ: సాయేషా



యువహీరో ఆర్య, యువ హీరోయిన్ సాయేషాను వివాహం చేసుకున్న సంగతి విదితమే, వీరిది ప్రేమ వివాహం. ఏడాది క్రితం ఒక పాపకు జన్మనిచ్చారు..అయితే పాపకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాం టి ఫొటోలను విడుదల చేయలేదు. కాగా ఇటీవల పాప మొదటి పుట్టినరోజు సందర్భంగా సాయేషా వారి పాప ఫొటోను సోషల్‌మీడియా ఫ్యాన్‌ఫాలోవర్స్‌కు పరిచయం చేశారు. పాప పేరు ఆరియానా అంటూ మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ అని క్యాప్షన్ పెట్టారామె. ఇలా తొలిసారిగా తన కూతురుఫొటోను అభిమానులతో పంచుకుని సర్‌ప్రైజ్ చేసింది.. ఆరియానా కూడ చాలా క్యూట్‌గా ఉందని కామెంట్లు వస్తున్నాయి.. ఆర్య ప్రస్తుతం తమిళంలోరెండు ప్రాజెక్టులు చేస్తున్నారు. సాయేషా మాత్రం పాపకు జన్మనిచ్చిన తర్వాత మూవీస్‌కు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే.

# వినూత్న రంగాలలో మహిళలకు శిక్షణ



అమ్మాయిలకు ఉపాధి అనగానే బ్యూటీ, టైలరింగ్ వంటి కోర్సులేనా? కొత్త టెక్నాలజీల రూపకల్పన, బృందాన్ని నడిపే నాయకురాలు, ఒక సిఇఒ ఎందుకు కాకూడదు? ఇదే ఆలోచన తట్టంది పూర్వీ షాకి. కాటలిస్ట్ సిఇఒగా వేలమంది అమ్మాయిలను అభివృద్ధిలో నడిపిస్తున్నారు. ఇంతకీ ఆవిడెవరు? చదివేయండి.

'ఒకప్పుడు సేవ అంటే నాకు తెలిసినంత వరకూ చెక్ మీద సంతకం పెట్టడమే! నా దృష్టి ఎప్పుడూ విద్యాలయాలపైనే ఉండేది. వ్యాపారంలా కాకుండా దాన్నో బాధ్యతగా తీసుకునే ఏ పాఠశాలకైనా సాయపడేదాన్ని. సమయం దొరికితే పిల్లలకు ఏదైనా బోధించే దాన్ని. విద్యపైనే ఆసక్తి ఎందుకంటే కారణం నాన్న అంటారు పూర్వీ. చదువుకు లింగభేదం ఉండకూడదన్నది వాళ్ల నాన్న అభిప్రాయం. నలుగురు అమ్మాయిల్లో ఈమె ఒకరు. అందరినీ కోరుకున్నది చదివించారు. ఏం చేయాలనుకున్నా ప్రోత్సహించారు. వీళ్లది ముంబయి. మేనేజ్‌మెంట్, ఫైనాన్స్‌ల్లో పిజి చేశాక పలు కార్పొరేట్ సంస్థలకు ఆడిటింగ్, ఫండ్ అడ్మినిస్ట్రేటర్‌గా సేవలందించారు. పెళ్లయ్యి పిల్లలు పుట్టాక కానీ చదువు చాలామందికి ఎంత ప్రియమో అర్థం కాలేదు పూర్వీకి. కొంతమంది చదువు కుంటున్నా నచ్చింది ఎంచుకునే వీల్లేకపోవడం గమనించారు. తనకి, తన పిల్లలకు దక్కిన అవకాశం అందరికీ దొరకడం లేదని తెలిశాక ఆలోచనలో పడ్డారు.

**ఉద్యోగానికి విరామమిచ్చి..** 'నేను మొదట చేసిన పని ఉద్యోగం నుంచి విరామం తీసుకోవడం. స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. 2004లో ఆకాంక్ష ఫౌండేషన్‌లో చేరి, పేద పిల్లలకు స్పాన్సర్లను వెతకడం, చదువు చెప్పడం, పాఠశాలల్లో లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌లు, లైఫ్‌స్కిల్స్ నేర్పడం వంటివెన్నో చేశా. చిన్నపిల్లలతో కదా.. చాలా సరదాగా ఉండేది. విద్యార్థుల్ని ఎంపికచేసి దేశ విదేశీ పోటీలకు పంపేవాళ్లం. ఒక అంతర్జాతీయ సంస్థతోనూ ఒప్పందం చేసుకున్నాం. ఈ ఎన్‌జిఒలో పని చేసే వారిలో ఆడవాళ్లే ఎక్కువ. వీళ్ల చేయగలరా అన్న సందేహించిన వాళ్లందరికీ సమాధానం మేం సాధించిన విజయాలే' అని చెబుతారీమె.

**అమ్మాయిల కోసం..** ఓ కార్యక్రమంలో భాగంగా ఉన్నత విద్య చదువుతున్న అమ్మాయిలతో పనిచేశారు. కొందరికేమో ఇంటర్ కాగానే పెళ్లి. పోనీ కొనసాగినా నైపుణ్య లోపం ఉపాధి కోర్సులున్నా బ్యూటీ, టైలరింగ్ వంటివే! దీన్ని మార్చాలనుకొని 2015లో కాటలిస్ట్‌లో చేరారావిడ. ఇదో స్వచ్ఛంద సంస్థ. అమ్మాయిలను స్టెమ్ కోర్సుల దిశగా ప్రోత్సహించడం నుంచి ధైర్యంగా మాట్లాడటం, పెద్ద సంస్థలో ఉద్యోగాలు పొందేవరకూ తర్ఫీదు, స్కాలర్ షిప్‌లు, మెంటారింగ్ వంటి సేవలన్నీ అందిస్తుంది. కెరియర్‌లో ముందుకెళ్లేలా చూస్తుంది. దీనికి పూర్వీ సిఇఒ. 'సంస్థ ఉద్దేశం గొప్పదే. కానీ సరైన దిశలో నడిపే వారు లేరు. నేను పగ్గాలు అందుకున్నాక ముందు ఎలా సాగాలన్న దానిపై పనిచేశా. మా ఉద్దేశమొకటే. అమ్మాయిలనగానే కొన్ని కెరియర్లే గుర్తు రావొద్దు. వాళ్లను ఆపేది శారీరకంగా, మానసికంగా బలహీనులమన్న భావనే. వాళ్లలో ఆ భావన పోగొట్టి, నాయకత్వ దిశగా నడిపిస్తున్నాం. ఇప్పటి వరకూ 2 వేలకుపైగా మంది అమ్మాయిలు కెరియర్‌లో స్థిరపడేలా చేశాం. దాదాపు వెయ్యి మంది శిక్షణ పొందుతున్నారు. ఢిల్లీ, ముంబయి, పుణె, బెంగళూరులకు మాత్రమే కాక మా సేవలు దేశవ్యాప్తం చేయాలనున్నా'మనే పూర్వీ దేశ భవితలో అమ్మాయిలదీ ప్రధాన పాత్రేనంటారు. కెరియర్‌తోపాటు ఎప్పుడు ఎవరిని పెళ్లి చేసుకోవాలి. ఉద్యోగం కొనసాగించాలా వద్దా అన్న నిర్ణయాలన్నీ అమ్మాయిల చేతుల్లో ఉండాలంటారు. ❑



ముఖానికెన్ని క్రీంలు రాసినా, మేకప్ వేసినా కంటి కింద నల్లగా కనిపించే వలయాలు అందాన్ని తగ్గిస్తాయి. వీటిని మటుమాయం చేయాలంటే కాఫీక్రీం మంచి మార్గం అంటున్నారు నిపుణులు.

# ముఖ సోయగానికి కాఫీ క్రీం..

యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్న కాఫీ ఐ క్రీం కంటి కింది నల్లని వలయాలను తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. కళ్లకింద వాపు, పొడిబారడం వంటి సమస్యలకూ ఇది చెక్ పెడుతుంది. నిద్రలేమితో ఏర్పడే మచ్చలనూ తగ్గిస్తుంది. ఈ క్రీంని ఇంట్లోనే తేలిగ్గా తయారు చేసుకోవచ్చు.

**ఎలా అంటే..** మూడు చెంచాల కాఫీ పొడిని గిన్నెలోకి తీసుకొని దాంట్లో 120 ఎంఎల్ ఆలివ్‌నూనె కలపాలి. దాన్ని ఓ పావుగంట చిన్నమంట మీద వేడిచేసి, చల్లార్చి మృదువైన వస్త్రంతో వడకట్టాలి. మరో గిన్నెలో కోకోవా, షియా బటర్ చెంచా చొప్పున కలిపి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో ఓ అరనిమిషం వేడిచేయాలి. వడకట్టి ఉంచిన కాఫీ ఆయిల్ చెంచా తీసుకొని అందులో అరచెంచా జోజోబా ఆయిల్, అయిదు చుక్కల లావెండర్ ఎసెన్షియల్ నూనె వేసి బాగా కలపాలి. ఇందులో వేడి చేసి ఉంచిన బటర్ మిశ్రమం, 2,3 చుక్కలు 'ఈ విటమిన్' ఆయిల్ వేసి కలిపితే కాఫీ క్రీం సిద్ధం. దీన్ని పొడి సీసాలో నింపి ఫ్రిజ్‌లో పెడితే రెండు వారాలకు పైగా నిల్వ ఉంటుంది. రాసుకునే ముందు కాసేపు బయట ఉంచితే సరిపోతుంది. ముందుగా ముఖాన్ని మేకప్, మురికి లేకుండా క్లెన్సింగ్ చేసి, ఆ తర్వాత ఈ కాఫీ క్రీంను కళ్ల కింద మృదువుగా రాసి ఆరనివ్వాలి. 20 నిమిషాలాగి కడిగేస్తే చాలు. రోజులో రెండుసార్లు చేసే తక్రమేపీ మచ్చలు, వలయాలు దూరమవుతాయి. ❑

# చిట్టిచిట్టి కప్ కేకులు..



చిట్టి కేకులు అదేనండీ కప్‌కేకులు చూడ్డానికి భలేగా ఉంటాయి కదా! ఈ కేకులు ఒక్కొక్కటిగానే కాకుండా అన్ని ఒక్కచోటికి చేరినా ఇలా ముచ్చటగా ఉంటాయి. పుట్టినరోజులు, పెళ్లిరోజులప్పుడు ఒక పెద్దకేకుని కోయడం తెలిసిన విషయమే కదా! ఇప్పుడా కోసే బాధ లేకుండా కప్‌కేకులతో కేకుని తయారు చేస్తున్నారు. చూడ్డానికీ బాగుంటుంది. కోయాల్సిన పనిలేకుండా తేలిగ్గా తినేయొచ్చు.


















# బఠాణీ పోషకాల రాణి

పచ్చి బఠాణీలు ఎప్పుడూ దొరుకుతూనే ఉంటాయి కదూ! నిజానికి అలా ప్యాకెట్లలో అమ్మే బఠాణీలు తాజావి కాదు. అలవుండేందుకు రసాయనాలు, ఆకర్షణ కోసం ఆకుపచ్చ రంగు వేస్తారు. అవి తినడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువని చెబుతున్నారు ఆహార నిపుణులు. 'వాటిని మనం పండించలేం కదా' అనుకుంటున్నారా?! అంత కష్టం అవసరం లేదు. ఈకాలంలో బఠాణీ కాయలు ఎక్కువగా కొనండి. గింజలు ఒలిచి జిప్‌లాక్ కవర్లలో వేసి ఫ్రీజర్‌లో పెట్టేయండి. కావాల్సినప్పుడల్లా వాడుకోవచ్చు. రసాయనాల బాధ తప్పడమే కాదు, తాజాగా, రుచిగా ఉంటాయి.

- బఠాణీల్లో కాపర్, జింక్, మాంగనీస్, సెలేనియం, ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, పొటాషియం, క్యాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా ఉన్నందున మంచి పోషకాహారం. వీటిని ఏదో రూపంలో తరచుగా తినడం అలవాటు చేసుకోవాలి.
- వీటిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నందున మంట, తాపం, గాయాలను మాన్పుతాయి. యాంటీ క్యాన్సర్ కారకాలు కూడా.
- బఠాణీలు గుండెకు మేలు చేస్తాయి. అధిక రక్తపోటును నివారిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి కనుక మధుమేహులకు మంచిది. ఎర్రరక్త కణాల పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరమంతటికీ ప్రాణ వాయువును అందించడంలో తోడ్పడతాయి.
- వీటిలోని



పీచు జీర్ణప్రక్రియ సాఫీగా ఉండేలా చేస్తుంది. ఊబకాయాన్ని రానివ్వదు. సి-విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

- బఠాణీలు కడుపుబ్బరం కలిగించే మాట నిజం. దాన్ని నివారించేందుకు నీళ్లు ఎక్కువగా తాగితే సరి.
- కూరల్లో బఠాణీలు వేస్తే ఆ రుచే వేరు. బిర్యానీ, ఫ్రైడ్‌రైస్, కిచిడీల్లో వీటిదే పెద్ద పాత్ర. సూప్ సలాడ్స్‌లో ప్రత్యేక రుచినిస్తాయి. ఉడికించి లేదా వేయించి ఉప్పు, మిరియాల పొడి జల్లి స్నాక్స్‌గా అందిస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తినేస్తారు. ❑

## చెలి చిట్కా




దుస్తుల రంగు వెలిసి పోకుండా ఉండాలంటే. వాటిని నానబెట్టే నీటిలో కాస్త వెనిగర్‌ని జత చేస్తే సరి.

# జీవనశైలిని మార్చుకోండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

ప్రశ్న : మేం ఒక వృద్ధాశ్రమంలో ఉన్నాం. మహిళలు, పురుషులు కలసి 50 మంది నివసిస్తున్నాం. ఐదెకరాల స్థలంలో ఆధునిక సౌకర్యాలతో జీవిస్తున్నాం. 50 యేళ్ళ నుంచి 70 యేళ్ళ వయసు ఉన్న వారు కలిసిమెలసి ఉన్నాం. ఇందులో 90 శాతంమంది విద్యావంతులు, ఉద్యోగాలు చేసి పదవీ విరమణ చేసిన వారు, పిల్లలు విదేశాలలో ఉన్నవారు ఉన్నారు. పది శాతం మంది వ్యక్తిగత సమస్యల వల్ల విడిపోయినవారు. అయితే మాలో దాదాపు అందరూ ఏదో ఒక సమస్యతో బాధ పడుతున్నారు. ఇందులో ఎక్కువ మందిని వేధిస్తున్న సమస్య నిద్రపట్టకపోవడం. కొంతమంది డాక్టర్ల సలహా మేరకు నిద్రమాత్రలు వాడుతున్నారు. చాలమంది నిద్రమాత్రలు వాడితే వ్యసనంగా మారే ప్రమాదం ఉందని దూరంగా ఉన్నారు. మంచి వాతావరణం చక్కటి పరుపులు, ఎసి సౌకర్యం, ప్రతిగదికి ఒక టివి ఉన్నప్పటికి నిద్ర ఎందుకు పట్టడం లేదో అర్థం కావడం లేదు. కాగా ఎక్కువ మంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. సమస్యలు ఏవీ లేకపోయినా ఈ ఒత్తిడి ఎందుకు కలుగుతున్నదో అర్థం కావడం లేదు. అన్నీ ఉన్నా నలుగురు వ్యక్తులు డిప్రెషన్‌తో బాధపడు తున్నారు. ఎప్పుడు దిగులుగా దీనంగా వేదాంతాలు మాట్లాడుతుంటారు. దేవుడు ఎప్పుడు తీసుకెళతారో అంటూ మరణంకోసం ఎదురు చూస్తున్నారు. ఇక దాదాపు అందరిలో కనిపించే సమస్యల్లో అలసట, నీరసం, నిస్సత్తువ, మతిమరుపు లాంటివి ఉన్నాయి. మంచి పోషక విలువలు గల ఆహారం తింటున్నప్పటికి నీరసం, నిస్సత్తువ ఏమిటో అర్థం కావడం లేదు. కాగా చాలమంది కీళ్ళు, కాళ్ళ నొప్పులు ఆయాసంతో బాధపడుతున్నారు. వారం, వారం డాక్టరు వచ్చి ఆరోగ్యపరీక్షలు చేసి వెళ్ళుతుంటారు. మాలో దాదాపు సగం మంది రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్నాం. క్రమం తప్పకుండా మందులు వాడుతున్నాం. మా ఆశ్రమం సమీపంలో ఒక గ్రామం ఉంది. అక్కడ నివసిస్తున్న 70 కుటుంబాలలో 60 కుటుంబాలవారు రోజు కూలీలుగా పని చేస్తున్నారు. 10 కుటుంబాలవారు తమ పొలాలలో వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ గ్రామంలో కూడ చాల మంది మాలాంటి వృద్ధులు ఉన్నారు. వారంతా రోజు చక్కగా పనిచేసుకుంటున్నారు. వారిలో నిద్రపట్టడం లేదని చెప్పేవారు అతి తక్కువగా ఉన్నారు. సంగటి, చట్నీలాంటి ఆహారం తింటున్నప్పటికీ బాగా పనిచేయ గలుగుతున్నారు. మాలాగా నీరసం నిస్సత్తువ అనే వారు చాల తక్కువగా ఉన్నారు. ఆ గ్రామంలో 65 ఏళ్ళ ఒంటరి మహిళ ఒకామె నాలుగు ఆవులను పెంచుకుంటూ, వాటికి ఆహారం పెడుతూ, పాలు పిండి డైరీ వారికి పోస్తుంటుంది. ఆమె భర్త 20 యేళ్ల క్రితం చనిపోయారు. తన కొడుకు కోడలు, పిల్లలు పట్టణంలో ఉన్నారు. అయినా ఆమె చాలా చలాకీగా ఉంటూ నెలనెలా డబ్బు సమకూర్చి కొడుకుకు పంపుతుంది. అప్పుడప్పుడు కొడుకు, కోడలు పిల్లలు వచ్చి చూసి పోతుంటారు. వారితో పోల్చుకున్నప్పుడు మెరుగైన సంపద సౌకర్యాలు ఉన్న మేము వారిలా ఆరోగ్యంగా ఎందుకు ఉండలేకపోతున్నామో అర్థం కావడం లేదు. మేమంతా ఆనందంగా ఆరోగ్యంగా జీవించడానికి తగిన సలహాలు ఇవ్వండి. - వృద్ధ సోదరీమణులు

జవాబు: అమ్మా, మీరు విద్యావంతులు, సంపన్నులు అంటూనే సమస్యలు గుర్తించడం లేదనిపిస్తున్నది. లేదా మార్గాలు తెలిసినా నిర్లక్ష్యం బద్ధకం, సోమరితనం వల్ల ఆచరించడం లేదని భావించవలసి వస్తుంది. మీరు ఒక గ్రామం సమీపంలో ఉన్నామని చెపుతున్నారు. ఆ గ్రామస్తులు మీకంటే ఆరోగ్యంగా ఉన్నారని అంటున్నారు. అయితే వారికి మీకు జీవన శైలిలో ఉన్న వ్యత్యాసం గుర్తించినట్టు లేదు. రోజు తోడే బావిలో నీరు తేటగా ఉంటుంది. రోజు నడిచే దారిలో గడ్డి మొలవదు అలాగే నిత్యం శారీరక శ్రమ చేసే వారిలో జీవన శైలి రుగ్మతలు చాలా తక్కువగా ఉంటాయి. రోజు వారు శారీరకంగా అలసి పోవడమే ఔషధంగా పని చేస్తోంది అంటే మీరు చెప్పినట్టు నీరసంతో కూడిన అలసట కాదని గుర్తించండి. శరీరంలో జరిగే జీవ రసాయణ చర్యలను బట్టి



మనసు శరీరం స్పందిస్తుంది. అలాగే మనసు, శరీరంపై పలు హార్మోన్లు ప్రభావం చూపుతుంటాయి. మనిషి సంతోషంగా సరదాగా ఉండేందుకు, నొప్పులు బాధలు తగ్గి నిద్ర పట్టేందుకు కొన్ని హార్మోన్లు తోడ్పడుతాయి. అలాంటి వాటిలో ప్రధానంగా సెరటోనిన్, దోపమైన్ ఆక్సిటోసిన్, ఎండార్ఫిన్స్‌ను చెప్పవచ్చు. సమతుల్య ఆహారం, చక్కని వ్యాయామం సత్సంబంధాలు, సేవాతత్పరతవల్ల ఈ నాలుగు హార్మోన్లు తగినంత విడుదల అవుతుంటాయి. మీరంతా వృద్ధాశ్రమాన్ని దురదృష్టంగా భావిస్తున్నట్టు ఉన్నారు. కడుపు నిండా తిని పడుకోవడమే జీవితమని భావిస్తున్నారని భావించవలసి వస్తున్నది. వారితో ఎవరూ కలవకుండా జీవనం సాగిస్తున్నారని అనుకోవలసి వస్తున్నది. నిత్యం దురదృష్టాన్ని తలుచుకుని, ప్రతికూల ఆలోచనలు పెంచుకుని ఒత్తిడికి గురవుతున్నారు. ఇక నుంచి మీ జీవనశైలిని మార్చుకోండి. రోజు మీ వయస్సుకు తగిన వ్యాయామాలు చేయండి. వాకింగ్ జాగింగ్, యోగ వంటివి చేయండి. కొంతమేరకు అలసిపోయి చెమటపట్టేలా చూడండి. దీనివల్ల మీ ఆరోగ్యం మెరుగు పడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు ఎముకలు గట్టిపడతాయి. నొప్పులు తగ్గిబాగా నిద్రపడుతుంది అంటే అలసటే ఔషధంలా పనిచేస్తుందని గుర్తించండి. అలాగే మంచి అభిరుచులు వ్యాపకాలు ఏర్పరచుకుని అందరూ ఒక కుటుంబంగా కలసిమెలసి జీవించండి. ❑

వృద్ధ

# దర్శనం కోసం

ఆధ్యాత్మికం


సాధుభయ్యా ఇంటిలో సాయిబాబాను ఫొటో రూపంలో ప్రతిష్ఠించారు. చాలా మంది వచ్చారు. సాయిబాబా 'ఫొటో రూపంలో నీ ఇంటికి వచ్చాను. ఇక నా అనుమతి లేనిదే షిరిడీకి రావద్దు' అనే సందేశాన్ని పంపాడు. 15 ఫిబ్రవరి సాయంత్రం సాధుభయ్యా (సదాశివ దూండీ రాజ్) హార్దాలో తన మిత్రులతో నడుస్తున్నాడు. ఆయనకు ఎదురుగా సాయి బాబా వచ్చి ఆయన చేతిలో పన్ను కుట్టు పుల్లనుంచి అదృశ్యమ య్యాడు. ఈ దృశ్యాన్ని అక్కడున్న వారందరూ చూచారు. వారిలో సాయిని విశ్వసించని వారొకరున్నారు. ఆ అవిశ్వాసి 'ఇప్పు డేమి జరిగినది?' అని ప్రశ్నించాడు. సాధుభయ్యా ఇది సత్యము. మనము వచ్చునప్పుడు నా చేతిలో పన్ను కుట్టు పుల్ల లేదు. ఇప్పుడు ఒకటి నా చేతిలో కలదు. సాయిబాబయే నాకిచ్చాడు. అవిశ్వాసికి సంశయము సహజమే. నమ్మినవారు సాయిలీలలకు సంతసించారు. 'ప్రేమతో భక్తుడు నన్ను పిలిచిన మాత్రమున ప్రత్యక్షమగుదును. ప్రయాణానికి ఎటు వంటి వాహనము అక్కరలేదు.' అనునది సాయిబాబా వాక్కు



దానిని రుజువు చేయుటకు ఇదియే సాక్ష్యము. శ్యామా నుండి సాధుభయ్యాకు షిరిడీకి రమ్మని ఉత్తరం వచ్చింది. సాధుభయ్యా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా షిరిడీ వెళ్లి సాయిబాబాను దర్శించుకున్నాడు. హార్దాలో జరిగిన దంతా అక్కడ ఉన్న వారికి చెప్పాడు సాధుభయ్యా. 'దీనినంతయు బడే బాబాకు చెప్పు' అని సాయిబాబా ఆదేశించగా సాధుభయ్యా వెళ్ళి బడే బాకు అక్కడనే ఉన్న డాక్టరు పిళ్లే మొదలైన వారికి హార్దాలో సాయి ప్రత్యక్షమై పన్ను కుట్టు పుల్లను ఇచ్చిన వైనాన్ని సవిస్తరముగా వివరించాడు. దానిని వినిన బడే బాబా చకితుడైనాడు. సాయిబాబా వద్దకు పోయి విలపించసాగాడు. 'ఏమి? బాబా! నీ వెంతసేపు నాకు ధనము మాత్రమే ఇచ్చు చుంటివి. కానీ, సాధుభయ్యాకు సాక్షాత్కారమును ప్రసాదించితివి' అని బడే బాబా దుఃఖించ గా సాయి బాబా 'మి చేయ గలను'? ఎవరు కోరునది వారు పొందు చున్నారు' అన్నారు. సాయి ఇచ్చిన ధనాన్ని పొం దాడు. దానిపై పన్ను కూడా చెల్లించాడు బడే బాబా, చివరకు ధనమంతయూ హరించిపోగా ఏమీ లేని అనాథగా తనవు చాలించాడు. ధనము మొదలైన విషయములను పదే పదే కోరుకొను వారికి బడే బాబా ఉదంతము ఒక చక్కటి ఉదాహరణ.

\- యం.పి.సాయినాథ్

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# ప్రాణమిత్రులు ఇప్పుడు ప్రత్యర్థులు

## ఫిఫా టోర్నీలో ఎంబాపే, హాకీమీలే అట్రాక్షన్



**దోహా:** ఖతార్ వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌లో బుధవారం మొరాకో, ఫ్రాన్స్ మధ్య రెండో సెమీఫైనల్ జరుగుతోం ది. గెలిచిన జట్టు అర్జంటీనాతో జరిగే ఫైనల్‌లో పాల్గొంటుంది. మ్యాచ్‌సంగతి అలాఉంచితే ఫ్రాన్స్ సూపర్‌స్టార్ కైలియన్ ఎం బాపే, మొరాకో డిఫెండర్‌అచ్రాఫ్ హాకీమీలు ప్రాణస్నేహితులు. ప్రస్తుతం ప్యారిస్ సెయింట్ జర్మెన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు నెలన్నవ్యవధిలో పుట్టారు. దేశాలు వేరయినా ఇద్దరిమనసులు ఒకటే. ఎంబాపే గోల్‌కొడితే అచ్రాఫ్ హాకీమి సెలబ్రేట్‌చేస్తాడు. అలాగే హచీమీ గోల్‌కొడితే ఎంబాపే సంబరాలుచేస్తాడు. హాలిడే టూర్‌వెళితే ఇద్దరు కలిసే వెళతారు. ఈ ప్రాణస్నేహితులు ఇపుడు దేశంకోసం ప్రత్యర్థులుగా మారారు. ఫ్రాన్స్ తరపున ఎంబాపే, మొరాకో తరపున హాకీమిలు ఎదురుపడుతున్నారు. ఈటోర్నీలో ఇప్పటికే ఐదు గోల్స్‌చేసిన ఎంబాపే మరిన్న గోల్స్‌చేస్తానంటున్నాడు.



# క్రోయేషియాపై గెలుపు

## ఫైనల్స్‌కు దూసుకువచ్చిన మెస్సీ అర్జంటీనా జట్టు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్ టోర్నీలో సూపర్‌స్టార్ లియోనల్ మెస్సీ తన జట్టును ఫైనల్స్‌కు చేర్చాడు. క్రోయేషియాతో జరిగిన ఈమ్యాచ్‌లో ప్రత్యర్థి డిఫెన్స్‌ను చాకచక్యంగా విఛ్ఛిన్నంచేసిన మెస్సీ సూపర్ ఆటతీరుచూపించాడు. అంతకు ముందు క్వార్టర్‌ఫైనల్స్‌లో ఫేవరేట్ బ్రెజిల్‌నూ డించి వచ్చిన క్రోయేషియా పెనాల్టీ షూటౌట్‌ద్వారా ఆమ్యాచ్‌నెగ్గింది. అదే ఊపులో అర్జంటీనాను కూడ ఆ ఓడించి మరో సంచలనం నమోదుచేయాలనిభావించింది. చాలా కాలిక్యులేటెడ్‌గా ఆడిన మెస్సీ క్రోయేషియా ఆశలపై నీళ్లుచల్లాడు. అర్జంటీనాకు కూడా క్వార్టర్‌ఫైనల్స్‌లో కొంత ఇబ్బంది ఎదురైంది. అయితే పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌ను 4:3 తేడాతో ఓడించి అర్జంటీనా సెమీస్‌కు చేరింది. ఈ మ్యాచ్ ప్రారంభంనుంచి మిడ్‌ఫీల్డ్‌ను క్రోయేషియా కంట్రోల్‌చేసింది. అద్భుతమైన డిఫెన్స్‌తో అర్జంటీనాకు గోల్‌చేసే అవకాశమే ఇవ్వలేదు. అయితే బాక్స్‌లో అర్జంటీనా ప్లేయర్ లూకా అల్వారెజ్ కిందపడటంతో జట్టుకు పెనాల్టీ కిక్‌దొరికింది. వెంటనే అందిపుచ్చుకున్న లియోనల్ మెస్సీ స్ఫూర్తితో గోల్‌చేసాడు. తర్వాత మరో ఐదునిమిషాల్లోనే అల్వారెజ్‌మరోసారి క్రోయేషియా డిఫెన్స్‌ను చిత్తుచేస్తూ తొలిగోల్‌చేసాడు. తొలి అర్ధభాగంలో అర్జంటీనా 2:0తో పైచేయిగా ఉంది. సెకండాఫ్‌లో అయినా అర్జంటీనాను అడ్డుకుని గోల్‌చేయాలని క్రోయేషియా చేసినప్రయత్నాలు ఫలించలేదు. అద్భుత టెక్నిక్‌తో క్రోయేషియా ఫుట్‌బాలర్ల మతులు పోగొట్టిన మెస్సీ బంతిని మరోసారి అల్వారెజ్‌కు పంపించాడు. సులువుగా గోల్‌చేయడంతో 3:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత క్రోయేషియాకు ఛాన్స్‌రాకపోవడంతో అర్జంటీనా 3:0తో గెలిచింది. ఫైనల్‌కు దూసుకువచ్చింది.



# ఫస్ట్ టెస్ట్ ఫస్ట్‌డే!

## టీమిండియా 278/ 6

**ఛతోగ్రామ్:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పోరాడుతోంది. ఫస్ట్‌డే ఆట ముగిసేసమయానికి టీమిండియా ఆరువికెట్లు నష్టపోయి 278 పరుగులుచేసింది. పుజారా 203 బంతుల్లో 90 పరుగులుచేసాడు. 11 ఫోర్లు చేసినా సెంచరీ మిస్ అయ్యాడు.శ్రేయస్ అయ్యర్ 169 బంతుల్లో 82 పరుగులుచేసి పదిఫోర్లుతో నాటౌట్‌గా నిలిచాడు. సెంచరీ దిశగా ఉన్నాడు. చివరిలో పుజారా, అక్షర్‌పటేల్ వికెట్లు స్వల్ప విరామంలోనే భారత్ కోల్పోయింది. దీనితో మ్యాచ్ ప్రస్తుతం మంచి ఆసక్తికరంగా మారింది. రెండోరోజు టీమిండియా ఆశలన్నీ శ్రేయస్ అయ్యర్‌పూనే ఉన్నాయి. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లామ్ మూడు వికెట్లు తీస్తేమహ్మద్ హాసన్ మిరాజ్ రెండు వికెట్లతో సత్తా చాటాడు.ఖలీద్ అహ్మద్ ఒకవికెట్‌తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ తొలిసెషన్‌లో ఏకంగా మూడు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. అయితే లంచ్ విరామం తర్వాత భారత్‌కోలుకుంది. రిషబ్‌పంత్ 45 బంతుల్లో 46 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు రెండు సిక్సర్లు చేసాడు. వన్డే తరహా బ్యాటింగ్‌చూపించాడు. కీలకసమయంలో పెవిలియన్‌కు చేరాడు. దీనితో 112 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. శ్రేయస్ అయ్యర్,పుజారాలు ఇద్దరూ ఐదో వికెట్‌కు 149 పరుగుల కీలకభాగస్వామ్యంతో టీమిండియా ఇన్నింగ్స్ నిలిచింది. అంతకుముందు కెప్టెన్ కెఎల్‌రాహుల్ 54 బంతుల్లో 22 పరుగులుచేసాడు. శుభమన్‌గిల్ 40 బంతుల్లో 20 పరుగులుచేసి తొలివికెట్‌కు 41పరుగులుజోడించారు. అక్కడినుంచి భారత్ వెనువెంటనే మూడు వికెట్లు నష్టపోయింది.స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ గిల్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే రాహుల్ వికెట్లమీదకు బంతిని ఆడుకుని బౌల్డ్ అయ్యాడు. మూడో వన్డేలో సెంచరీచేసిన కోహ్లీ ఒకటి, తైజుల్ ఇస్లామ్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. ఒకదశలో 41/0గా ఉన్న భారత్‌కేవలం ఏడుపరుగుల వ్యవధిలో మూడు కీలక వికెట్లను నష్టపోయింది. లంచ్ విరామానికి భారత్‌మూడు వికెట్లకు 85 పరుగులతోనిలిచింది. తర్వాత బ్యాటింగ్‌కొనసాగించిన భారత్ దూకుడు చూపించింది. రిషబ్‌పంత్ వేగంగా పరుగులుచేసాడు. బంగ్లాదేశ్ బౌలింగ్‌ను చెల్లాచెదురుచేసాడు. మెదీ హాసన్‌మిరాజ్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌బాదిన ఆతడు అదే ఓవర్‌లో మరో భారీషాట్‌కు యత్నించి బంతిని వికెట్లమీదుకు ఆడుకున్నాడు. దాంతో పంత్ పుజారాల 64 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దీంతో శ్రేయస్ అయ్యర్, పుజారాలు జట్టుబాధ్యత తీసుకున్నారు. ఆచితూచి ఆడుతూనే వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. టీ విరామానికి మరో వికెట్‌పడకుండా చూసుకున్నాడు. ఆ తర్వాత తమ భాగస్వామ్యంతో టీమిండియాను మంచి స్థితిలో నిలిపారు. అయితే చివరిలో పుజారా, అక్షర్ ఔట్ అవడంతో టీమిండియా ఆరువికెట్లు కోల్పోయి వెనుకబడింది.

# తండ్రికి తగ్గ తనయుడు అర్జున్

## రంజీమ్యాచ్‌లో అరంగేట్రంలోనే సెంచరీ



**పనాజి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించాడు. రంజీట్రోఫిలోభాగంగా బుధవారం రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ సెంచరీ బాదేసాడు. గోవాతరపున బరిలోకి దిగిన అర్జున్ నైట్ వాచ్‌మెన్‌గా బ్యాటింగ్‌కు దిగి సెంచరీ బాదాడు. దీనితో గోవా భారీ స్కోరు దిశగా దూసుకువెళ్లింది. గతంలో సచిన్‌కూడా తన తొలిరంజీ మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టాడు. 1988 రంజీట్రోఫీలోకి కేవలం 15 ఏళ్ల వయసులో అరంగేట్రంచేసిన సచిన్ మొదటిసెంచరీని చేసాడు. ఏడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ 15 బంతుల్లో నాలుగు పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు. రెండోరోజుమాత్రం తన సత్తా చూపించాడు. 207 బంతుల్లో 16 ఫోర్లు, రెండు సిక్సులసాయంతో 120 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. మరో బాటర్ సుయాంశ్‌ప్రభుదేశాయ్ 212తో కలిసి అర్జున్ గోవా ఇన్నింగ్స్‌ను నిలిపాడు. ఇద్దరూ కలిసి ఆరోవికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. దీనితో గోవాజట్టు ఆటముగిసేసమయానికి 493/8గా భారీస్కోరుచేసింది. 2018 శ్రీలంక పర్యటనలోభాగంగా అండర్19 క్రికెట్‌లో అరంగేట్రంచేసిన అర్జున్‌ప్రపంచకప్ జట్టులోమాత్రం ఆడలేకపోయాడు. భారత టి20 లీగ్‌లోముంబయి ఫ్రాంచైజీ కొనుగోలుచేసిన తర్వాత ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడలేదు. ఈ విషయమై హెడ్‌కోచ్ మహేల జయవర్ధనే స్పందిస్తూ ఆటపరంగా ఆతడింకా కొన్ని అంశాల్లో మెరుగుపడాలని అన్నాడు. ఇటీవల ఆజట్టునుంచి ఎన్‌ఒసి పొంది ప్రస్తుతం గోవాజట్టులోకి మారిపోయాడు.



# ఫిఫా టోర్నీలో ఫ్రాన్స్‌కుభారీ షాక్

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ 2022లో భాగంగా ఫ్రాన్స్ మొరాకోజట్లమధ్య రెండోసెమీఫైనల్ మ్యాచ్‌జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కుముందు డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టుకు చెందిన ఇద్దరు స్టార్ ఆటగాళ్లు అనారోగ్యం బారినపడినట్లు పుకార్లు వెలువడ్డాయి. స్టార్టర్లు డయోట్ ఉపమెకనో, ఆడ్రెయిన్‌రేబియట్‌లు అనారోగ్యం కారణంగా ఈరోజు ప్రాక్టీస్‌కు హాజరుకాలేదని తెలుస్తోంది.దీనితో ఇద్దరూ మొరాకోతో జరిగే సెమీస్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండేది అనుమానమేనని సమాచారం. పై పేర్కొన్న ఇద్దరిలో డయోట్ ఉపమెకనో సోమవారంకూడా ప్రాక్టీస్‌కు రాలేదు. తీవ్రమైన అనారోగ్యం బారినపడ్డారని తెలుస్తోంది. ఉపమెకనో, రేబియట్ సెమీస్‌కు అందుబాటులో ఉండకపోవడం ఫ్రాన్స్ విజయావకాశాలను దెబ్బతీస్తుందని అంచనా. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో రేబియట్ ఒకగోల్‌సాధించి మరోగోల్‌చేసేందుకు సహకరించగా ఉపమెకనో ఖాతా ఇంకా తెరవలేదు. డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్ క్వార్టర్స్‌లో ఇంగ్లండ్‌పై 2:1 గోల్స్‌తేడాతో గెలుపొందిసెమీస్‌కు చేరింద.ఇ మొరాకో పటిష్టమైన పోర్చుగల్‌పై సంచలన విజయం సాధించి ఫైనల్‌ఫోర్‌కు అర్హత సాధించింది. ఏమాత్రం అంచనాలులేకుండాప్రపంచకప్‌బరిలోకి దిగిన మొరాకో బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్‌లాంటి హేమాహేమీలకు షాక్ ఇచ్చింది. హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఫ్రాన్స్ ఆటతీరు మెరుగుపరుచుకుంది. బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్‌లో హాట్‌ఫేవరేటల్లలో ఒకటైన అర్జంటీనా, క్రోయేషియాపై 3:0 గోల్స్‌తేడాతో గెలుపొంది ఫైనల్ బెర్త్ ఖరారుచేసింది. ఫ్రాన్స్ మొరాకో మ్యాచ్‌లో విజేత ఈనెల 18న జరిగే ఫైనల్‌లో అర్జంటీనాతో అమీతుమీ తేల్చుకుంటుంది.

# వాణిజ్యం

# 21 నెలల కనిష్టానికి టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం దిగి వచ్చింది. 21 నెలల కనిష్టానికి చేరి నవంబర్ నెలలో ఇది 5.85 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాలు, చమురు, తయారీ వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమైంది. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం బుధవారం టోకు ధరల ద్రవ్యోల్బణం గణాంకాలను వెల్లడించింది. టోకు ధరల ఆధారిత సూచి ద్రవ్యోల్బణం 19 నెలలుగా రెండంకెల సంఖ్యపైనే నమోదవుతూ వస్తోంది. అక్టోబర్‌లో ఇది తొలిసారి 8.39 శాతానికి తగ్గింది. గతేడాది నవంబర్‌లో 14.87 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం తాజాగా 5.85 శాతానికి చేరింది. గతేడాది ఫిబ్రవరిలో కనిష్టంగా 4.83 శాతం నమోదైన టోకు ధరల ద్రవ్యోల్బణం, మళ్లీ ఇప్పుడు దాదాపు అదేస్థాయికి చేరడం ఊరట నిచ్చే అంశంగా మారింది. ఆహార పదార్థాలు,



టెక్స్‌టైల్స్, కెమికల్స్, కెమికల్ ఉత్పత్తులు, కాగితతం, కాగిత ఉత్పత్తుల ధరలు తగ్గడంతో టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇక గత నెల 8.33 శాతంగా ఉన్న ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 1.07 శాతంగా నమోదైంది. కూరగాయల ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 17.61 శాతంగా ఉండగా, ఈ సారి 20.08 శాతం క్షీణత నమోదు చేశాయి. చమురు, విద్యుత్ ద్రవ్యోల్బణం 17.35 శాతంగానూ, తయారీ ఉత్పత్తుల ధరలు 3.59 శాతంగానూ నమోదయ్యాయి. సాధారణంగా రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకానలు పరిగణనలోకి తీసుకుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు తీసుకుంటుంది. ఇటీవలే రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు వెల్లడయ్యాయి. అది కూడా 11 నెలల కనిష్టంగా ఆర్‌బిఐ లక్షిత స్థాయి దిగువకు చేరి 5.88 శాతంగా నమోదైంది. మరోవైపు రెపో రేట్ల విషయంలో ఇప్పటి వరకు దూకుడుగా వ్యవహరించిన ఆర్‌బిఐ ఫిబ్రవరి నెలలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.


ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులు, ఇతర సెంట్రల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను విపరీతంగా పెంచాయి. వడ్డీరేట్ల పెంపుతో కొనుగోలు దారులు ఖర్చు చేయడం తగ్గించారు. ఖర్చు చేయడం ఎప్పుడైతే తగ్గించారో, ఆటోమొబైల్ తయారీ సంస్థల షేర్లు 50శాతానికి పడిపోయినట్లు తెలుస్తోంది.

# 30 కంపెనీలతో అనిల్ అగర్వాల్ డీల్..

**ముంబై, డిసెంబరు 14:** చిప్ తయారీలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముందడుగు వేసిన మొదటి వ్యాపారవేత్త అనిల్ అగర్వాల్. ఈయన తర్వాత టాటా గ్రూప్ కూడా సెమీ కండక్టర్ల వ్యాపారంలోకి ప్రవేశించాలని నిర్ణయించినట్లు ఇటీవల వెల్లడించింది. అయితే దేశంలో సెమీకండక్టర్లు, డిస్ప్లే గ్లాస్ తయారీ కోసం సుమారు 30 జపాన్ కంపెనీలో వేదాంత గ్రూప్ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇది వ్యాపారం రంగంలో పెద్ద చర్చకు దారితీసింది. జపాన్ రాజధాని టోక్యో నగరంలో జరిగిన వేదాంత అవాన్‌స్ట్రేట్ బిజినెస్ పార్టనర్స్ సమ్మిట్ 2022లో వేదాంత దాదాపు 30 జపాన్ టెక్నాలజీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఎలక్ట్రానిక్స్ తయారీకి కేంద్రంగా మార్చేందుకు వేదాంత కట్టుబడి ఉంది. ఈ రంగంలో అనేక ఉత్పత్తులను దేశంలోనే తయారీ చేసి, దేశంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఎగుమతి చేయాలని వేదాంతా గ్రూప్ లక్ష్యంగా పనిచేస్తోంది. ఒప్పందాల ద్వారా సాంకేతికత బదలీ కంటే ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని వేదాంత ముఖ్యమైనదిగా చూస్తున్నట్లు వేదాంత గ్లోబల్‌కు చెందిన డిస్‌ప్లే అండ్ సెమీ కండక్టర్ బిజినెస్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ అగర్స్ కె హెప్పర్ వెల్లడించారు. వేదాంత గ్రూప్ ప్రస్తుతం మైనింగ్ రంగంలో అతిపెద్ద కంపెనీగా గుర్తింపు పొందింది. గ్రూప్ ఇండియాతో పాటు సౌత్ ఆఫ్రికా, నమీబియా అంతటా వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తూ ప్రపంచంలోని ప్రముఖ చమురు, గ్యాస్ అండ్ మెటల్ కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతోంది. అనిల్ అగర్వాల్ కొన్ని నెలల క్రితం తైవాన్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారు ఫాక్స్‌కాన్‌తో భారతదేశంలో సెమీకండక్టర్ చిప్‌లను తయారు చేయడానికి ఒప్పందం కుదర్చుకున్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ 20 బిలియన్ డాలర్ల చిప్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫాక్స్‌కాన్ ఇప్పటికే చెన్నైలో అతిపెద్ద ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కలిగి ఉంది. మహారాష్ట్రకు వెళ్లాల్సిన ప్రాజెక్ట్ గుజరాత్‌కు వెళ్లడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వేదాంత- ఫాక్స్‌కాన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న సెమీకండర్టర్ చిప్ ఫ్యాక్టరీని సుమారు 1000 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఇందుకోసం దాదాపు రూ.1.54 లక్షల కోట్లను రెండు కంపెనీలు ఇన్వెస్ట్ చేయనున్నారు.

# బిలియనీర్స్‌లో రెండో స్థానానికి మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 14:** 340 బిలియన్ డాలర్లతో స్పేసస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో ప్రధమస్థానంలో ఉన్నారు. అయితే ట్విట్టర్ కొనుగోలుతో ఆయన ఆస్తి కరిగిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ యేడాదిలో ఏకంగా 107 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.84 లక్షల కోట్లను కోల్పోయారు. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండోస్థానానికి పడిపోయారు. ఆయన స్థానాన్ని బెర్నార్డ్ అర్నాల్డ్ కైవసం చేసుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలాన్ మస్క్ తన సంపద జనవరిలో 168. బిలియన్ డాలర్ల నుంచి 100 డాలర్ల పైకి పడిపోయింది. దీంతో బుధవారం నాటికి ఆర్నార్ట్ 172.9 బిలియన్‌ల నికర విలువ కంటే తక్కువగా ఉండడం, బెర్నార్ట్ మస్క్ కంటే 48 శాతం సంపద ఎక్కువ ఉండడంతో మస్క్ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయారు. వరల్డ్ నంబర్ వన్ రిచెస్ట్ జాబితాలో ఉన్న మస్క్ రెండోస్థానానికి పడిపోవడానికి కారణం ఆయనేనని తెలుస్తోంది. సెప్టెంబరు 2021 నుంచి నంబర్ వన్ మల్టీ బిలియనీర్ స్థానంలో ఉన్న మస్క్ ఈ యేడాది 44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. ఈ కొనుగోలుతో మస్క్ సంపద మంచులా కలిగిపోతూ వస్తుంది. ముఖ్యంగా ఈ డీల్‌ను క్లోజ్ చేసేందుకు తన వద్ద తగినంత నిధులు లేకపోవడంతో ఏప్రిల్‌లో సుమారు 8.5బిలియన్లు, ఆపై ఆగస్టులో మరో 6.9బిలియన్ల విలువైన షేర్లను విక్రయించాడు. దీనికి తోడు ఆర్థిక మాంద్యాన్ని కట్టడి చేసేందుకు



# ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ రుణాల సెటిల్‌మెంట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ 2022 సెప్టెంబర్ 30కల్లా రూ.56,943 కోట్ల రుణాలను పరిష్కరించినట్లు తెలియచేసింది. వివిధ ఆస్తుల మానిటైజేషన్ ద్వారా సంస్థల సంఖ్యను కూడా 302 నుంచి 101కు కుదించినట్లు వెల్లడించింది. వీటిలో 88 దేశీయ సంస్థలు కాగా, 13 ఆఫ్‌షోర్ కంపెనీలున్నట్లు పేర్కొంది. జాతీయ కంపెనీ చట్ట అపిల్లేట్ ట్రిబ్యునల్‌కి దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈ వివరాలు పొందుపరిచింది. రుణ సంక్షోభంలో చిక్కుకున్న కంపెనీలు రిజల్యూషన్ పురోగతిపై తాజాగా సమాచారమిచ్చింది. సెప్టెంబర్ కల్లా అంచనా రుణ పరిష్కారం రూ.55,612 కోట్లు కాగా, మరో రూ.1,331 కోట్ల రుణాలను లాభాల్లో ఉన్న గ్రీన్ సంస్థల ద్వారా చెల్లించినట్లు కంపెనీ ఎండీ నంద్ కిషోర్ తెలియచేశారు. కంపెనీ సంక్షోభంలో కూరుకుపోయే సమయానికి 169 దేశీయ, 133 ఆఫ్‌షోర్ సంస్థలను కలిగి ఉంది. 2018లో తొలిసారిగా రుణ చెల్లింపుల్లో విఫలమైంది. ఇదే సమయంలో రూ.90వేల కోట్ల రుణాలను తిరిగి చెల్లించవలసి ఉండడం విశేషం.

# ఐడిబిఐ బిడ్ల కోసం గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఐడిబిఐ ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రాథమిక బిడ్ల ఆహ్వాన గడువును కేంద్రం పొడిగించింది. గడువు పెంచాలన్న విజ్ఞప్తుల నేపథ్యంలో 2023 జనవరి 7 వరకు బిడ్లను నమోదుకు వెసులుబాటు కల్పించినట్లు దీపమ్ పేర్కొంది. ప్రభుత్వం, ఎల్ఐసి కలిసి ఐడిబిఐలో తమకున్న 94.71శాతం వాటాలో 60.72 శాతం వాటాను విక్రయించేందుకు అక్టోబరులో బిడ్‌లను ఆహ్వానించిన విషయం విదితమే. ఐడిబిఐ కొనుగోలు చేయాలంటే రూ.22,500 కోట్ల నికర విలువ కలిగి ఉండాలి. గడచిన ఐదేళ్లలో మూడు యేళ్ల పాటు లాభాలు నమోదు చేసి ఉండాలి. ఒక కన్సార్షియంలో నలుగురు మాత్రమే ఉండాలి.




విజయవంతమైన బిడ్డర్లు ఐదేళ్ల వరకు తమ 40 శాతం వాటాను లాకిన్ గడువు పూర్తయ్యే వరకు విక్రయించ లేరు. ప్రస్తుత ఐడిడిఐ షేర్ ధర రూ.57.15గా ఉంది.

# స్టాక్ సూచీలకు రెండో రోజూ లాభాలే..


**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజందా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలు వీచాయి. ఆ అండతో మన సూచీలు ఉత్సాహంగా కదలాడాయి. మరోవైపు దేశీయంగా టోకు ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మన మార్కెట్లకు కలిసొచ్చింది. అయితే సూచీలు గరిష్టాలకు చేరడంతో ఇన్వెస్టర్లు కీలక స్టాక్స్‌లో లాభాలను స్వీకరించారు. దీంతో సెన్సెక్స్ చివరికి 144.61 పాయింట్లు లాభపడి 62,677.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 52.30 పాయింట్లు పెరిగి 18,660.30 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి రూపాయి విలువ రూ.82.43 వద్ద నిలిచింది.



టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి,ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఆరేళ్ల కనిష్టానికి గోధుమ నిల్వలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రభుత్వ గోదాముల్లో డిసెంబరు ఆరంభం నాటికి గోధుమ నిల్వలు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయాయి. మరోవైపు అధిక గిరాకీ నేపథ్యంలో ధరను మాత్రం రికార్డుస్థాయికి చేరాయి. క్రితం యేడాది డిసెంబరు 1న 37.85 మిలియన్ టన్నుల నిల్వలు ఉండగా, ఈ సారి అవి 19 మిలియన్ టన్నులకు పడిపోయాయి. వరుసగా 2014, 2015లో కరువు నేపథ్యంలో 2016లో గోధుమ నిల్వలు 16.5 మిలియన్ టన్నులకు పడిపోయాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే నిల్వలు భారీగా తరిగి పోయాయి. నిల్వలు కరిగిపోతుండడంతో ధరల్ని నియంత్రించడం ప్రభుత్వానికి పెద్ద సమస్యగా పరిగణమిస్తోంది. ఇప్పటికే ఎగుమతులపై నిషేధం వంటి చర్యలు తీసుకున్నా పెద్దగా ప్రయోజనం ఉండడం లేదని నిపుణులు తెలిపారు. ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం ఒకనెలలో అదనంగా రెండు మిలియన్ టన్నుల కంటే ఎక్కువ నిల్వల్ని విడుదల చేయడానికి కుదరదు. కానీ మార్కెట్‌లో డిమాండ్ మాత్రం విపరీతంగా ఉండడం విశేషం. ఎఫ్‌సిఐ గణాంకాల ప్రకారం, నవంబరులో ప్రభుత్వం రెండు మిలియన్ టన్నుల గోధుమల్ని మార్కెట్లోకి వదిలింది. గోధుమల పంట దిగుబడులు ఒక్కసారిగా పడిపోవడంతో కేంద్ర ప్రభుత్వం గత మే నెలలో ఎగుమతులపై నిషేధం విధించింది. అయినప్పటికీ, అప్పటి నుంచి దేశీయంగా ధరలు 28శాతం పెరిగి టన్ను ధర రూ.26,785కు చేరింది. తాజా పంట సీజన్‌లో దిగుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్టోబరుతో మొదలైన తాజా సీజన్‌లో 25.6మిలియన్ హెక్టార్లలో రైతులు గోధుమను సాగుచేస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియ చేస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.